Issued on 21-12-61

Volume. III

No. 6

11th March, 1961
(Saturday)

20th Phalguna 1882 S.E.

Andhra Pradesh Legislative Assembly Debates

OFFICIAL REPORT

Part II—Proceedings other than Questions and Answers

CONTENTS

	Pages
Adjournment Motion	
re: Alleged sudden and unprovoked attack on Communist workers in Bayyaram village. (Disallowed) ...	420–422
Business of the House ...	422–424
Points of information:	
re: Publication of the report of the Glossary Committee. ...	424–
re: Alloting time for discussing Government Policy on the distribution of Banjar lands to Harijans ...	425–427
Business of the House ...	427
Annual Financial Statement (Budget) for 1961-62–	
Voting of Demands for Grants:	
Demand No. XXXV—Local Administration —Rs. 68,13,800 Demand No. XXXVI — Community Development Projects, National Extension Service and Local Development Works —Rs. 5,34,19,300 (Not concluded)	427–481

Note: *at the commencement of the speech denotes confirmation from the Member not received in time.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES

[Part II - Proceedings other than Questions and Answers]

OFFICIAL REPORT

Twenty seventh day of the Eleventh Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 11th March, 1961

[The House met at Half Past Eight of the Clock

[Mr. Speaker in the Chair]

QUESTIONS AND ANSWERS

(SEE PART I)

ADJOURNMENT MOTION

re : Alleged sudden and unprovoked attack on Communist Workers in Bayyaram Village

మిస్టర్ స్పీకర్ : ఒక adjournment motion వుంది Is the Hon Chief Minister prepared to reply?

The Chief Minister (Sri D. Sanjivayya): I am ready, Sir.

Sri R. B Ramakrishnam Raju (Vadamalpet): What is the motion, Sir?

మిస్టర్ స్పీకర్ : కె యల్ నరసింహారావు ఒక తీర్మానము ఇచ్చేరు. చదువుతాను.

"This House stands adjourned to discuss the following matter of urgent public importance, namely, the sudden and unprovoked armed attack on the communist workers in Bayyaram village, Yellendu taluk, Khammam District, by some unruly elements belonging to ruling party on 6th March, 1961, and causing serious injuries with knives, This situation causes concern among the public and creates a feeling of absolute insecurity for life and property due to these violent and lawless activities of these elements."

*శ్రీ కె. యల్. నరసింహారావు (ఇల్లందు - జనరల్) : అధ్యక్షా, ఈ నెల 8 వ తారీఖున పంచాయితీబోర్డు ఆఫీసుకు వెళ్ళి ఇద్దరు కార్యకర్తలు ఇంటికి వెడుతూవుంటే రాత్రిపూట వారిమీద పడి కత్తులతో పొడవడం అనేది జరిగింది అందువల్ల వారు ఇప్పుడు గార్ల ఆసుపత్రిలో ఉన్నారు వారు ప్రమాదకర పరిస్థితిలో ఉన్నట్లుగా వార్తలు వచ్చినవి. ఇంతకుముందు సైగొల్లపల్లికి సంబంధించిన తీర్మానము ఇచ్చినపుడు మంత్రిగారు సమాధానం చెప్పడం జరిగింది. ఖమ్మంజిల్లాలో political murders జరగడం సహజం అయిపోతోంది దానికి local గా వున్న కాంగ్రెసు నాయకులే ప్రయత్నము చేస్తున్నారు. ఇటువంటి చర్యలవల్ల అక్కడ పరిస్థితులు చాల అధ్వాన్నమై పోతున్నవి ఈ సమస్య discuss చేయడం కొరకు ఈ House ను adjourn చేసి అవకాశం కల్పించవలసినదిగా కోరుతున్నాను.

*శ్రీ డి. సంజీవయ్య : అధ్యక్షా, బైయారం గ్రామములో జరిగిన సంఘటనకు ఏదో రాజకీయ ప్రమేయం వుంది అని గౌరవనీయులయిన సభ్యులు శ్రీ కె ఎల్. నరసింహారావుగారు తెలివిచ్చారు. నాకు అందిన రిపోర్టునుబట్టి ఎల్లందు తాలూకా బైయారం అనే గ్రామములో గీత కార్మికులకు సంబంధించిన వారలలో రెండు పక్షాలున్నాయని, ఒక పక్షమువారు అక్కడి టేపర్సు కో-ఆపరేటివ్ సొసైటీకి సంబంధించినవారు అని, మిగతావారు దానికి వ్యతిరేకులు అని, తరువాత వారి ఇరువురిమధ్య టేపర్సు కో-ఆపరేటివ్ సొసైటీ వారు అమ్మవలసిన కల్లును అందులో సభ్యులుగా లేనివారు తీసుకొని అమ్మడము అంతేకాకుండా ములకనూరులో అమ్మవలసిన కల్లును బైయారములో అమ్మడానికి తీసుకొని వెళ్ళడం—అసలు బైయారములో అమ్మడానికి అనుమతి లేదు—ఆపని చేస్తున్నపుడు సహకార సంఘములోవున్న సభ్యులు అభ్యంతరము తెలిపారు 8—3—1960 తేదీ సాయంత్రం సుమారు ఆరుగంటలప్పుడు సూర్యచంద్రయ్య అనే సహకార సంఘానికి చెందని వ్యక్తి తన ఇంటికి బైయారం కల్లును తీసుకొనిపోతున్నాడు. అప్పుడు కోట రామచంద్రయ్య, వెంకటయ్య అనే ఇరువురు సంఘానికి చెందినవారు అభ్యంతరం పెట్టారు. ఆ సందర్భముగా వాగ్వివాదాలు జరగడమేకాకుండా కాస్త చేతులు కలుపుకొన్నట్లు తెలుస్తున్నది. అక్కడి పుల్లయ్య, మల్లయ్య, సాయిలు అనేవారు ఈ సూర్యచంద్రయ్యగారి అనుయాయులు. ఈ సంఘర్షణ సందర్భంగా రామచంద్రయ్యకు కొన్ని దెబ్బలు తగిలాయి. అంతేకాకుండా ఆయనకు కుడి భుజంమీద గాయం తగిలింది. ఈ గాయం తగలటానికి కారణం, సాయిలు అనే ఆయన గీతకార్మికులు ఉపయోగించే కత్తితో పొడిచినట్లు తెలుస్తున్నది, వీరిరువురిని గార్ల హాస్పిటల్‌లో

చేర్చినారు గౌరవనభ్యులు కె. ఎల్. నరశింహారావుగారు చెప్పినట్లు గార్ల హాస్పిటల్‌లో వున్న డాక్టర్ సింపిల్ నేచర్ ఇంజరీస్ అన్నారు. 148, 149, 324 భారత శిక్షాస్మృతి క్రింద కొన్ని కేసులు రిజిస్టర్ చేయబడ్డాయి దీనికి రాజకీయ ప్రమేయం లేదని నాకు వచ్చిన వార్త. ఇంతకంటే ఎక్కువ చెప్పవలసినది ఏమీలేదు

మిస్టర్ స్పీకర్ · ఏదైనా విచారణ జరుగుతున్నదా ?

శ్రీ డి. సంజీవయ్య : క్రిమినల్ కేస్ రిజిస్టర్ అయినది అంటే విచారణ చేస్తారు దీనికి సంబంధించి 5 గురిని అరెస్టు చేశారు. దీనిలో గవర్నమెంట్ ప్రమేయం లేదని K. L. నరసింహారావుగారుకూడా చెప్పారు.

Mr. Speaker : Police have arrested and they have framed charge sheets against the concerned persons. Cases are going on. Culprits will be punished, whoever they may be...

Sri D. Sanjivayya : Might be punished, we don't know.

Mr. Speaker : The Adjournment Motion is disallowed

BUSINESS OF THE HOUSE

*శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) : Further business కు proceed అవటానికి ముందు ఒక విషయం చెబుతాను నిన్న సహకారశాఖామంత్రిగారు హైకోర్టు జడ్జిమెంట్-ఎడ్వకేట్ జనరల్ ఇచ్చినదానిలో కొన్ని ఎక్స్‌ట్రాక్ట్సు చదివారు ఎప్పుడు చదవటం మొదలుపెడతారో అప్పుడు దానిని table మీద పెట్టాలని demand చేయటం పార్లమెంట్ హక్కు. ఆ rules of procedure ఉన్నది. అందువల్ల ఆ విధంగా నేను అడిగాను. నిన్న డిప్యూటీ స్పీకర్‌గారు chair లో వుండి పెట్టిస్తాం అన్నారు. మంత్రిగారు అంగీకరించారు. కాని నిన్న table మీద పెట్టలేదు. మంత్రిగారు చదివినది ఒక కాపి వుంటే ఇవ్వండి మరల return చేస్తానని నేను Secretary గారికి వ్రాశాను. Secretary గారు ఇంతవరకూ table మీద పెట్టలేదు. ఇవాళకూడ పెట్టలేదు. సోమవారం పెడతారో-మంగళవారం పెడతారో-అని సమాధానం ఇచ్చారు. Rules of procedure ప్రకారం ఎడ్వకేట్ జనరల్ వ్రాసిన అథరైజ్డ్ యక్స్‌ట్రాక్ట్సుని table మీద పెట్టవలసిందని కోరినా యింకా పెట్టలేదు. దయచేసి దానిని table మీద పెట్టేటట్లు చూడవలసిందిగా కోరుతున్నాను

It is not I who has read the extract, every member has a right to ask that copy be put on the Table according to rules of procedure.

*సహకార, దేవాదాయ, ధర్మాదాయ శాఖల మంత్రి (శ్రీ కె. చంద్రమౌళి) : Judgement copy table మీద పెడతానని నిన్న చెప్పాను. నా దగ్గరకు రాగానే పెట్టటానికి అభ్యంతరం లేదు.

మిస్టర్ స్పీకర్ : సోమవారం పెట్టండి

శ్రీ కె. చంద్రమౌళి . Judgement copy రాగానే పెడతాను.

Mr. Speaker : When the hon Minister has read extracts from the Advocate General, the Advocate General is bound to give him the whole copy అందరకూ పంచిపెట్ట నక్కరలేదు. రెండు, మూడు కాపీలు పెడితే చాలు.

So, I request the hon. Minister to phone to the Advocate-General to give him a full copy of the judgment and place on the Table of the House two or three copies on Monday. The Advocate General has a copy. Therefore, I request the hon. Minister to phone to the Advocate General to send him a full copy and place on the Table two or three copies

అది చిన్న విషయం. సోమవారం పెట్టించేటట్లు చూడండి. మన rules ప్రకారం అది తప్పదు.

*శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : 5, 6 రోజులక్రిందట question hour లో మోటార్ వెహికిల్స్ గురించి అనంతరామకృష్ణన్ కమిటి రిపోర్టు యిప్పించ వలసిందని కోరాము. డిప్యూటి స్పీకర్ గారు chair లో వుండి table మీద అతిత్వరలో పెట్టిస్తామని అన్నారు ఇంతవరకూ రాలేదు మంత్రిగారికి మీరు intructions ఇచ్చి తొందరగా పెట్టించేటట్లు చూడాలని కోరుతున్నాను. మనకు రేపు ఆ డిమాండు రాబోతున్నది. కనుక వెంటనే table మీద పెట్టించా లని కోరుతున్నాను.

*విద్యాశాఖమంత్రి (శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు) : ఆ విషయము డిప్యూటి స్పీకర్ గారు చెప్పారు, గౌరవసభ్యులు కూడా చెప్పారు. రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ వారు Ananta Raman Committee ని appoint చేశారు. ఆ Corporation కే వారు రిపోర్టు ఇచ్చారు Copies print అయి వున్నాయి. Corporation వారు '13 వ తేదీన meet అయి వారి అభిప్రాయంతోపాటు తరువాత రిలీజ్ చేస్తామని చెప్పారు. నేను ఆమాటే చెప్పాను., వారి మీటింగ్ అయిన తరువాత వారి డెసిషన్‌తోపాటు కాపీలు రిలీజ్ చేయిస్తానని చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఈ ఎసెంబ్లీ అయ్యేలోగా ఇవ్వండి.

శ్రీ ఎన్ వెంకయ్య (అద్దంకి) : లిపి సంస్కరణ కమిటీ రిపోర్టు అందిందని విద్యామంత్రిగారు అన్నారు మొన్న ఒక ప్రత్యుత్తరంలో వారు చెప్పారు ఆ విషయం.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు : వచ్చిందని విన్నాను ఎసంబ్లీలోనే నేను చెప్పాను. Public opinion కోసం బైటకు publish చేసిన తరువాత కాని నేనేమీ డెసిషన్ తీసికోనని చెప్పాను. వారంరోజుల క్రిందటనే రిపోర్టు వచ్చింది యింకా examine చేస్తున్నారు Examine చేసిన తరువాత public opinion కోసం బైటికి వస్తుంది

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : వారు చెప్పింది బాగానే ఉంది. Public opinion కోసం ఇవ్వాలంటున్నారు కనుక వెంటనే రిలీజ్ చేయాలని కోరుతున్నాను

మిస్టర్ స్పీకర్ : వస్తుందిలెండి.

శ్రీ ఎన్. వెంకయ్య : ఎన్ని దినాలలోగా public opinion కొరకు పంపిస్తారో, మాకు అందచేస్తారో తెలియ చేస్తారా ?

మిస్టర్ స్పీకర్ అక్కరలేదు.

శ్రీ కె. సుబ్బారావు (హిందుపూర్-జనరల్) : ఉన్న ఖర్మకుతోడు ఉపాఖర్మ ఒకటని వున్న తెలుగు లిపికి కన్నడ లిపి కలిపి చేసేది అంత ప్రాముఖ్యమైనది కాదు

POINTS OF INFORMATION

re : Publication of the Report of the Glossory Committee

శ్రీ కె. ఎల్. నరసింహారావు : గ్లాజరి కమిటి రిపోర్టు submit చేసిందని విన్నాము దానిని Publish చేసి సభ్యులకు అందచేస్తారా ?

మిస్టర్ స్పీకర్ : దానిని ఫైనలైజ్ చేశాము. దానిని అచ్చువేయించాలి 5000 కాపీలు అచ్చువేయటానికి ప్రభుత్వం ఒప్పుకొని మొన్ననే అజంతా ప్రింటర్స్‌కు అచ్చుకు పంపించాము. ఒక చిన్న Sub-Committee వుంది వారు ప్రూఫ్ చూడాలి. చూశాక వస్తాయి. 5, 6 నెలలలోగా రావచ్చు. ఆ విషయంలో గవర్నమెంట్‌వారు తొందరగానే చేస్తున్నారు.

శ్రీ డి. సంజీవయ్య : అది తమ హయాంలోనే రావాలి, తమరు అధ్యక్షత వహించి చేశారు కనుక.

re : Alloting time for discussing Government policy on the distribution of Banjar Lands to Harijans

*శ్రీ నంబూరి శ్రీనివాసరావు (తాడేపల్లిగూడెం - రిజర్వుడ్) అధ్యక్షా, మొత్తం భారతదేశములో ఈ హరిజన సేవకు కంకణం కట్టుకొన్న తమరు స్పీకరుగా ఉండగా, మొన్న రివెన్యూ డిమాండులో హరిజనులకు భూములు ఇచ్చే సందర్భంలో, మద్రాసు ప్రభుత్వంలో ఉన్నప్పటినుంచి వస్తున్నటువంటి విధానాలను మార్పుచేసి, ఏ జాతివారైనా సరే, పేదవారైతే వారికి భూములు ఇవ్వవచ్చు అనేటటువంటి విధంగా మొన్న రివెన్యూ మంత్రిగారు Statement చేశారు. దానివల్ల చాలా భయాందోళనలో మేమంతా ఉన్నాము. మేమే కాదు, హరిజన రక్షకులంతా భయాందోళన చెందుతున్నారు ఆ సందర్భములో తమకు నేను ఖుద్దున మనవిచేస్తున్నాను. ఈ విషయాన్ని చర్చించడానికి కొన్ని గంటలు ప్రత్యేకిస్తామని తమరు దయచేసి అంగీకరించి ఉన్నారు ఆ అవకాశం ఎప్పుడు ఇవ్వగలుగుతారో దయచేసి చెప్పి, మా హరిజనులయొక్క సంక్షేమం కోసం దోహదం చేయవలసిందని ప్రార్థిస్తున్నాను

మిస్టర్ స్పీకర్ : మొన్ననే కదా discuss చేశారు కాబోలు కనుక దాని అవసరం ఉన్నదా అని ?

శ్రీ నంబూరి శ్రీనివాసరావు : ఉన్నదయ్యా, మొత్తము హరిజనులందరు కూడా వ్రాతపూర్వకముగా ఇచ్చి ఉన్నారు. అది తమ దృష్టికి తీసుకొని వచ్చినాను తమరు లేని కొరతగా అది అట్లే ఉండిపోయింది. తమరు ఉంటే ఇప్పటికే ఆ అవకాశం వచ్చి ఉండేది. కాని, ఇప్పటికైనా ఫరవాలేదు. మా హక్కులనురక్షించి, హరిజనులపట్ల తమకు ఉన్న ఉదారతను ఇంకా extend చేసి తమ స్వాధీనములో ఉన్న సమయాన్ని దానం చేయవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : అవును, అది చాలా important సమస్య. ఎందువల్ల నంటే హరిజనులకు వేల సంవత్సరములనుంచి ఏ విధమైనటువంటి ఆస్తిపాస్తులకు అవకాశం లేకుండా సంఘము చేసింది. వాళ్ళకు economic disabilities వచ్చినాయి. ఎక్కడా నౌకరు పని కూడా ఇవ్వరు. ఎరుకులవాళ్ళనైనా ఇంటిలో పెట్టుకుంటారుగాని వీళ్ళను పెట్టుకోరు. అందువల్ల వీళ్ళకు భూములు, ఇళ్లు ఇచ్చే విషయంలో special treatment, ఇతర poor people తో సమానంగా కాకుండా, వీరికి preference ఇవ్వాలనే ఒక సిద్ధాంతం గాంధీగారు ఏర్పాటుచేశారు. హరిజనులు అంటే Hindu untouchables గా ఉన్న హరిజనులు. Harijan Christians కాదు. వాళ్లు Missioneries క్రింద ఉన్నారు. అందువల్ల ఈ హిందూ హరిజనులకు special treatment ఇవ్వాలనే

సిద్ధాంతము ఉన్నది. గవర్నమెంటువాళ్ళు ఏమిచేస్తున్నారో నాకు తెలియదు కనుక ఈ విషయంలో ఒక చర్చకు రెండు గంటలసేపు అవకాశ మివ్వవలెనని నాకు ఉన్నది.

శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షా, మామూలుగా బడ్జెటు సమావేశము జరిగే టప్పుడు, అటువంటి ప్రత్యేకమైన చర్చలు పెట్టుకోవలసిన అవసరంలేదు. ఏదైనా Demand వచ్చినప్పుడు ఆ Demand లో మాట్లాడవచ్చు Tribal Welfare ఉన్నది. దాంట్లో మాట్లాడవచ్చును

మిస్టర్ స్పీకర్ అవును. Tribal Welfare కు సంబంధించిన Demand వస్తున్నది. అప్పుడు మాట్లాడవచ్చును రెండవది "Heads of Departments" ఉన్నది అది రెండురోజులు ఉన్నది దాంట్లోకూడా మాట్లాడవచ్చును పరిపాలనా వ్యవహారానికి సంబంధించి, ఇంకా ఏదైనా అవకాశాలు వస్తూనే ఉంటాయి. అందువల్ల దీనికి ప్రత్యేకంగా చర్చ అక్కరలేదేమో అనుకుంటాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య. అధ్యక్షా, అది ప్రయోజనంలేదు. ఎందు వల్లనంటే ఇది ఆ మహాసముద్రంలో కలిసిపోతుంది. ఇది చాలా అన్యాయంజరిగే టటువంటి సమస్య. అందువల్ల తప్పకుండా ఒక సాయంత్రం రెండుగంటలు దీని మీద ప్రత్యేకంగా చర్చ చేసినట్లయితే బాగుంటుంది ఇది తమరు తీవ్రంగా ఆలోచించాలని కోరుతున్నాను.

*శ్రీ టి. జియ్యర్ దాస్ (ఒంగోల్-రిజర్వ్‌డ్) అధ్యక్షా, ఈ Social Welfare Demand అనేది ఊకదంపుడు, దానిలో అనేక విధములైన విష యాలు వస్తాయి. Education, బావులు త్రవ్వించడం గోతులు పూడ్పించడం ఇటువంటివన్నీ చాలా ఉన్నాయి కనుక మీకు ఈ భూమి పంపకం విధానం గురించి చర్చించుటకు కనీసం అర్ధరోజు కావాలని కోరుతున్నాము అందులో మీరు లేనటువంటి సందర్భంలో కర్ణకఠోరమైన unparliamentary words ఉపయోగించారు, అధ్యక్షా. అది మీ దృష్టికి తీసుకురావాలి, అది మీరు వినాలి మీ ద్వారానే మేము చెప్పుకోవాలి.

మిస్టర్ స్పీకర్ : అవన్నీ వద్దులెండి. ఉన్నదల్లా ఇది. ఈ విషయం గురించి ఇతర పద్దులలో మాట్లాడితే, రెవిన్యూమంత్రిగారు జవాబు చెప్పరు రెవిన్యూ మంత్రిగారిచేత ప్రత్యేకంగా దీనికి జవాబు చెప్పిస్తామనే కోరిక హరిజన శాసన సభ్యులందరికి ఇక్కడ ఉన్నప్పుడు I cannot refuse it. I therefore, request the Government. ఒక రోజు, ఎప్పుడో ఒకప్పుడు రెండుగంటల

సేపు చర్చ పెట్టుకొందాము. దాన్ని గురించి ఆలోచించండని ప్రభుత్వాన్ని కోరుతున్నాను

శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షా, తమరు హరిజనసేవలో ఇతోధికంగా కృషిచేసినవారు. అటువంటి తమరు, ఇతర హరిజన శాసనసభ్యులు అందరు దీనికి ప్రత్యేకంగా చర్చ కావాలని ఏకగ్రీవంగా కోరినపుడు, అందులో తమరు నివేదించుకొన్నప్పుడు, రెండుగంటలు కావాలని తమరు నిశ్చయం చేసినపుడు, ఎవరు ఏమి అనగలము!

Mr. Speaker : I thank the hon. Chief Minister for agreeing with me. ఎప్పుడో ఒక రోజున సాయంత్రం దీనిమీద చర్చ పెట్టుకొందాము.

BUSINESS OF THE HOUSE

*శ్రీ బి అప్పారావు (అనకాపల్లి) : అధ్యక్షా, Rule 74 క్రింద నేను నోటీసు ఒకటి ఇచ్చాను. అది నేటివరకు రాలేదు.

మిస్టర్ స్పీకర్ : వస్తుంది. నేను మొన్న Rule 74 క్రిందవి అన్నీ తీశాను, అవన్నీ తీసి 15, 16, 26 తేదీలకు వేసినాను మంత్రిగారికి నోటీసు పంపించాను. అన్నీ వస్తాయి మురిగిపోకుండా ఉన్నవన్నీ 15 తారీఖునుంచి వస్తాయి. రోజుకు నాలుగుచొప్పున పలానావి 15 తారీఖున, పలానావి 16 తారీఖున అని ఆ విధంగా మంత్రిగారికి నోటీసు పంపించాను. ఏమీ అట్టే ఉంచుకోదలచుకోలేదు. ఏదైనా ఒకరోజు ఆలస్యమైతే, ఇంకొకరోజు తీసుకొందాము మొత్తంమీద 15 తారీఖునుంచి అవి వేశాను.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1961—62 VOTING OF DEMANDS FOR GRANTS

DEMAND No. XXXV — Local Administration Rs. 68,13,800

DEMAND No. XXXVI — Community Development Projects, National Extension Service and Local Development Works — Rs. 5,34,19,300

*శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు (నర్సీపట్నం - జనరల్) : అధ్యక్షా, నిన్నటి రోజున Planning మంత్రిగారు Planning and Development Demand ను ప్రతిపాదించారు. చాలా హర్షణీయంగా ఉన్నది. నేను చాలా

సంతోషిస్తూ, దానిని ఆమోదిస్తున్నాను. అయితే కొన్ని విషయాలు తమ ద్వారా మనవిచేయదలచుకొన్నాను. ఈ Planning and Development Demand చాలా ముఖ్యమైనటువంటి, ప్రధానమైనటువంటి Demand అని మనవిచేస్తున్నాను. ఎందుచేతనంటే, అన్నివిధాల అభివృద్ధి దీని ద్వారా జరుగుతుంది ముఖ్యంగా అందులో జిల్లాపరిషత్తులు, సమితులు, పంచాయితీలు ఇమిడిఉన్నాయి అది చాలా important subject కనుక అన్ని విషయాలు కూడా కొంచెము కూలంకషముగా మనవిచేయవలసియున్నది. సుమారు 4 సంవత్సరముల క్రిందట జిల్లాపరిషత్తులు ఏర్పడినాయి దానికి పూర్వం ఒక మాసం క్రితం సమితులు ఏర్పడినాయి రెండు మాసాలలో పంచాయితీల elections అన్నీ complete అయినాయి. ఈ కొత్త విధానాన్ని మనం అవలంబించిన తరువాత, మనం ఎంతవరకు ముందుకు వెళ్లాము, ఎంతవరకు కొత్తగా చిక్కులు తటస్థించినాయి అని మనం ఆలోచించుకొంటే, చాలా తేలికగా ఉంటుంది మొట్టమొదట్లో ఈ సంస్థలకు ఉద్యోగులను allot చేసుకోవడంలో కొన్ని చిక్కులు వచ్చినాయి తరువాత ఈ సొమ్ము ఖర్చుపెట్టుకోవడంలో, మరల బిల్సుఅన్నీ draw చేయడంలో కొన్నిచిక్కులు వచ్చినాయి. కొన్ని మాసాలవరకు చాలా ప్రతిబంధకాలలో పడ్డాము జిల్లా పరిషత్తులలో High Schools విషయం చాలా ముఖ్యమైనది. వాటి విషయంలో కొత్తగా కొన్ని బాధలు వచ్చినాయి వాటికి డబ్బు draw చేయడమూ, తిరిగి జీతాలు ఇవ్వడమూ వగైరా చిక్కులు కలిగాయి తరువాత అవన్నీ కూడా పోయిన మార్చినాటికి ఒక మార్గంలోకి తీసుకువచ్చాము, సర్దుకొన్నాము కాని, Engineering Department కు సంబంధించి, మనకు ఇంకా చిక్కులు పోలేదు ; మన అవసరాలు తీరలేదు. కొన్ని సమితులలో, కొన్ని non-block areas లో overseers, supervisors రాని చిక్కులు ఇప్పటికి పడుతున్నాము అందుచేత కొన్ని కొన్నిచోట్ల పని జరిగినా, కొన్ని కొన్నిచోట్ల పని జరగకపోవడానికి కారణాలు కనిపిస్తున్నాయి ఈ జిల్లాపరిషత్తులు వచ్చేవరకు, అంతకుపూర్వం ఉన్నటువంటి ఎన్నో పాతబకాయీలు, పాతబాకీలు తప్పులు అవన్నీ సవరించుకోవడంలో చాలా చిక్కులుపడవలసివచ్చింది ఈ జిల్లాపరిషత్తులకు 1-7-1960 న social welfare అప్పచెప్పాము అంటే రమారమి తొమ్మిది మాసాలైంది అయితే ఇది జిల్లాపరిషత్తులకు ఇచ్చివేశారు. సమితులకు ఇచ్చేవేస్తున్నారు. మాకు, హరిజనులకు చాలా అన్యాయం జరుగుతుంది, చాలా ప్రమాద పరిస్థితులలో పడిపోతాము అని వీరు అనేకసార్లు ఈ 9 మాసాల క్రితం నుండి ఉపన్యాసాలు ఇవ్వడం చూశాను. నేను ఇదివరకు మనవిచేశాను, ఏ జిల్లాపరిషత్తుకు, ఏ సమితికి ఇంకా ఇప్పటివరకు powers ఇవ్వలేదని. అటువంటప్పుడు ఎవరి

కైనా ఫలానా విధంగా అన్యాయం జరిగినట్లు ఒక report అయినా, ఎక్కడ నుంచైనా వచ్చిందా అని Chief Minister గారిని నేను మొన్న అడిగినప్పుడు అనకాపల్లి M L. A. బిసెట్టి అప్పారావుగారు హరిజన హాస్టలుకు మా జిల్లాపరిషత్తు అన్యాయం చేయలేదా, మాకు allot చేసిన రు 15,000 లు ద్రోహం చేయలేదా ? అని ప్రశ్నించారు. దానికి తిరిగి నేను జవాబు చెప్పడానికి అవకాశం లేకపోయింది నేను కూడా దానిని enquire చేశాను 15 వేలు ఎందుకు allot చేశారంటే, వర్తకసంఘంవారు 15 వేలు మేము ఇస్తామని చెప్పడంచేత, కొదమా 15 వేలు మేము ఇచ్చి, 30 వేలకు school building కట్టిస్తామని అనుకొన్నాము. అయితే వర్తకసంఘం వారి రిజల్యూషన్ పంప మని మూడుసార్లు ఆఫీసరు వెళ్ళినా, ప్యాస్ చేసి పంపలేదు.

శ్రీ బి. అప్పారావు . పంపారు, కాపీ కావాలంటే చైర్మన్ గారికి యిస్తాను మూడు instalments లో యిస్తామన్నారు. 15 వేలేకాదు కోరు కొండ బుచ్చిరాజుగారు 1 వెయ్యి రూపాయలు యిస్తామన్నారు.

శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు : నోటిమాటలు లాభంలేదు

శ్రీ బి. అప్పారావు : కట్టేశారు ట్రెజరీలో డబ్బు

శ్రీ రాజా సాగి సూర్యనారాయణరావు . అఫిషల్ ద్వారా ఎంక్వైరీ చేయిస్తే నిజానిజాలు తెలుస్తాయి అసెంబ్లీలో వారు అవునని, నేను కాదని అనటం సమంజసంగా ఉండదు. మూడు మీటింగులలో ఆ విషయం వచ్చి నప్పుడు, వారి తీర్మానం రాని కారణాన allotment lapse అయిపోతుందని, హరిజన కాలనీ దగ్గర 3 హైస్కూల్సుక్రింద పంచిపెట్టాము. వచ్చే సంవత్సరం, allotment లో, ఆ site తాలూకు తగూ కూడ తేలినతరువాత, యిద్దామని కమిటీలో నిర్ణయం చేశారు. ద్రోహం ఏమీ చేయలేదని మనవిచేస్తున్నాను. కమిటీలన్నీ లంచాలు తినేస్తున్నాయని నిన్న వారు సెలవిచ్చారు. ఆయన ఒక కమిటీలో మెంబరు ఆయనఉన్న కమిటీలో ఆయనవంతు ఎంతవచ్చిందో చెబితే మిగతావారు తిన్నట్లు, పంచుకున్నట్లు అర్థము అవుతుంది

శ్రీ బి. అప్పారావు : నేను రుజువు చేస్తానని అన్నాను. పబ్లిక్ ఎంక్వైరీ పెట్టమన్నాను. వారు వ్యక్తిగతంగా అడుగుతున్నారు కాబట్టి ఛాలెంజ్ చేసి చెబుతున్నాను. అమ్మోనియా సల్ఫేటు, నూతులు గురించి, యిచ్చినదాని విషయమై పబ్లిక్ ఎంక్వైరీ పెట్టమని చెప్పాను.

మిస్టర్ స్పీకర్ : ఆ కమిటీలో కూడ లంచం ఉన్నదికదా, వారికికూడ ఏమైనా ముట్టిందా అని వారు అడుగుతున్నారు.

శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు: వారు మెంబరుగా ఉన్న అగ్రికల్చరల్ కమిటీ మెంబర్సే ఎరువుల పంపకం చేయాలి వారు కోరినప్రకారం యిచ్చాము వారి ఊరిలో north and south రెండు డివిజన్లు ఉన్నవి. - గవళ్ల ఒక ప్రాంతం. కాపులు ఒక ప్రాంతం కాపులు వీరికి ఎంత న్యాయంగా యిచ్చారో, అక్కడ మ్యునిసిపాలిటీ తగూ తేల్చుకుంటే తెలుస్తుంది ఇక్కడ అవకాశం వచ్చిందికదా అని, వచ్చే ఎన్నికలలో వస్తామో రామో అని, నోటికివచ్చినట్లు మాట్లాడితే బాగుండదు సమితులు అన్యాయం చేస్తున్నాయని చెప్పారు. మూడు సమితులలో ఆయన శాసన సభ్యుడుగా మెంబరు ఎలెక్షన్సు దగ్గరకు వచ్చాయి ఆ మూడు సమితుల ప్రెసిడెంట్సులో ఆయన ఇష్టమువచ్చిన వారిని ఎన్నుకుంటే ఆయనమీద నిలబెడతాము, ఆయన అక్కడ గెలుచుకొన్నా ఆఖరికి డిపాజిట్ తెచ్చుకొన్నట్లయినా, నేనుకూడ రిజైన్ చేస్తాను (interruption) చాలమంది జిల్లాపరిషత్తులు తినేస్తున్నాయన్నారు. వారి ఇష్టానుసారం పంచిపెట్టుటకు అవి దేవుడు ప్రసాదాలుకావు అక్కడ కలెక్టరు ఛైర్మన్, డిప్యూటీ కలెక్టరు సెక్రటరీ, తాశిల్దారు డెప్యూటీ సెక్రెటరీ, యీవిధంగా ఉన్నారు, లెక్కలు ఉన్నాయి ఏ ప్రెసిడెంటు అయినా తినేస్తే మర్నాడు బేడీలు పడతాయి అందుచేత యిలాంటి అసందర్భ ప్రస్తావనలు మనలాంటివారు, యీ స్థాయికి వచ్చిన తరువాత కూడ చేస్తే మన పరువుప్రతిష్ఠలు పోతాయి, దేశం నవ్వుతుంది.

సోషల్ వెల్ఫేర్ గురించి మాట్లాడారు ఇదిమాకు allot చేసిన తరువాత, బిల్డింగ్సు లేక ఆఫీసులు పెట్టుకొనుటకు వీలులేకుండా పోతోంది. కలెక్టరాఫీసులో, వారికి సంబంధంలేదని పంపేస్తున్నారు బాధగా ఉన్నది. సోషల్ వెల్ఫేర్ క్రింద గత 9 సంవత్సరాలలో 2800 ఇళ్ళ స్థలాలు allot చేస్తే, యీ 9 మాసాలలో 1600 సైట్సు allot చేసి, పంపకానికి గవర్న మెంటు ఆర్డర్సుకోసం చూస్తున్నాము. Social Welfare పనులకు ఎన్నో యిబ్బందులు పడుతున్నాము. Allotments సరిగా రావటంలేదు. డబ్బు వసూలు చేసేటప్పుడు యిబ్బంది పడుతున్నాము. సెక్రటరీ వద్దన్నాసరే, ధైర్యంగా జనరల్ ఫండ్సులో నుంచి ముందుగా allot చేయించి తరువాత allotment వచ్చినప్పుడు తీసుకొంటున్నాము.

శృంగవరపుకోట తాలూకాలో జామీ అనే ఊరున్నది. 6 సంవత్సరాల క్రిందట కాలనైజేషన్ స్కీముక్రింద ఇల్లు కట్టారు ఒక ఇల్లు గుమ్మాల ఎత్తు వరకు, ఒకయిల్లు కిటికీల ఎత్తువరకు వచ్చి, కట్టడాలు పూర్తికాలేదు. డబ్బు అయిపోయింది. మళ్ళీ డబ్బు యివ్వడంలో అందరికీ ఒకేరకంగా యివ్వలేదు.

పైవరకు కట్టినవారికి తక్కువ, మధ్యవరకు కట్టినవారికి ఒక మోస్తరు యిస్తున్నారు. అంటే యిదివరకు యిచ్చినడబ్బు దుర్వినియోగం చేసినవారికి ఎక్కువ డబ్బు, సక్రమంగా వినియోగంచేసి కట్టుకొన్నవారికి తక్కువడబ్బు యిస్తుంటే - నేనువెళ్ళి మా డిస్ట్రిక్టుబోర్డు తాలూకు గ్రాంట్సులో equalisation fund divide చేసి ఎవరెవరికి ఏ పద్ధతులలో యివ్వాలో సెటిల్ చేసి యిస్తున్నాము హరిజనులంటే కోపంకొద్దీ ప్రెసిడెంట్సు చేస్తున్నారనుట అన్యాయం. హరిజన సభ్యులకు శాసనసభలో సీట్సు కేటాయించినమాదిరి పంచాయితీబోర్డులో ఒక మెంబరు, పంచాయితీ సమితులలో యిద్దరు మెంబర్సును కోఆప్టు చేసుకొనటం జిల్లా పరిషత్తులలో కూడ హరిజన మెంబర్సును తీసుకొనటం జరుగుతోంది జిల్లాపరిషత్తులో హరిజన శాసనసభ్యులు మెంబర్లుగా ఉన్నారు దేశంలో జాతి విభేదము, మత విభేదము పోవాలంటున్నాం కాని యీ అసెంబ్లీలో హరిజన మెంబర్సు యిచ్చే ఉపన్యాసాలు చూస్తే మన దేశంలో జాతి భేదంగాని, మత భేదంగాని పోతుందా అనేభయం కలుగుతోంది

మైనర్ ఇర్రిగేషన్ వ్యవహారం మహా ప్రమాదకరమైనదిగా ఉన్నది. ఏప్రిల్ 1 నుంచి డబ్బు యిస్తామని చెప్పినా, అక్కడ ఉద్యోగస్థులు ఉండరు డబ్బు నిరుడు 10 లక్షలు యిస్తే యీఏడు ఎక్కువ యివ్వాలి. కాని మొన్న బోర్డు మెంబరు వచ్చి వచ్చే సంవత్సరం 1 లక్షకంటె ఎక్కువ యివ్వరన్నారు ఇది మమ్ములను అప్రతిష్ఠపాలు చేయటానికా అని అడుగుతున్నాను మా జిల్లాలో 2,400 నూతులు ఉన్నవి. రాష్ట్రం మొత్తంమీద ఎవరూ చేయలేని పద్ధతిలో చేశాం అన్ని Blocks లో, non block areas లో కూడ priority ప్రకారం పంచియిచ్చాము. ఇదికూడ మైనర్ ఇర్రిగేషన్ క్రింద తీసుకొంటాము. నిరుడే యిచ్చాము. అంటే మైనర్ ఇర్రిగేషన్ మాకు వచ్చిన తరువాత ఎంత ఖర్చు పెట్టాము, ఎన్ని చెరువులు మరమ్మతు చేయించాము, ఎన్ని కాల్వలు త్రవ్వించాము అంటే, ఏమి జవాబు చెప్పాలో అర్థము కావటంలేదు. మైనర్ ఇర్రిగేషన్ యిస్తే చేద్దాము. అయితే అవక తవకలున్నమాట నిజమే అయితే ఆ విధంగా చేసేవారు ఎవరో ఒకరిద్దరు ఉంటే మొత్తము అందరూ యిలాగే చేస్తున్నారనుకోవటం పొరపాటు. శాసన సభ్యులలో అంతా యోగ్యులుగా, పెద్దమనుషులు ఉన్నారని మనలో ఎంతమంది గుండెమీద చేయివేసి చెప్పటానికి నిలబడతారని అడుగుతున్నాను. లోపాలు ఉంటాయి. చెడు ఎక్కువ ఉంటే తగ్గించుట కొరకు ప్రయత్నం చేయాలిగాని లేని చెడునుకూడ కల్పించి చెప్పటం మంచిదికాదు. మనం ఒకస్థాయికి వచ్చిన తరువాత హుందాగా, మర్యాదగా మాట్లాడటం నేర్చుకోవాలి. ఏదో యిష్టం వచ్చినట్లు

లేనివి కల్పించి యిష్టం వచ్చినట్లు మాట్లాడటం ధర్మంకాదు. డబ్బు తినేస్తున్నారు జీపులు ఎక్కి తిరుగుతున్నారు పెట్రోలు కాజేస్తున్నారు, అని అన్నారు. ఎప్పుడైనా బ్రిటిష్ టైములోగాని, స్వరాజ్యము వచ్చిన తరువాత గాని ఒక్క జిల్లాలో 2400 నూతులు యిచ్చారా ? ఇన్ని నూతులు రైతులకు సప్లయి చేయటానికి తిరగాలంటే ఎంత పెట్రోలు కాల్చి, ఎన్ని జీపుల్లో తిరిగి, ఎంతమంది రైతులకు తెలియజేయవలసిన అవసరం ఉంటుందో ఆలోచిస్తే మనకే తెలుస్తుంది.

ఇరవై ఎనిమిది హైస్కూల్స్ బిల్డింగ్స్ లేకుండా ఉన్నవి. వాటి బిల్డింగ్స్‌కొరకు మేము గ్రాంట్ అడిగాము. ఇంతవరకు ఇవ్వలేదు. అక్కడ ఉన్న కమిటీ ప్రెసిడెంట్స్ తాము కమిటీ ప్రెసిడెంట్స్ అని లెటర్ పేడ్స్‌లో వ్రాసుకోవటం తప్ప, వారిలో పనిచేసేవారు కనుపించరు అలా బాధలు పడుతూ మేము పనిచేస్తూంటే— "పెట్రోలు కాల్చేశారు, తినేశారు" అని అనటం భావ్యంకాదు "సోపులు, పౌడర్లు రాస్తున్నారు" అని అంటున్నారు. మీసాలు గొరిగించుకొంటే-సోపులు పౌడర్లు కావాలిగాని, మీసాలు ఉన్నవారికి సోపు ఎందుకు, పౌడర్లెందుకు అని అడుగుతున్నాను. మీసాలు తీయించుకొన్న వారు పౌడర్ రాసుకొంటే రంగువస్తుంది గాని, మీసాలు ఉన్నవారికి పౌడరెందుకు చెప్పండి. అందువల్ల ఏవో ఉపన్యాసాలు చెప్పటం సరైంది కాదు ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు అభివందనా లర్పిస్తున్నాను

*శ్రీ పి. చంగల్రాయనాయుడు (వేపంజేరి). అధ్యక్షా, స్థానిక పరిపాలనా డిమాండ్‌ను బలపరుస్తూ, కొన్ని సూచనలు ప్రభుత్వానికి చేయదలచుకొన్నాను. మన ప్లానింగ్ మినిస్టర్ గారిని అభినందించలేకుండా ఉండలేకపోతున్నాము. కార్యదీక్ష, పట్టుదల, పరిపాలన వికేంద్రీకరించాలనే దృష్టి కలిగినటువంటి మన ప్లానింగ్ మినిస్టర్ గారిని మనం అభినందించాలి పరిపాలనను వికేంద్రీకరించి, గ్రామాలకు పాకించాలనే ఉత్సాహం వారికి అధికంగా ఉన్నది. అధికోత్సాహం చూపినా, అధికంగా భోజనం చేసినా అజీర్తి వస్తుం దన్నట్లుగా— మంత్రిగారు పంచాయితీ సమితులకు, జిల్లాపరిషత్‌లకు అధికంగా అధికారాలు; బాధ్యతలు ఇస్తే అజీర్తి చేస్తుందేమోననే విషయాన్ని వారు మర్చిపోకుండా ఉండాలని కోరుతున్నాను పరిపాలనలో ఉన్న లోపాలను మంత్రిగారి దృష్టికి తేవా లనుకొంటున్నాను. నేను కేవలం ప్రభుత్వాన్ని విమర్శించాలనే దృష్టితో చెప్పటంలేదు. నేను మంచి మనస్సుతో సక్రమమైన విమర్శ చేస్తున్నాను కాబట్టి నేను తెలుపుతున్న లోపాలను ప్రభుత్వము సవరించాలని కోరుతున్నాను. ఇన్‌ఫర్మేషన్ అండ్ పబ్లిసిటీ డిపార్ట్‌మెంట్ మన రాష్ట్రంలో పనిచేస్తున్నంత

సక్రమంగా ఏ రాష్ట్రింలోను పనిచేస్తున్నది అని నేను అనుకోను మంత్రిగారు రేపు ఏమి మాట్లాడబోతారో, అది ఈనాడే పత్రికలకు వస్తుంది

మిస్టర్ స్పీకర్ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిసిటీ డిపార్టుమెంట్ యీ డిమాండ్ క్రిందకు రాదు. దానికి సంబంధించిన డిమాండ్ వచ్చినపుడు, ఆ విషయాలు చెప్పండి. ఇప్పుడు ఉన్న డిమాండ్లపైన మాట్లాడండి

శ్రీ పి. చంగల్రాయనాయుడు పూర్వము ఉన్న జిల్లాబోర్డులకంటె యీ జిల్లాపరిషత్‌లకు ఎక్కువ అధికారాలు, బాధ్యతలు ఇచ్చి అధికార వికేంద్రీకరణ చేస్తున్నాము. కాని, దాని ఫలితం ఎట్లా ఉన్నదంటే — ముందు ఉన్న జిల్లాబోర్డులుకంటె, జిల్లాపరిషత్‌లు కొన్ని విషయాలలో చాలా అధ్వాన్నంగా ఉన్నవి ముందు జిల్లాబోర్డు ప్రెసిడెంట్ ఉంటే, ఇప్పుడు జిల్లాపరిషత్ చైర్‌మన్ ఉన్నారు ముందు ఒక సెక్రటరీ ఉంటే, యిప్పుడు యిద్దరు సెక్రటరీలు అయినారు అక్కడ సెక్రటరీలుగా రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌వారిని వేసినారు. ఈ రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌వారికి, స్థానిక పరిపాలనకు ఎంతమాత్రం సరిపోదు. రెవిన్యూ ఉద్యోగులు అట్టహాసంతో, ప్రజలతో సంబంధం లేకుండా ఉంటారు. అటువంటి రెవిన్యూ డిపార్టుమెంట్ ఉద్యోగులు, యీ వికేంద్రీకరణ పరిపాలనకు ఎట్లా సరిపోతారో నాకు అర్థం కావటంలేదు చిత్తూరు జిల్లాపరిషత్‌కు ఒక రెవిన్యూ ఉద్యోగిని కార్యదర్శిగా వేశారు జిల్లాపరిషత్ అధ్యక్షుడు ఒక ఉత్తర్వు వేస్తే, ఆ కార్యదర్శి ఆ ఉత్తరువును ఆపేస్తాడు ఆ కార్యదర్శి ఆ ఉత్తరువును ప్లానింగ్ సెక్రటరీకి పంపి "నేను చేయాలా, వద్దా" అని ఇక్కడ ఉన్న ఆఫీసర్‌ను అడుగుతాడు అంతేగాని అక్కడి జిల్లాపరిషత్ అధ్యక్షుడు వేసిన ఉత్తరువును అమలు జరపడు. అక్కడి స్టాండింగ్ కమిటీలకు జిల్లా కలెక్టర్ చైర్‌మన్‌గా ఉన్నారు. ఆ కమిటీలో ఒక తీర్మానం చేశారు. ఆ తీర్మానాన్ని జిల్లాపరిషత్‌లోని సభ్యులందరు ఒప్పుకొన్నారు ఆ తీర్మానం అమలుపరచుమని, జిల్లాపరిషత్ చైర్‌మన్ ఆర్డర్ వేశారు. ఆ ఆర్డర్‌ను అక్కడ ఉన్న కార్యదర్శి అమలు చేయకుండా, జిల్లాపరిషత్‌కు అగౌరవం తెచ్చేవిధంగా అక్కడ ఉన్న ప్రభుత్వ ఉద్యోగితో సంబంధం పెట్టుకొంటున్నాడు. ఇదా పరిపాలనా వికేంద్రీకరణ అని అడుగుతున్నాను. ఇదివరకు జిల్లాబోర్డుల పరిపాలనలో ఇటువంటివి జరిగినవా అని అడుగుతున్నాను. ఇప్పుడున్న రూల్సు ప్రకారం జిల్లాపరిషత్ చైర్‌మన్ ఉత్తరువు లేకుండా జిల్లాపరిషత్ సెక్రటరీ డైరక్ట్‌గా ప్రభుత్వముతో ఉత్తరప్రత్యుత్తరాలు జరపటానికి వీలులేదు. ప్రభుత్వంతో ఏమైనా సంబంధం పెట్టుకోవాలంటే, జిల్లాపరిషత్ అధ్యక్షుడే వ్రాయాలి. అతనికి తెలియకుండా, జిల్లాపరిషత్ కార్యదర్శి వ్రాయటానికి

ఏమాత్రం వీలులేదు. ఈ విషయాన్ని ఇక్కడ ప్రభుత్వ కార్యదర్శి దృష్టికి, మంత్రిగారి దృష్టికి తెచ్చినప్పటికి, ఆ జిల్లాపరిషత్ కార్యదర్శి చర్యలను ఖండించటం జరగలేదు.

ప్లానింగ్, స్థానికస్వపరిపాలన శాఖలమంత్రి (శ్రీ పి. రంగారెడ్డి) : ఆ తీర్మానము ఏమిటో చెబితే జవాబు చెప్పగలను

శ్రీ పి. చంగల్రాయనాయుడు ఏ తీర్మానం అయినా కూడా—అది పనికి రాని తీర్మానం అయినాకూడా - ఆ పరిషత్ ఆమోదించినపుడు, ఆ పరిషత్ చైర్మన్ ఉత్తరువు ఇచ్చినపుడు, బాధ్యతగల ఉద్యోగి దానిని అమలుజరపాలా, అక్కరలేదా ?

మిస్టర్ స్పీకర్ . పనికిరాని తీర్మానం అయితే అమలు జరపవచ్చునో లేదో ?

శ్రీ పి. చంగల్రాయనాయుడు అది చాలా న్యాయమైన తీర్మానము. దానిని ఆ జిల్లాకలెక్టర్ అంగీకరించారు. ఆ జిల్లాకలెక్టర్ పై ప్రభుత్వానికి నమ్మకం లేదా ? జిల్లాకలెక్టర్ను అక్కడి ప్లానింగ్ కమిటీలకు ఎందుకు చైర్మన్గా పెట్టారు ? ఆ జిల్లాకలెక్టర్ ఒప్పుకొని, ఆ జిల్లాపరిషత్ చైర్మన్ అధ్యక్షత క్రింద సభ్యులందరూ అంగీకరించిన తర్వాత, ఆ తీర్మానాన్ని సక్రమంగా అమలుపరచని ఉద్యోగిమీద ఏమి చర్య తీసుకొన్నారు ? ఈ ప్రభుత్వం ఇక్కడ ఉన్న ప్రభుత్వ కార్యదర్శి,. అక్కడి జిల్లాపరిషత్ కార్యదర్శికి వత్తాసు ఇస్తూ, అతడిని పనిచేయకుండా చేస్తున్నారు. ఇటువంటి విధానాలవల్ల అధికార వికేంద్రీకరణ ఎట్లా జరుగుతుందని అడుగుతున్నాను రెండు ప్రయివేటు పాఠశాలలను జిల్లాపరిషత్ తీసుకోవాలని అనుకొన్నది. ఆ రకంగా తీసుకోవాలని తీర్మానం చేశారు. కాని, ఆ తీర్మానాన్ని పరిషత్ కార్యదర్శి అమలు పర్చలేదు. ఆ కార్యదర్శి చేసిన పని న్యాయమని యీ ప్రభుత్వము గాని, మంత్రిగారు గాని అనుకొంటే అసలు యీ అధికార వికేంద్రీకరణ విధానాన్నే రద్దు చేసుకొనండి. - జిల్లాపరిషత్లలో ఉపకార్యదర్శి ఉన్నారు. వీరు ఎందుకు ? అక్కడ పనులు అధికంగా ఉండటంచేత ఆ పనులు వారిద్దరు పంచుకొంటారనే ఉద్దేశంతో వేశారేమోనని అనుకొన్నా, అక్కడ పనులు అధికంగా లేవు కార్యదర్శికి కొన్ని బాధ్యతలు, ఉపకార్యదర్శికి కొన్ని బాధ్యతలు ఉండి ఉంటే, వారిద్దరు ఉండటం ఎందుకో నాకు అర్థమయ్యేది. కాని ఆ విధంగా లేదు. దోభీమార్కులాగా, గుమాస్తా వ్రాసిన నోట్పై మేనేజర్ గుర్తువేస్తాడు. మేనేజర్ వ్రాసినదానిపై ఉపకార్యదర్శి గుర్తు

పడుతుంది. ఉపకార్యదర్శి కర్మంజాలక మంచివారు కాకపోతే, ప్రతి దానికి ఏవో అడ్డములు, ఆటంకాలు చెబుతూ పనులు జరగకుండా చేస్తారు పంచాయితీ సమితులలో బి. డి. ఒ. లను ఏర్పాటుచేశారు. బి డి ఒ. లు పంచాయితీ సమితి అధ్యక్షుల క్రింద ఉండాలన్నారు. పంచాయితీ సమితి అధ్యక్షుల క్రింద పని చేయాలన్నారు చాలా బాగుంది. కాని, టీచర్సు నెవరినైనా ట్రాన్స్‌ఫర్ చేయాలంటే—ఆ పవరు బి. డి. ఒ కే ఇచ్చారు టీచర్స్‌ను ట్రాన్స్‌ఫర్ చేసే పవర్స్ పంచాయితీ సమితి అధ్యక్షులకు లేవని అన్నారు. ఒక ప్రాంతంలో ఒక టీచర్ మంచివాడు కాకపోతే, ఆ టీచర్ మాకు వద్దని ప్రజలు (తాము ఎన్నుకొన్న) సమితి అధ్యక్షునకు తెలుపుకొంటే, ఆ అధ్యక్షుడు ఆ టీచర్‌ను ట్రాన్స్‌ఫర్ చేసే పవర్ కలిగించకపోతే పరిస్థితి ఎట్లా ఉంటుందో ఆలోచించండి. ఉద్యోగస్థులు వెళ్ళినపుడు ఎవరైతే లేచి నిలబడతారో, ఎవరైతే మర్యాద చూపిస్తారో, వారిని మార్చటం లేదు. మిగతావారిని మార్చటం జరుగుతున్నది. "ఈ టీచర్ బాగా లేదు, మార్చాలి" అని పంచాయితీ సమితి ఏకగ్రీవంగా తీర్మానం చేసినా, బి డి ఒ. ఆ టీచర్‌ను మార్చే స్థితి యీదినం లేదు అధికార వికేంద్రీకరణ జరుగుతున్నప్పుడు అధికారం ప్రజల చేతులలో ఉండాలి కాని యీనాడు దానికి విరుద్ధంగా జరుగుతున్నది ఈ పరిపాలన ప్రజల చేతిలోకి పోవాలని మంత్రిగారి మనస్సులో ఉన్నది కాని దానికి విరుద్ధంగా ఆచరణలో జరుగుతున్నది. ప్రజలు శాసన సభ్యులను ఎన్నుకొంటారు. శాసన సభ్యులలో నుండి మంత్రులు వస్తారు. ఆ విధంగా మన రాష్ట్రాన్ని శాసనసభ్యులు పరిపాలన చేస్తున్నారు. కాని, యీనాడు ఉన్నటువంటి పరిస్థితి ఏమిటంటే—మంత్రిగారు నేరుగా పరిపాలనచేసే పరిస్థితి లేదు. ప్రభుత్వ ప్లానింగ్ శాఖ కార్యదర్శి చేతులోకి రాష్ట్రపరిపాలన పోయింది. వాటి ద్వారానే మన రాష్ట్రపరిపాలన జరుగుతోంది

పేరుకు మాత్రం పరిపాలన వికేంద్రీకరణ గాని power అంతా ఉద్యోగస్థుల చేతులలోనే ఉన్నది. ఇక్కడ ప్లానింగ్ కార్యదర్శి ఏమిచెపితే అక్కడ జిల్లాపరిషత్‌లలో ప్లానింగ్ కార్యదర్శులు అదే చెబుతారు. అక్కడవారు ఏమి చెపితే బి. డి. ఒలు అది చెపుతారు. అధికారం అంతా వికేంద్రీకరణ చేసినామని మనం పత్రికలలో వ్రాసుకోవచ్చు. ఇతర రాష్ట్రాలవారిని మెప్పించవచ్చును గాని ఇక్కడ ఉండేవారిని మెప్పించలేరు. ఇంకొక ముఖ్య విషయం ఉన్నది చిత్తూరుజిల్లా కలెక్టరు పంచాయితీ సమితులలో Assistant Engineers ను ఏర్పాటుచేసినారు ఈ Assistant Engineer పని చేయడు. అక్కడ ఉండే L. D. Works జరిపించలేదు. జరిపించకపోతే ఈ కార్యదర్శి ఒక D.O. letter

వ్రాశాడు ఈ ఇంజనీరు గనుక ఇక్కడ ఉంటే నేను పనులు పూర్తి చేయలేను. డబ్బు అంతా surrender చేయవలసి వస్తుందని చెప్పుకున్నాడు శాసనసభ్యులము ఐన మేము కార్యదర్శికి పోయిచెప్పుకుంటే ఎవరో మంత్రి ఆయనను పెట్టుమన్నారు అనో లేకపోతే ఎవరో మంత్రికి ఆయన బంధువు అందువలన ఆయనను కదిలించేదానికి వీలుకాదనో చెపుతున్నారు ఎన్నోలక్షల రూపాయలు ఆ జిల్లాలో ఖర్చుపెట్టలేకుండా పోయినారు. ఎందుకోసం ప్రభుత్వం అన్నికూడ ఉద్యోగస్థుల చేతిలో పెట్టాల్సివచ్చిందో నాకు అర్థం కాకుండా ఉన్నది వికేంద్రీకరణ జరిపి అధికారం అంతా ఉద్యోగస్థుల చేతులలో పెట్టి ఇటువంటి అవకతవకలు జరుపుతూ, అధికారంఅంతా ప్రజలకే ఇచ్చామనిచెబితే మనలను మనమే మోసంచేసుకున్నవాళ్ళం ఔతామని మనవిచేస్తున్నాను క్రొత్త Engineering staffను ఏర్పాటు చేసినారు. ఈ క్రొత్త Engineering staff ఏర్పాటు చేసే టప్పుడు highways నుంచిగాని, P W D. నుంచిగాని, public health నుంచి గాని తీసుకోవాలని తీర్మానం చేసినారు. ఆ విధంగా ఇంజనీర్లను తీసుకొన్నారు Superintending Engineer ను కూడ ఈ విధంగానే తీసుకోవాలని అనుకున్నారు ఇది ప్రభుత్వ నిర్ణయం.-2-12-1960 న G O M.A No 1636లో ఒక తీర్మానం చేశారు Superintending Engineer ను appoint చేసేటట్లు వుంటే public health లో ఉంటే Superintending Engineer కు ఎప్పుడూ promotion రాదు. అందుచేత అక్కడ ఉండేటటువంటి వాళ్ళకే ఇవ్వవలెనని తీర్మానం చేసినారు. తీర్మానం చేసినారుగాని సెక్రటరీగారు highways department లో 6 నెలలకు retire కాబోయే ఆయనను కావాలి అన్నారు ఎందుకంటే యీాయనకు ఎట్లా రెండు యేండ్లు extension వచ్చినదో ఆయనకు గూడ అట్లా రెండు యేండ్లు extension యివ్వవచ్చు. అందుకోసం ఆయనను ఎన్నుకొన్నారు అనుకుంటాను ఈవిధంగా extension యిస్తూ ఉంటే క్రింద ఉండే ఉద్యోగస్థులకు ఏమయిన అక్కర ఉంటుందా తృప్తి ఉంటుందా అనేదికూడ మనము ఆలోచించాలి అది యెట్లో తప్పిపోయి యింకొక క్రొత్త ఇంజనీరును పెట్టవలసి వచ్చినది. అప్పుడుకూడ యింకొక Highways Engineer ను retire అయ్యే వాళ్ళను చూసి పెడతారు. Public health వాళ్ళకు యివ్వాలి అనుకున్నప్పుడు ఆ public health లో మీ యిష్టం వచ్చిన వాళ్లకు ఒకరికి యివ్వకూడదా ? ఎందుకు యిట్లా చేస్తున్నారు. Public health నుంచి ఏదైన proposals, public health కార్యదర్శి పంపిస్తే అవి Planning Commission లో నుంచి బైటికిరావు. ఆ మంత్రి దగ్గరకు పోయేటప్పుడు P. W. D కి highways కు సంబంధించిన కాగితాలు పోతాయిగాని public health కు చెందిన కాగితాలు

పోవు. ఎందుకు ఈ విధంగా చేస్తున్నారు అని అడుగుతున్నాను. మంత్రిగారు ఈ అవకతవకలు జరగకుండా చూసుకోవాలని మనవి చేస్తున్నాను.

Municipality గురించి ఒక విషయం చెపుతాను ఇదివరకు కూడ Hyderabad Corporation కు డబ్బు యిస్తూ ఉన్నారు. విశాలాంధ్రకు ప్రధాన పట్టణంగా అయిన తరువాతకూడ ప్రతి సంవత్సరము కొన్ని లక్షల రూపాయలు దీని అభివృద్ధి కొరకు యిస్తూ వచ్చినారు ఈ సంవత్సరం ఆ grant ను నిలిపివేసినారు. అనేక దేశాలనుంచి అనేకమంది హైదరాబాద్‌ను చూడడానికి వస్తారు. హైదరాబాదు పట్టణం అందంగా కనిపించేటట్లు చేయాలనే కాదు. మంచినీటి వసతి, మురుగునీటి కాలువలు విరివిగా ఏర్పాటుచేసి మన పట్టణాన్ని పరిశుద్ధంగా పెట్టవలసిన బాధ్యత ఉన్నది. ఇప్పుడు వచ్చే పన్నులతో అది చేసేందుకు వీలు ఉండదు ముఖ్య కేంద్ర పట్టణం కాబట్టి ప్రభుత్వంవారు దీనికికూడ డబ్బు యివ్వాలని మనవి చేస్తున్నాను

(Sri P. Satyanarayana in the Chair)

*శ్రీ ఉప్పల మల్సూరు (సూర్యాపేట - రిజర్వుడు) : అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన demand చాల ముఖ్యమైనది దేశంలోని గ్రామాల స్వరూపాన్ని మార్చగలిగినట్టువంటి demand యిది గ్రామ పంచాయితీలు, సమితులు, జిల్లాపరిషత్తులు ఏవిధంగా పనిచేస్తున్నాయి ? చట్టంలోఉన్న కొద్ది అవకాశాలను అయినా ప్రజలకు అందిస్తున్నవా, లేవా ? ప్రజల యొక్క జీవన స్థాయి పెరిగిందా, లేదా ? లేకపోతే గ్రామ స్వరూపాలు మారినాయా, లేదా అనే విషయాలు ఒకటొకటి తీసుకుని చెప్పాలంటే చాలా ఉన్నాయి. మా సూర్యాపేట తాలూకాలో నా నియోజకవర్గంలో Community Development Works ఎలా జరుగుతున్నాయో, పంచాయితీ సమితులు ఏవిధంగా వాటి యొక్క పాత్రను నిర్వహిస్తున్నాయో కొన్ని ఉదాహరణలు చెపుతాను స్వపరిపాలన, గ్రామరాజ్యంలో వాటి బాధ్యతలు నిర్వహించాల్సినటువంటివి పంచాయితీ కమిటీలు, అందులో ఉన్నటువంటి మెంబర్లు వారు ఈ చట్టంలో ఉన్నటువంటి కొద్దిసౌకర్యాలను ప్రజలకు అందించకుండాఉన్నారు పంచాయితీ కమిటీ ఎన్నికలు జరిగేటప్పుడు ప్రజలు స్వేచ్ఛగా అందులో పాల్గొని, తమ ప్రతినిధులను ఎన్నుకొనే అవకాశాలు లేకుండాపోతున్నాయి ఆ విధంగా చేస్తున్నారు. దీనికి ఒక నిర్వచనం చేయవచ్చు. గ్రామరాజ్యంలో పంచాయితీ కమిటీలకు మెంబర్లను ఎన్నుకొని, గ్రామ భవిష్యత్తును తీర్చిదిద్దుకొనేవిధంగా కాకుండా ప్రజానీకం మధ్య కలతలను రేపి, వారిలో వారికి భేదాలు పెట్టి, వారి జీవితాన్ని తారుమారుచేస్తూ, వారి యొక్క అవసరాలను తీర్చకుండా

ఉండేవిధంగా పంచాయితీలు తయారైనాయి. పంచాయితీ కమిటీలను ఎన్నుకొనేటప్పుడు ప్రజలు స్వేచ్ఛగా ఆ ఎన్నికలలో పాల్గొనాలి. జమీందారులుగాని, దేశముఖ్‌లు గాని తమ పెత్తనాన్ని వదలుకొని, పట్టణాలలో ఉన్నటువంటి పెత్తందార్లు అంతా దీనిని అవకాశంగా తీసుకుని, మళ్ళీ గ్రామాలకు వెళ్ళి పంచాయితీ కమిటీలలో ప్రెసిడెంట్లు అయి, ఈ అవకాశాన్ని కూడ ప్రజలకు ఇవ్వకుండా తమ చేతిలోనే పెట్టుకొని వెనుకటి పెత్తనాన్ని సాగించాలనే ఉద్దేశ్యంతో దీనిలో పాల్గొంటున్నారు. ఉదాహరణకు ఎఱ్ఱపాడు అనే గ్రామం ఉన్నది. జొన్నారెడ్డి సోమసుందరరెడ్డిగారు అనే ఆయన మా సూర్యాపేట తాలూకాకు జమీందారు వారే, దేశముఖ్ వారే. సర్వాధికారం వారికే ఉన్నది ఆ గ్రామంలో ప్రజలు స్వేచ్ఛగా కమిటీని ఎన్నుకొని. గ్రామాన్ని బాగుచేసుకోడానికి అవకాశం లేకుండా గ్రామంలోని ప్రజలందరిని కూడగట్టుకొని, "మా ఊరికి చేతులెత్తే పద్ధతి కావాలి. దేశముఖ్‌గారే మాకు ప్రెసిడెంటుగా ఉండాలి" అని ప్రజలందరిని ఒత్తిడిచేసి అనిపించి, చేతులెత్తే పద్ధతి ద్వారానే ఎన్నికలు జరిపించి, తానే ప్రెసిడెంటు అయి గ్రామాన్ని ఏమి బాగుచేయకుండా హైదరాబాద్ పట్టణంలోనో, లేక సూర్యాపేటలోనో ఏదో ఒక business చేసుకుంటూ కూర్చుంటాడు ఆ గ్రామంలో ప్రజల యొక్క స్థితిగాని, గ్రామంలో జరిగే అభివృద్ధి గురించిగాని ఆయనకు తెలియనప్పుడు అటువంటి ఆయనను ప్రెసిడెంటుగా ఉంచితే ఏమనుకోవాలి ? ఇది ప్రజలకు స్వేచ్ఛ యిచ్చినట్లా, లేక ఎక్కడనో కూర్చుని అధికారాన్నంతా చేతులో పెట్టుకొని, ప్రభుత్వం నుంచి వచ్చిన సౌకర్యాలను ప్రజలకు కలిగించకుండా ఉండేందుకు చేసిన ప్రయత్నమా ? అని ప్రశ్నిస్తున్నాను.

సూర్యాపేట మునిసిపాలిటీ గురించి మంత్రిగారికికూడా బాగా తెలుసుననుకుంటాను. మునిసిపాలిటీలు గ్రామ పారిశుధ్యమునకు ఏమాత్రము కృషి చేయడం లేదు. ఇందుకు సంబంధించి సూర్యాపేట మునిసిపాలిటీలో జరిగిన ఒక విషయం చెబుతాను. శ్రీ సోమసుందర్ రెడ్డిగారు ఒక పెట్రోల్ బంకును ప్లాను ప్రకారంగా కాకుండా రోడ్డుకు ముందుగా కట్టించి, కాల్వ త్రవ్వడానికి ఆటంకము కలుగజేసారు. అక్కడ మురుగునీరు పోవడానికి అవకాశం లేక ఆగిపోవడం జరిగినది అక్కడ రెండు గ్రూపులు ఏర్పడి ప్రెసిడెంటు ఒకవైపు, దేశముఖ్ ఇంకొకవైపు వుండి ఆ దెబ్బలాటతో గ్రామప్రజ జీవితము కలుషితము చేయుట జరుగుతున్నది. ఎందుకు ఈ విధంగా జరుగుతున్నది ?

అదేవిధంగా పంచాయితీసమితులున్నవి. అక్కడ ప్రెసిడెంటు ఎన్నికలు, ఇతర ఎన్నికలు ఏవిధంగా జరిగాయనే విషయాలలోకి నే నిప్పుడు పోవడం

లేదు. ప్రభుత్వంనుండి కేటాయించబడే డబ్బు ప్రజల అభివృద్ధికి ఏమాత్రం ఖర్చు పెట్టకపోవడము జరుగుతున్నది. సబ్సిడీ భావులకు, తక్కావీ అప్పులు మొదలగు ప్రజాభివృద్ధి కార్యక్రమములకు ప్రభుత్వం డబ్బు కేటాయిస్తున్నది కాని, అవి సక్రమముగా ప్రజలకు అందుటలేదు. ప్రతి గ్రామంలో తమయొక్క కార్యకర్తకు మాత్రం యీ సబ్సిడీ వెల్స్ సహాయం చేయడం జరుగుతున్నది విషయములన్నీ ఆలోచించి. ఎవరికి ఈ సహాయం, ఎవరికి అవసరము లేదు, అను విషయములు దృష్టిలోకి తీసుకుని న్యాయముగా ఈ సహాయము జరుగుట లేదు. తమ తమ ఏజెంట్సుకు మాత్రం యివి అందుతున్నవి సూర్యాపేట పంచాయితీ సబ్-కమిటీలో నేనీ విషయాన్ని చెప్పాను. ఇందుకు సంబంధించి నే నింకొక ఉదాహరణకూడ చెప్పగలను. లంబాడితండాలోంచి ఒకతను తనకు ఎనిమిదెకరాల చెలకా వుంటే దానిని సేద్యం చేసుకొనే నిమిత్తం బావికి సబ్సిడీ కావాలని దరఖాస్తు పెట్టుకొన్నాడు: ప్రత్యేకంగా అతని అవసరాన్ని తెలిపి, అతనికి యిప్పించవలసిందిగా నేనుకూడ చెప్పాను కాని కమిటీనంతా డామినేట్ చేసి ప్రెసిడెంటుగారు చెప్పినట్లు జరిగేవిధంగా అక్కడ చేసారు. ఈ విధంగా అవసరావసరాలు గమనించకుండా ఈ పనులు జరుగుతున్నవి. అక్కడ నేను పట్టుబడితే కమ్యూనిస్టు, కాంగ్రెసు విభేదాలు తీసుకువచ్చారు. అదేవిధంగా తక్కావి అప్పులుకూడ ప్రజలకు సరియైన విధముగా అందడంలేదు హరిజనులకు బావులు మంజూరు చేయుటలోకూడ చాలా పక్షపాతం జరుగుతున్నది. మా హుజూర్‌నగర్ తాలూకాలో ఒక గ్రామములో ఒక బావిని మంజూరు చేశారు. మంజూరు అయిపోయినతరువాత, జిల్లాపరిషత్తు అధ్యక్షుడు స్వయంగా ఈ గ్రామమునుండి ఇంకొక గ్రామమునకు ఆ బావిని మార్చడం జరిగింది తీర్మానంకూడ అంగీకరించబడిన తరువాత ఎందుకీవిధంగా జరిగింది? అని అడిగితే 'పొరపాటు జరిగింది ఇకమీద వచ్చేదానిని యీ ఊరికి మంజూరుచేస్తాను' అనికూడ వారు ఒప్పుకొనడం జరిగింది. ఎందు కీ విధమైన పొరబాట్లు జరుగుతున్నాయి ?

ఆస్పత్రుల విషయముకూడ అదేవిధముగా ఉంది. పాల్వంచ బ్లాకుకు సంబంధించి ఒక ఉదాహరణ చెబుతాను. గుండెపూడి అనే గ్రామానికి పశువుల ఆస్పత్రిని మంజూరుచేశారు. అంతేగాక, బి డి. ఒ. పంచాయితీ అధ్యక్షులు ఆ గ్రామమునకు వెళ్ళి ఆ గ్రామం అన్ని విధముల అనుకూలమైనదని, అక్కడ ఆస్పత్రి పెట్టవచ్చునని, ప్రజల నడిగితే వారు స్థలము ఇస్తామని, డబ్బు ఇస్తామని బాండ్సుకూడ వ్రాసి యివ్వడం జరిగింది. ఆ తరువాత, ఈ పంచాయితీ ఉపాధ్యక్షులు, మండలి కాంగ్రెసు అధ్యక్షులు కొల్లిపర సుబ్బయ్యగారు

ఆ గ్రామానికి కాకుండా పల్యూరు గ్రామానికి మార్పించారు. దీని అర్థం ఏమిటి? ఎందుకు మార్చవలసి వచ్చింది? బాండ్సు వ్రాసి యిచ్చినతరువాత, అంతా నిశ్చయమైన తరువాత యీ విధమైన మార్పులు ఎందుకు జరుగుతున్నవి? వీటి ప్రభావం ప్రజా జీవితంపై ఎలావుంటుందో, ఎంత కలుషితమవుతుందో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను ఈ అధికార వికేంద్రీకరణ ప్రజలకు ఏ విధంగానూ ఉపయోగకరముగా కనిపించడములేదు ఇది విఫలమైనదనికూడ చెప్పకతప్పదు. కనుక మంత్రిగారు ఇది సక్రమంగా ఆచరణ జరుగు విధముగా ప్రవేశపెట్టుటకు ఆలోచించవలసిందిగా మరొకసారి కోరుతున్నాను

*శ్రీ కల్లూరి సుబ్బారావు : అధ్యక్షా, పరిపాలన ప్రజల హస్తగతం చేయడం ద్వారా యిప్పుడు జరుగుతున్న వ్యవహారములు చాల హర్షదాయకముగ నున్నవని నేను చెబుతున్నాను పంచాయితీరాజ్య మేర్పడిన తరువాత ప్రజలలో ఒక నూతన చైతన్య శక్తి ఏర్పడినది ప్రజలలో తమ మార్గము తామే సరి చేసుకొనవలయుననే ఉత్సాహము, ఉల్లాసము దినదిన ప్రవర్ధమాన మవుతున్నవి. కాని, లోట్లు వున్నవని కొంతమంది చెబుతున్నారు. లోట్లు ఉండక తప్పదు. ఉన్నది ఉన్నట్లు అధికారము ప్రజల హస్తగతమైనప్పుడు—ఎట్లు పరిపాలన చేయవలె, ఏమిటి? అనే పరిమితిలేని సమయములో క్రొన్ని అవకతవకలు జరిగితే జరగవచ్చును. కాని, అందువలన అంతా చాలా అధ్వాన్నముగా నున్నదని చెప్పడము హాస్యాస్పదమైన విషయము కొంత ఆలోచించి, కొన్ని దినాలు చూసిన తరువాత, ఏమైనా చెబితే బాగుంటుంది. శ్రీ చెంగలరాయనాయుడు గారు ఇందులో అధికార్ల జోక్యం ఎక్కువగా వున్నదని అన్నారు. అధికారము ప్రజల హస్తగతమైన తరువాత; ఏ పని ఎట్లు చేయవలెనని తోచనప్పుడు తెలివి గల అధికార్లు కొంతమంది వారిని చక్కని పద్ధతిలో పెట్టడానికి— ఎక్కడో ఒకరిద్దరు ప్రయత్నించి వుండవచ్చు గాని, అన్నిచోట్ల అదే విధముగా వున్నదని చెప్పడం సరికాదు పంచాయితీ పరిపాలన బాగుగా జరుగవలయునన్న ఎన్నికలు రహస్య ఓటింగు ద్వారా జరుగవలయునని అనేకసార్లు చెబుతున్నాము. ఆ విధముగా వచ్చినవారితో పరిపాలన చక్కగా సాగించుటకు అవకాశమున్నది. పంచాయితీలలో వుండేవారే తమతమ గ్రామములకు ఏమి కావలయునో అయ్యుదేశ్శకు పథకములు వేసుకొని, వారి నా పథకములపై చక్కగా నడుచు నట్లు చేసిన పరిపాలన చక్కగా జరుగుటకు చాలా అవకాశ మున్నది. ఈ సమయములో నే నొక విషయముపై కేంద్రీకరించి చెబుతాను. అది శిక్షణ. ఇది చాలా అవసరమైన విషయము. మేము 10, 15 సంవత్సరములుగా అనుభవము కలిగియున్నాము. గ్రామములలో చదువుకున్న పిల్లవాళ్ళకు చక్కని

ఉత్సాహము కల్పించే శిక్షణ యిచ్చి గ్రామాభివృద్ధికి తోడ్పడవచ్చును. ఈ ట్రెయినింగ్ యొక్క ఆవశ్యకత చాల వున్నది. అమెరికా మొదలగు యితర దేశాలలో పౌర విద్యాలయముల ద్వారా సిటిజెన్‌షిప్ అంటే ఏమిటి ? తమ గ్రామమును తా మేవిధముగా రక్షించుకొనవలయును ? అను విషయములు వారికి చక్కగా చెప్పి, పల్లెలలో పోకిరీలుగా తిరుగుతుండేవారికి మంచి శిక్షణ యిచ్చిన వారు ఉత్సాహముతో, ఉల్లాసముతో పనిచేయుటకు తోడ్పడెదరు.

నేను పంచాయతీవారిని ఒక్కటి కోరుతున్నాను. ఈ మధ్యన భారత సేవక్ సమాజ్ తరపున ట్రయినింగు కోర్సు ప్రారంభిస్తున్నారు. భారత సేవక్ సమాజము గ్రామాలలోవుండే యువకులను దేశాన్ని బాగుచేసు కోవాలని అభిమానం గలిగిన యువకులకు ట్రయినింగు యిచ్చి ముందుకు తీసుకు వస్తున్నది. ఆ తర్ఫీదు యివ్వడంలో పంచాయతీవారు కూడ కొంత సహాయం చేయాలి. వారు ట్రయినింగుకు 250 రూపాయలు మాత్రమే యిస్తారు. ప్రతిసంవత్సరం రెండు మూడు క్యాంప్స్ ఏర్పాటుచేసి 50 మందికి ట్రయినింగు యిచ్చినట్లయితే చక్కని వ్యవస్థ ఏర్పడి గ్రామాలలో చక్కగా బ్రతక డానికి సౌకర్యాలు కలుకజేసుకోడానికి బాగుంటుంది. ఇందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ పద్ధతిన మన రాష్ట్రంలో మూడు శిక్షణకేంద్రాలు ఏర్పాటుచేస్తే బాగుంటుంది తెలంగాణాలో ఒకటి, రాయలసీమలో ఒకటి, సర్కారులో మరొకటి శిక్షణకేంద్రాలను ఏర్పాటుచేసి అనేకమందికి తర్ఫీదు యివ్వవచ్చు. మన ప్లానింగు విజయవంతంగా సాగాలంటే, దేశంలోవుండే యువకుల ఉత్సాహాన్ని కేంద్రీకరింపచేసి వారిలో దివ్యమైన నూతనశక్తిని కలుగజేయడం అవసరం. అందువల్ల యీ మూడు ప్రాంతాలలోను మూడు విద్యామందిరాలు పెట్టించి లేకపోతే ఉన్నవాటిలోనే చక్కటి అవకాశాలు కలుగజేసినట్లయితే తర్ఫీదు యివ్వడానికి వీలుంటుంది. అందుకు ప్రయత్నాలు జరగాలి. కొంతమంది యీనాడు సోషలు ఎడ్యుకేషన్ ఆర్గనైజరులు ఎందుకు అంటారు. అసలు సోషలు ఎడ్యుకేషను ఆర్గనైజరులంటే ఏమిటో అర్థంచేసుకో కుండా ప్రజలు మాట్లాడేది చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుంది. ఈ సోషలు ఎడ్యు కేషను ఆర్గనైజరులు పంచాయితీ సమితులకు ప్రాణంవంటివారు. ఆ ఆర్గ నైజరు తన విధ్యుక్తధర్మాన్ని చక్కగా నెరవేర్చడానికి చక్కని తర్ఫీదు యివ్వాలి. ప్రభుత్వం యీ సంఘాన్ని ఎచటకు తీసుకుపోతుందో ప్రజలకు చెప్పి, ప్రభుత్వం యిచ్చే సదుపాయాలను గురించి ప్రజలకు చెప్పడం ఆయన బాధ్యత. ప్రజలతో చెప్పి తగిన కృషిచేసే ఉద్యోగిని గురించి ఊరకే హడావిడి చేయడం, ఆ ఉద్యోగి ఎందుకు అనడం కేవలం దాని అంతరార్థం తెలుసుకో

కుండా మాట్లాడడమే అవుతుంది. స్త్రీ ఎందుకు అంటారు. స్త్రీ ఎందుకు ? అంటే ఇంట్లో భార్య ఎందుకు అన్నట్లే వుంటుంది. స్త్రీలు జనాభాలో వందకు ఏబదిమందిగా వుంటున్నప్పుడు వారికికూడ అన్ని విషయాలలోను అనుభవం యివ్వాలి. వారుకూడ పాటలు, పద్యాలు ఉత్సాహంతో ఉల్లాసంగా ఉండే టట్లు చక్కని నూతనమైన పద్ధతిని ప్రవేశపెట్టాలి వారిచేత చక్కని పని చేయించాలి విద్య నేర్చుకొన్నారు, ఇంగ్లీషు చదివారు, ఫేస్ పౌడరు వేసు కొంటారు అని ఆంధ్రపత్రిక వ్రాసిందంటే అది ఒకారకం లోపమైన అంధపత్రిక అవుతుంది ఒక్కొక్కప్పుడు. మంచి వయస్సులోవున్న స్త్రీలను కొంతమందిని విద్యావంతులనుచేసి మంచి తర్ఫీదు యిచ్చి మంచి కార్యక్రమాలు చేయించ వలసియున్నది. శిక్షణశాలలు అవసరం స్త్రీలకు ప్రత్యేక శిక్షణశాలలు ఏర్పరచి అయినా ఏమేమి పనులుచేస్తే గ్రామాలు అభివద్ధి అవుతాయో ఆలో చించి, ఆవిధంగా చెయవలసి యున్నది నేను కొన్నిచోట్ల ప్రయత్నంచేసి చూపించాను. అనేకమంది మన ధర్మంలోను, మన మతములోను, మన నీతి యందు నమ్మకం లేనివారు కొంతమంది స్త్రీలు - క్రిస్టియన్సు - వస్తుంటారు. అందువల్ల మనం ముందుకు పోవడానికి వీలులేకుండ వున్నది ఈ విషయం అనేకమందికి తెలుసును. మీటింగుకు ఆడవారిని రమ్మంటే రారు. పసుపు కుంకానికి రమ్మంటే వస్తారు ఇది భార్యలమీద భర్తల పెద్దరికం పసుపు కుంకానికిపోయి వస్తానంటే అతను వెళ్ళిరమ్మంటాడు. మీటింగుకు వెడతా నంటే నువ్వూ మీటింగుకుపోతే దేశం నాశనం అయినట్లే. నువ్వూపోయి, నేనూ పోతే ఎట్లా అంటారు. పసుపు కుంకుమకు వెళ్ళవద్దంటే తన ప్రాణం ఎక్కడ పోతుందోనని జాగ్రతగాపోయి చెప్పినదంతా విని రా అంటాడు. కనుక ఆర్షపద్ధతి నములులో పెట్టి స్త్రీలోకంలో ఉత్సాహాన్ని కల్పించి గ్రామాభ్యుదయానికి ప్రయత్నం చేయాలి నేను చేసినచోట చక్కగా జరిగింది స్త్రీలు అత్యంత అభివృద్ధి చెంది అభివృద్ధికి కృషి చేయాలి కనుక వారందరికీ సరైన శిక్షణ యివ్వాలి. ఈ దేశాన్ని పవిత్రవంతంగా, నీతిగా, నిష్ఠగా నియ మంగా నడపాలి. ఇందుకుగాను ప్రజాస్వామ్యం సదా అభివృద్ధి కావాలి కనుక డబ్బు ఖర్చుచేసి అయినాసరే శిక్షణశాలలు పెట్టి వ్యవహారం చేయడం అవసర మని చెబుతూ నేను విరమిస్తున్నాను

*శ్రీ ఎన్. వెంకయ్య : అధ్యక్షా, సమాజవికాస కేంద్రాలు ఎట్లా పని చేస్తున్నాయో చాలమంది చెప్పారు. అయితే యిప్పుడు సవరణ కావలసిన విషయా లేవి అనే దానిమీద ఎక్కువగా దృష్టిపెట్టుకొని నేను కొన్ని సూచనలు చేస్తున్నాను. ఇప్పుడున్న చట్టంవల్ల చాల యిబ్బందులు కలుగుతున్నాయి

ఉద్యోగులకోసం ఎక్కువగా దుబారా అవుతున్న దనేది స్పష్టమవుతున్నది. Normal stage లోకి వచ్చిన బ్లాకుల ఆదాయం చాల తక్కువ. అలాంటప్పుడు యింత సిబ్బంది ఉండవలసిన అవసరం ఉండదు. సిబ్బంది లేకుండా పనిచేయడం కూడ కష్టమే అవుతుంది. పూర్వం తాలూకాబోర్డుల విషయంలోకూడ అనేక రకాలైన అభిప్రాయాలొచ్చాయి. దుబారా అనుకొన్నారు. పరిపాలన సౌష్ఠవంగా ఉండదు అనుకొన్నారు, ఆఖరికి వాటిని రద్దుచేయడం జరిగింది ఇప్పుడు అలాంటిస్థితి రాకూడదని నా అభిప్రాయం. ఇప్పుడు మనకు స్థానిక విషయాలలో అత్యంత నిపుణులైన మంత్రిగా రున్నారు సమర్థులైన పరిపాలకులు, అధికారులు డిపార్టుమెంటులలో ఉన్నారు వీరందరి అభిప్రాయాలూ ఒక తీరుకు వచ్చి సవరణలు జరిగి యిది శాశ్వతంగా నిలబడేటట్లు చూడడం చాల అవసరం వికేంద్రీకరణ అంటే జనసామాన్యం తమను గురించిన వ్యవహారాలు తమ కళ్ళఎదుటనే నిర్వహించుకోవడం దీనికి అవకాశాలు రావాలని, చాల అవసరమని అందరూ అంగీకరిస్తున్నారు. ఇది గాంధీగారి సిద్ధాంతాలలో ప్రధానమైనది. నేనిప్పుడు గాంధీగారి సిద్ధాంతాల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఇప్పుడు పాలనలో వున్న ప్రభుత్వపార్టీకి ముఖ్యమైన అధినేత అయిన నెహ్రూగారు గాంధీజమును ఆవడిలో పూడ్చిపెట్టి సోషలిజం తమ ధ్యేయంగా ప్రకటించారు అటువంటప్పుడు సోషలిస్టు సమాజానికి అనుగుణంగా చూచుకోడం, ఆలోచించుకోవడం అవసరం అది సహజమే అయితే కేంద్ర ప్రభుత్వంలోని అధికారులు, రాష్ట్రప్రభుత్వంలోని అధికారులు వారి వారి దృష్టితోనే నడిపించాలనే ప్రయత్నంలో ఉండడం సౌష్ఠవంగా నడవడానికి కారణాలు కాజాలవని మనవిచేస్తున్నాను. ఇప్పుడున్న అధికారాలు వీలయినంత వరకు యింకా పెంచడానికి ప్రయత్నం చేయాలి తనిఖీ అధికారం మాత్రం ప్రభుత్వం ఉంచుకోవచ్చు. తప్పులు చేస్తున్నవారిని, శాసనంప్రకారం వ్యవహరించని వారిని చురుకుగా చర్యలు తీసుకొని శిక్షించినట్లయితే అవి న్యాయమైనపుడు సమర్థించడానికి అందరూ సిద్ధంగా ఉంటారు. తప్పులు చేసిన వారిని శిక్షించినట్లయితే మిగతావారు తప్పులు చేయకుండా వుండడానికి వీలవుతుంది. సమితులలోని వాళ్ళు, పరిషత్తులలోని వాళ్ళు తప్పులుచేస్తే వారిని శిక్షించడంలో వెంటనే చర్యలు తీసుకోటం చాల మంచిది అట్లా చేసినట్లయితే తప్పులు జరగడం తక్కువ అవుతుందని నా అభిప్రాయం.

ఇపుడు బ్లాకులలో చేసే వ్యయాన్ని చాలా భాగం ఉద్యోగుల కొరకే చేయవలసి వస్తోంది. అందుచేత రెండు బ్లాకులను కలిపి ఒకే బ్లాకుగా చేసినట్లయితే కొంత కలిసివస్తుంది. 7 లక్షలు ఖర్చుచేసే సంస్థలకు ఇంత సిబ్బంది

ఉండడం దూబరా ఏమో అనిపిస్తుంది. రెండు బ్లాకులను కలిపి ఒకటిగా చేసినపుడు మూడవవంతు ఖర్చు అయినా తగ్గుతుంది ఆ విషయంలో శాసనసభలో సవరణలు తేవడానికి ఆలోచిస్తారని అనుకుంటున్నాను, గౌరవనీయ మిత్రులు సుబ్బారావుగారు సిబ్బంది విషయంలో కొన్ని సూచనలు చేశారు, సోషల్ ఆర్గనైజర్లుగా ఉన్నవారికి ఇపుడు అంతగా పనిలేదు. డైరీలను బట్టిచూస్తే ఉపయోగపడుతున్నట్లు కన్పించవచ్చును. కాదంటే ఈరోజున నెహ్రూగారికి కోపంకూడా వస్తుంది. సోషల్ ఆర్గనైజర్లను తొలగించాలని చెప్పడంకాని వారిని తీసివేయటం సంభవమైన విషయంకాదు. వారికి ఈరోజున గ్రామాలలో సమావేశం ఏర్పాటు చేయాలంటే పదిమందికూడా దొరకడంలేదు. వారు ఏ విజ్ఞానాన్నైనా ప్రజలకు ఎట్లా అందించగలరు? డైరీలనుమాత్రం జాగ్రత్తగా వ్రాసుకుని వారికి ప్రాధాన్యం ఉన్నట్లు చూపడానికి ప్రయత్నం చేస్తున్నారు రికార్డురీత్యా ప్రముఖంగానే కనబడుతుంది ఆచరణలో వారికి ఏమీ పనిలేదని అందరికి తెలిసినదే. వారిని మరొకరకంగా ఉపయోగించుకుంటే మంచిదని నేను అనుకుంటున్నాను. ప్రాథమిక పాఠశాలలు సమితి ఆధీనంలోనికి చేరాయి. వాటి ఇన్‌స్పెక్షన్‌కు వేరే అధికారులను నియమించే బదులు వారినే ఆ స్కూల్సుకు Inspecting Officers గా చేసినట్లయితే కొంత వరకైనా ఖర్చు తగ్గుతుందేమోనని మనవి చేస్తున్నాను, వారికి ఈపనిని అప్పగించినట్లయితే పరిపాలనా సౌష్ఠవం చెడుతుందేమోనని భయపడనక్కరలేదు. గ్రామాలలోని పాఠశాలల వల్లనే పిల్లలు ముందుకు రావాలంటే కష్టం, వారు ప్రయివేటు చెప్పించుకోవలసి ఉంటుంది విద్య విషయంలో కఠినంగా శాసించడానికి అవకాశాలు తక్కువ వారికి జరిమానాలు వేయడం వరకే ఎడ్యుకేషనల్ డిపార్టుమెంటుకు అధికారం ఉంది ఉన్న కాస్త మర్యాద పోగొట్టుకోవడం ఎందుకని గ్రామాలలో చూసీ చూడనట్లుగా వ్యవహారాలు చేసుకుంటూంటారు ప్రాథమిక విద్య చాలా లోపభూయిష్టంగా ఉంది. విద్యకు ప్రాధాన్యమే ఇవ్వడంలేదు. పరికరాలు మొదలైనవాటికి ఎట్టి ప్రాధాన్యత ఇవ్వకుండా ఉద్యోగ విధులకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడుతోంది విద్యా విషయంలో సోషల్ ఆర్గనైజర్లను ఉపయోగించుకున్నపుడే మనం అనుసాంఘికాభివృద్ధిని సాధించ గలుగుతామేమో! వీటన్నింటి దృష్ట్యా సోషల్ ఆర్గనైజర్లకు గ్రామాలలోని పాఠశాలల తనిఖీనికూడా అప్పగించవలెనని కోరుచున్నాను. బ్లాకు కేంద్రాలు ఇప్పుడు ఏదో ఒక మూల ఉండడం తటస్థ పడుతోంది. వాటిని బ్లాకునకు మధ్యగా ఉండేటట్లు ప్రయత్నం చేయవలెనని కోరుతున్నాను. కొరిసపాడువంటి బ్లాకులు శాసనసభ్యులకు కూడా నోటీసులు పంపడంలేదు నోటీసులు పంపడం అత్యవసరమని ప్రభుత్వంవారు వ్రాసినా

పంపడంలేదు. నోటీసులు పంపనివారి విషయంలో తప్పకుండా చర్య తీసుకోవలసి ఉంది స్థాయీసంఘ తీర్మానాలను సమితులు, పరిషత్తులు సమగ్రంగా ఆలోచించడానికి అవకాశం ఉండదు. ఆ తీర్మానాలను పరిశీలించే అవకాశం కల్పిస్తారని అలాంటి సవరణను చట్టంలో తీసుకువస్తారని ఆశిస్తున్నాను సమగ్రమైన అభ్యుదయకరమైన వికేంద్రీకరణకు వీలుగా చట్టంలో సవరణలు తీసుకురావాలని ఆశిస్తున్నాను.

*శ్రీ నంబూరి శ్రీనివాసరావు : అధ్యక్షా, మంత్రిశేఖరులు ప్రతిపాదించిన డిమాండును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఈ సందర్భంలో మంత్రిగానే కాకుండా, సామాన్య శాసనసభ్యుడిగా తమ నియోజకవర్గంలో ప్లానింగుకు సంబంధించి, పంచాయితీలకు సంబంధించి, ఇతరంగా గ్రామాభివృద్ధికి సంబంధించి వారు చేసిన కృషి నాకు స్వయంగా తెలుసు. తమ ప్రాంతానికి వివిధ పద్దుల క్రింద ధనం కావాలని వారు ఎలాంటి కోరికలనైతే కోరారో, అదేవిధంగా ఇతర శాసనసభ్యులు తమ ప్రాంతాలను గురించి కోరినపుడు ఆ కోరికలను కూడా కొంచెం ఉదారంగా చూడాలని కోరుతున్నాను. ఫైనాన్సును దృష్టిలో పెట్టుకోవద్దనికాదు, అవన్నీ దృష్టిలో పెట్టుకునే కొంచెం ఉదారంగా వ్యవహరిస్తే ఎక్కువ ప్రతిఫలాన్ని గ్రామస్థులు పొందడానికి వీలుంటుంది ఏరకమైన వికేంద్రీకరణ కానివ్వండి , గాంధీజం కానివ్వండి ; సోషలిజం కానివ్వండి , సోషలిజంలో నుంచి కమ్యూనిజంలోనికి మార్పు రానివ్వండి, నేను మొదటి నుంచి శాసనసభలోను, బైట ఒకటే మాట చెబుతున్నాను ఎప్పటిదో మనుధర్మంలోని సూత్రాల ప్రకారం మాలపల్లెలను గ్రామాల నుండి నాలుగైదు మైళ్ల దూరంలో, ఒకరి చావుకబురు మరొకరికి తెలియకుండా, గ్రామాల నిర్మాణం జరుగుతుంటే, వేలకోట్లు రూపాయిలు కాదు, కోట్ల కోట్లు రూపాయిలు తెచ్చినా, ప్రజానీకానికి ఏవిధమైన సహాయం చేయలేము హరిజన పేటలు main village కి మూడు మైళ్ల త్రికోణంలో ఉంటే, ఇక్కడ రేడియో పెడితే దాని అంతఃశాఖ అక్కడకు వెళ్లడానికి వీలు లేదు, విద్యుచ్ఛక్తి వస్తే ఆ polls అక్కడకు తీసుకువెళ్లడానికి అవకాశంలేదు, మంచినీటి సదుపాయం కలిగించడానికి లేదు; ఆఖరికి children's park వేయాలన్నా ఇబ్బందిగానే ఉంటుంది. ఇదంతా హరిజనులు కూడా మిగతా ప్రజలవంటివారే అనే భావం కలిగించేట్లా జరగడంలేదు. అది జరుగనంతకాలం హరిజనులు హరిజనులు గాను, రెడ్లు రెడ్లుగాను ఉంటారు తప్ప వికేంద్రీకరణ అన్నా, సోషలిజం అన్నా ఏమీ ప్రయోజనం ఉండదు. నా సూచన ఏమిటంటే ఎంత ఫామిలీ ప్లానింగ్ అని మనం చెప్పుకుంటున్నా ప్రచండోద్వేగంలో

సంతానం ఉత్పత్తి అవుతూనేఉంది. ఒక ఇరవై సంవత్సరాల లోపున ఎంత జనాభా పెరిగినప్పటికి ఫలానా ఈస్థలంలోనే ఇండ్లు కట్టుకోవాలని అనవచ్చును రోడ్లు వేయడానికి ఏ అయిదువేల రూపాయిలో ఇస్తే, గ్రామవిస్తీర్ణం ఏ నాలు గైదు మైళ్లో ఉంటే హరిజనవాడకు ఏమి చేయాలన్నా కష్టంగానే ఉంటుంది. పంచాయితీలను అభివృద్ధిచేసేవిషయం వచ్చినపుడు తణుకు, భీమవరం తాలూకా పంచాయితీలను, వెనుకబడిన చింతలపూడి తాలూకాలోని పంచాయితీలను ఒకే రకంగా treat చేసి, అన్ని పంచాయితీలు కూడా 50% contribution ఇవ్వాలని అంటే న్యాయంకాదు. అటువంటి ప్లాను ఏ విధంగాను సరియైన ప్లాను అనిపించు కోదు ఆర్థికంగాను, సాంఘికంగాను వెనుకబడిన ప్రాంతాలకు తగిన సహాయం అందజేసినపుడే ఆ ప్రాంతాలుకూడా ముందుకు వచ్చి మిగతా వాటి స్థాయిని చేరుకుంటాయి చింతలపూడినుంచి వయా తీగెలవంచ, నరసాపురం మీదుగా జంగారెడ్డిగూడెం పోయే 24 మైళ్ల రోడ్డు ఉన్నది. అది అంతా అరణ్యప్రాంతం, జ్వరాలు, మలేరియా, ఎన్నో రకాల సాధకబాధకాలు అక్కడ ఉన్నాయి అటువంటిచోట్ల 50% contribution ఇస్తేనే రోడ్డు అంటే ఇరవై పంచవర్ష ప్రణాళికలు జరిగినా, అక్కడివారు ఇచ్చుకునేది లేదు, వారికి రోడ్డు వచ్చేది లేదు మంత్రిగారు నోట్ చేసుకోవాలని కోరుతున్నాను. ఒక బ్లాకులో ఆసుపత్రి కావాలనే విషయం వచ్చినపుడు, డబ్బు శాంక్షన్ అయినతరువాత, డి ఎమ్ ఓ. రికమెండు చేసిన తరువాత, పరిషత్తు రికమెండు చేసిన తరువాత, గవర్న మెంటులో రికమెండేషన్ అయిన తరువాత ఎవరో ఒకరు ఆరోజు మీటింగ్ కు నేను attend కాలేదు కాబట్టి, మొత్తం తిరుగతోడాలంటే, దానిపై ఏమీ తేల్చకుండా. ఇదమిద్ధమని చెప్పకుండా ఉంటే, ఈ లోపల మార్చి వస్తోంది, డబ్బు మురిగిపోయే ప్రమాదం కలుగుతోంది నా నియోజకవర్గం ధర్మాజీ గూడెంలో ఇట్లా జరుగుతోంది. అనేకసార్లు విజ్ఞాపనలు పంపుకున్నాం. నేను మంత్రిగారికి స్వయంగా చూడవలసిందని trunk-call కూడా చేశాను. దానిని త్వరగా finalize చేయాలి ప్రజలు ఆతురతతో అన్ని అభివృద్ధి ప్రణాళికల లోను సహకరించాలనే కోరుతున్నారు కాని తమ ఆశయాలకు అనుగుణంగా సదుపాయాలు జరగడం లేదనే భావం ఉంది

మునిసిపాలిటీల వ్యవహారం చూస్తే, హరిజనులు ప్రతి మునిసిపాలిటీలో ఎక్కువే ఉన్నారు. ఇతర ప్రాంతంలో హరిజనులకు లభించే భూములకు యిస్తే సోషల్ వెల్ఫేరు డబ్బు కట్టడం లేదు. అక్కడ చాలా హెచ్చు ధర ఉంటుంది తమరంతా పట్టణాలను ఎరిగినవారే ప్రతి ఊరిలో బెజవాడ, ఏలూరు మురికి పేటలలో ఎవరూ పెద్దయిళ్ళు కట్టుకోవడం లేదు ప్రతి సంవత్సరం కాలి

పోతున్నాయి. మురుగు, దుర్గంధం, దానిని ఎట్లా వర్ణించాలో కాళిదాసుని తీసుకువస్తే ఎన్నో కావ్యాలు వ్రాయడానికి అవకాశం ఉంది. అందుచేత ఒక్క రోజున మెస్మరిజం చేసి మేడలు, డ్రెయినేజి స్కీము పెట్టమని ఎలక్ట్రిసిటీతో పట్టపగలు చేయమని చెప్పడం లేదు కనీసం మానవుడు నివసించడానికి రూల్సు ఎమెండ్‌చేసి పల్లెటూర్లు ఖర్చు చేయాలనే సోషల్ పథకాన్ని హరిజనులకు యివ్వడానికి extend చేస్తే తద్వారా కొంత డబ్బు యివ్వగలుగుతారు. మురుగునీటి పథకం కిదలకు ముఖ్యంగా మాస్టర్ ప్లాన్‌కు యిస్తున్న 20 కోట్ల రూపాయలు చిన్న స్కీముకు extend చేస్తే పేదజనానికి పేదవానికి అవకాశం కలుగుతుంది. తక్కువ డబ్బుతో ఎక్కువ మందికి ఉపయోగం చేసే మురుగు దొడ్లున్నవి. సిటీలో యూరినల్సు గాని, మురుగుదొడ్లు గాని పబ్లిక్ రోడ్ల ప్రక్కన మురికిపేటల ప్రక్కన ఎంత విషాదకరంగా, బాధాకరంగా ఉంటుందో తమకు తెలుసును. ఇటీవల బెజవాడలో పందుల్ని తీసివేశారు. కాని అక్కడ కూడా రోడ్ల ప్రక్కన ఎంతో దుర్గంధం పారుతోంది. ఏలూరు నుంచి చింతలపూడి ప్రయాణించి వెళుతుంటే మెయినురోడ్డుమీద పబ్లికు లెట్రిన్ పెట్టినారు దాని గురించి నాలుగు శాసనసభ సమావేశాలలో చెబుతూనే ఉన్నాను మునిసిపాలిటీ అంత బహిరంగ స్థలంలో open గా చేయడం ధర్మం కాదు. మురికి పేటలలో మరుగుదొడ్లు సక్రమంగా చేయాలని కోరుతున్నాను. ఉద్యోగుల విషయం చూస్తే మునిసిపాలిటీలలో, పంచాయితీ సమితులలో హరిజనులకు యిస్తున్నాం అని చెబుతున్నారు నేను సూటిప్రశ్న అడుగుతున్నాను, జిల్లా పరిషత్తులో గాని, బ్లాకులో గాని హరిజనుల విషయంలో వెనుకబడినవారికి ఉద్యోగుల శాతం చేరడం లేదు దీనిని ఎగ్జామిన్ చేయించి హరిజనాభిమానులు ఉదారులు అయిన మంత్రివర్యులు ఉన్న జి. వో ను స్ట్రిక్టుగా అమలుజరపడానికి తాఖీదులు యిప్పించాలని కోరుతున్నాను విద్య విషయంలో చూస్తే పంచాయితీ స్కూల్సు ఏర్పాటుచేసినారు కంపల్సరీ ఎడ్యుకేషను పెట్టినారు. చాల సంతోషం అది అభివృద్ధికరమైన విషయమని అభినందిస్తున్నాను కాని పదెనిమిది సంవత్సరముల వయస్సు కలిగిన హరిజన పిల్లలు పొట్టకూటికి పాలేరుతనం చేయాల్సి ఉంది దానిని మానిపించి కంపల్సరీగా చదవాలంటే భోజనం ఉండదు అందుచేత ఎక్కువ రాత్రి పాఠశాలలు ఏర్పాటుచేసి 10-12 సంవత్సరాలు వయస్సు గలవారు కూలినాలి చేసుకుని రాత్రి చదువు నేర్చుకోడానికి అవకాశం యివ్వాలి. వికేంద్రీకరణ ఏర్పాటుచేసిన తరువాత జిల్లా పరిషత్తులకు పంచాయతీ సమితులకు యిచ్చిన ధనంలో ఎంత శాతం వెనుకబడిన హరిజన ప్రాంతాలకు వెళ్ళినదో ఒక సమితి చేయించి next Assembly లోపల లెక్కలు యిప్పిస్తారని ఆశిస్తున్నాను మేధావంతులు, సింహాములు, నరసింహ

ములు పెద్దలు అనేకమంది ఉన్నారు. వారందరు ఆలోచించి దిక్కుమాలిన దీనజాతికోసం ధనాన్ని ఎట్లా వంపించాలో పంపించడానికి మరలు, అరలు ఉంటే మార్గములు సరళంచేసి సత్వరంగా పంపించే ఏర్పాటుచేయవలసినదిగా మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

*శ్రీ పి నరశింహప్పారావు (పాలకొండ) : ప్లానింగ్ మంత్రిగారు తీసుకు వచ్చిన డిమాండును పూర్తిగా బలపరుస్తూ కొన్ని సూచనలు మనవిచేయవలసి ఉంది. వికేంద్రీకరణ అన్న పద్ధతిద్వారా మొదటినుంచికూడా రామరాజ్యం స్థాపించాలని కాంగ్రెసు ఉద్దేశ్యము. అది చాల మంచిది దానిగురించి నేను ఎక్కువగా చెప్పదలచుకోలేదు. కాని మంత్రిగారు తొందరపడి ఒకేమారు అజీర్తి అయిపోయినట్లు వినాయకునికి పెట్టినట్లు పెట్టేస్తున్నారు అని మనవి చేస్తున్నాను. అన్ని పవర్సు ఒకేమారు ఇచ్చేద్దామని చూస్తున్నారు ఇవ్వవద్దని చెప్పడంలేదు క్రమంగా ఆలోచించి యివ్వండి. అన్నీ ఒకేమారు యిచ్చేస్తే వినాయకుని కడుపు పగిలినట్లే అవుతుంది ఇదివరకు బ్రిటిషు గవర్నమెంటు టైములో మేజిస్ట్రేటుకు మొదట III క్లాసు పట్టాయిచ్చి ఆరుమాసాలు ఎట్లా వాటిని వినియోగిస్తారో చూచి, తరువాత సబ్‌మాజిస్ట్రేటు పవర్సు, తరువాత కలెక్టరు పవర్సు ఇస్తారు. ఆ విధముగా క్రమంగా ఇవ్వాలి. కోడి పందెగాళ్ళను తీసుకువచ్చినట్లు తెచ్చిపెట్టారు పంచాయతీ ఎలక్షను పెట్టి మీలో ఎవరు మెజారిటీ వస్తారో రండి అన్నారు పలుకుబడివున్నా లేకపోయినా ఏదో ఒక పార్టీ పేరుమీద అటువంటివారిని తీసుకువచ్చి పదవిలో పెట్టారు ఇరిగేషను ఇచ్చేస్తామంటున్నారు, ఎడ్యుకేషను ఇచ్చేస్తామంటున్నారు, అగ్రికల్చరు ఇచ్చేస్తామంటున్నారు. ఉన్నవన్నీ ఇచ్చేస్తే కడుపు ఏమవుతుందో చూసుకోవలసి ఉందని మనవి చేస్తున్నాను ఇవ్వవద్దని చెప్పడంలేదు. ఇదివరకు 1932 లగాయతు మేము డిస్ట్రిక్టు బోర్డులో ఉన్నాం. ఇక్కడ అసెంబ్లీ ఎట్లావుందో అట్లా హెచ్చుగా చేస్తూవుండేవారం ఆ రోజులలో డిస్ట్రిక్టు బోర్డు రోడ్సు తాలూకా బోర్డు రోడ్లు ఫస్టుక్లాసుగా మెయిన్‌టేన్ చేసేవారు. ఇప్పుడు ఆప్రకారం కనిపించడంలేదు. వేరుచేశారు, సర్కిల్‌బోర్డ్సు ఉండేవి అవి తీసివేసి తాలూకా బోర్డ్సుపెట్టారు. ఫిర్కాకు రెండు సమితులు పెట్టారు. జనాభా 60 వేలు, నలభై వేలు, లక్ష జనాభాకి ఒక్కొక్క సమితి పెట్టారు. ఈమధ్య కొన్ని రాష్ట్రాలు చూశాము అక్కడ పూర్తిగా ఇవ్వడంలేదు. మన పద్ధతికి అక్కడి పద్ధతికి చాలా తేడావుంది. మంత్రిగారు వెళ్ళి చూడాలని మనవి చేస్తున్నాను. మంత్రి గారి ఉద్దేశము మంచిదే. తప్పకుండా ప్రజలకు హక్కు ఇవ్వాలి. ఎంతకాలంలో ఇవ్వాలి? ఒకేమారు కాదు. ప్రతిశ్లాకులోను ఎంతోమంది ఆఫీసర్లున్నారు.

జిల్లా హెడ్ క్వార్టర్సులో నెంబరు వన్, టూ, త్రీ, ఫోర్, ఫైవ్, సిక్స్—ఆరు కమిటీ లున్నాయి. ఖల్ ఆఫీసర్సు డిస్ట్రిక్టుకి రావాలి. ఎంత ఎక్స్పెండిచర్ అవుతుందో చూడండి ప్రతీ మన్త్ మీటింగు పెట్టకుండా రెండు మాసాలకు పెట్టండి ఎక్స్పెండిచర్ తగ్గుతుంది ఇదివరకు డిస్ట్రిక్టు బోర్డు మీటింగులు ఉండేవికాదా ఇంతకంటే హెచ్చుఫండ్సు ఖర్చుపెట్టేవాళ్ళం కామా. ఆమోస్తరుగా చేయాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను మెటర్నిటీ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్ సెంటర్స్ పెడుతున్నారు అవసరంచూసి ఎంత పాపులేషన్ విలేజిలో ఉందని చూడకుండా కోడి పందాలను విడిచినట్లు చేస్తున్నారు కోడి పందెగాళ్ళలాగ ప్రసిడెంట్లు యేమిచేస్తున్నారంటే—ఎవరు ముందు డబ్బుయిస్తే వారికి పెడతాం అంటున్నారు.

ఇది కోడిపందెంకాదు జిల్లాపరిషత్తు, జిల్లా పరిపాలన పందెముల మాదిరి ఇక్కడ పెట్టవద్దు. పార్టీ ఆధారముతో వచ్చినవారము మనమంతా ఒకపార్టీ గెలుస్తుంది ఒకపార్టీ ఓడిపోతుంది ఏది పెద్దచోటు, ఏది పెద్దసెంటరు జిల్లా Headquarters కు ఎంతదూరముగా వుంది అని చూడాలి ఇక transfers వున్నవి. ఏ time లో transfers చేయాలి. వారిపిల్లలు చదువుకొంటూ వుంటారు. ఒక teacher వచ్చి నాతో మాట్లాడాడనిచెప్పి సంవత్సరం మధ్యలో transfer చేస్తే ఎలా ? అలా transfers చేయడం మంచిదికాదు High Schools ను సమితులకు అప్పచెప్పండి పరిషత్తులచేతులలో ఎందుకు ? సమితి మేనేజిమెంటు చేస్తుందికదా ! ప్రభుత్వమువారు ఇచ్చే grant సమితివారికి ఇవ్వండి. ఇక manures విషయము వుంది. ఇప్పుడు ఈ పంపకంపద్ధతి పరిషత్తులకు ఇచ్చారు. వారికి ప్రభుత్వము పూర్తిగా ఎరువులను సరఫరాచేయడము లేదు. పరిషత్తులకు కొంతవరకే ఇస్తున్నారు. పరిషత్తువారు వారి మనుష్యులకే ఇచ్చుకొంటున్నారు కోటాలేదని అంటున్నారు. పరిషత్తులకు పూర్తిగా ఇస్తే కదా ప్రజలకు సరఫరా చేయడానికి ! ఈ ఎరువుల పంపకము పరిషత్తులకు ఎందుకు ఇవ్వడం ? ఈ కోమటి దుకాణాలవారికి తెచ్చిపెట్టడం, వీరు చేతకాని వారని అనిపించుకొనడం ఎందుకు ? దీనివల్ల రైతులు గోలపెట్టడం మంచిది కాదు. పాలకొండ వాటర్ వర్క్సు వుంది. ఆ tank ను శ్రీ సంజీవరెడ్డిగారు, శ్రీ సంజీవయ్యగారు చూశారు ఈ నీరు మనుష్యులే త్రాగుతున్నారా ఏమిటని శ్రీ సంజీవయ్యగారు అడిగారు. దీనికి డబ్బు sanction చేస్తున్నామని చెప్పారు. పాలకొండలో 20 వేల జనాభావుంది. ఫైనాన్సు మినిష్టరుగారు కూడ అక్కడకువచ్చి ఏ పంచాయితీకి డబ్బు sanction చేయలేదు. మీ పాలకొండకు ఇస్తున్నామని వారుకూడ చెప్పారు. ఈ సంవత్సరం పని ప్రారంభించి నీటిని ప్రజలకు సప్లై చేయాలని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ యం. సత్యనారాయణరాజు (చీపురుపల్లి-రిజర్వుడ్) అధ్యక్షా, జిల్లా పరిషత్తు, పంచాయితీసమితుల మీద వచ్చిన డిమాండును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను వికేంద్రీకరణ విషయములో మనం చెప్పుకోవలసినది చాలావుంది. వికేంద్రీకరణ అంటే ప్రజలమీద బాధ్యతను అప్పచెప్పడం అన్నమాట. ప్రజలకు powers ఎందుకు ఇస్తున్నారని కొంతమంది విమర్శ చేయడం చూస్తూంటే ఆశ్చర్యం కలుగుతోంది. ప్రజారాజ్యం రామరాజ్యం కావాలని గాంధీగారు ఆశించారు ప్రజలకు పరిపాలన అప్పగించినపుడు ఆ కార్యక్రమాన్ని మనం సక్రమంగా నెరవేర్చకపోతే మనం జీవించిన ఫలితం ఏమీ లేదని నాకు అనిపిస్తోంది ప్రభుత్వం ఈ విషయములో చాల ఉదారముగా నడుస్తున్నందుకు అభినందిస్తున్నాను. ప్రజలు పాల్గొనడానికి వీలుగా ఉత్సవాలు, వర్గాలు ఏర్పాటు చేస్తున్నారు. అదికూడ మంచిదే దీనిమూలంగా ప్రజలు తమకు తెలియని విషయాలు తెలుసుకొని ముందుకు రావడానికి, దానివల్ల contribution అధికముగా రావడానికి వీలు వుంటుంది ప్రజలసహకారం ఎక్కువ అవుతుంది కాని, దిగజారదు ఒకటి, రెండు పంచాయితీలలో no confidence motions వచ్చినవని అన్నారు. అవి రావడం మంచిదే అలా వచ్చినపుడు ప్రజలు నమ్మదగని మనిషిని తీసి వేయవచ్చు. ఒక సమితిని supersede చేశారని ఇందులో వుంది. అటువంటి సంఘటనలు మన ప్రజాస్వామ్యానికి ఒక గొడ్డలిపెట్టు లాంటివి. అక్కడి ప్రజలయొక్క పనులను మీ ద్వారా ఖండిస్తున్నాను. ప్రజలకు ప్రభుత్వము కొంత అధికారం ఇచ్చి, డబ్బు ఇచ్చి మన పనులను మనమే చేసుకోమని చెపుతూవుంటే, దానిని ప్రజలు దుర్వినియోగం చేస్తున్నారు. అలా చేస్తే ఎప్పటికి మోక్షం వుంటుందో చెప్పడానికి వీలులేదు. అటువంటి సంఘటనను యికముందు జరగకుండ చూస్తారని ఆశిస్తున్నాను దానికి తగ్గట్లుగా ప్రభుత్వము కొన్ని పొరపాట్లు చేస్తున్నది Blocks ను ఏర్పాటుచేయడంలో జిల్లాపరిషత్తుల, సమితులయొక్క majority opinion కు ఇస్తే సక్రమంగా వుండేది. అలా ఇవ్వకుండా కొంతమంది వ్యక్తుల అభిమానం సంపాదించడానికి కొన్ని విషయాలలో జోక్యము కల్పించుకొంటున్నారు. శ్రీకాకుళం జిల్లాలో జిల్లాపరిషత్తు ప్లానింగుకమిటీవారు pass చేసిన ఒక పంచాయితీసమితి form అయింది కాసిబుగ్గ బ్లాకు open చేయకుండానే అక్కడి జిల్లాపరిషత్తువారికి తెలియకుండానే కొత్తూరు-నందిగామ బ్లాకును open చేయమని ఆదేశించడం చాల విచారకరమైన విషయము. అట్లా చేయడం వల్ల ప్రభుత్వానికి ప్రయోజనం లేదు. 1963 నాటికి అన్ని బ్లాకులు open అయిపోతాయి. ఈమాత్రందానికి ఏవో సంకుచిత భావాలను దృష్టిలో పెట్టుకొని, కొన్నిటికి ప్రాతినిధ్యం ఇవ్వడం మంచిదికాదు ఇకముందయినా ఇటువంటివి

కట్టిపెడతారని ఆశిస్తున్నాను. ఈ blocks ను open చేసేటప్పుడు జిల్లా ఏరియాను అంతా సమ విభజన చేసి నాలుగు ప్రక్కలకు ఉపయోగించేటట్లు open చేసినట్లయితే అక్కడున్న ప్రజలలో ఎక్కువ ఉత్సాహం కలుగచేయ డానికి, ప్రజలు ఎక్కువ సహాకరించడానికి వీలుగా వుంటుంది.

అలా కాకుండా ఒకప్రక్క ఓపెన్ చేయటం, రెండోప్రక్క నెగ్‌లెక్టు చేయటం చాలా విచారకరం. ఎప్పటికైనా ఇది చేయకతప్పదు. ఇప్పుడు నెగ్‌లెక్టు చేస్తే కొంతకాలం పిదప మరికొంత బర్‌డెన్ అవుతుంది. అప్పుడు మరికొంత అధికంగా గ్రాంటు ఇవ్వవలసి వుంటుంది. ప్రత్యేకమైనశ్రద్ధ తీసుకో వలసి వుంటుంది అందువల్ల జిల్లాలోని నాలుగు భాగాలను సమానంగా ఓపెన్ చేయాలి. పరిపాలన వికేంద్రీకరణ వచ్చింది కాబట్టి వాటిని జిల్లాపరిషత్తులకే వదలటం మంచిది. ప్రభుత్వం దానిలో జోక్యం కల్పించుకొని ఫలానా ఫలానా బ్లాకులు ఓపెన్ చేయండి అని ఆదేశించటం మంచిపని కాదు. అది జిల్లాపరిషత్తుల మీద వదలిపెట్టాలని కోరుతున్నాను. సమితులకు, నాన్-సమితులకు ఫండ్స్ ఇవ్వటంలో ప్రభుత్వం సరిగా వ్యవహరించటం లేదని చెబుతున్నాను. ఇంచు మించు రెండూబై మూడు ఏరియా బ్లాకులో కవర్ అయినది ఒకటీబై మూడు ఏరియా నాన్ బ్లాకులో కవర్ అయినది. ఫండ్స్ ఎలాట్‌మెంట్ విషయంలో 80 న.పై.ల గ్రాంటు సమితి ఏరియాలకు ఇచ్చినదానికి, నాన్‌బ్లాక్ ఏరియాలకు ఇచ్చిన దానికి చాల వ్యత్యాసం కన్పిస్తున్నది. ఒక కోటీ పంతొమ్మిది లక్షలు బ్లాకు ఏరియాకు ఇస్తే 21 లక్షలు మాత్రమే నాన్ బ్లాకు ఏరియాకు అనగా బ్లాకు ఓపెన్ చేయని వాటికి ఇవ్వటంవల్ల నాన్‌బ్లాక్ ఏరియాలకు అన్యాయం జరుగుతున్నది. బ్లాకు ఓపెన్ అయ్యేవరకూ దాని అభివృద్ధిని చూడవలసిన బాధ్యత జిల్లాపరిషత్తులమీద వుంటుంది కాబట్టి ఆ విషయం జిల్లాపరిషత్ వారిపై వదిలి రెండింటికి సమానంగా ఇస్తే సమానంగా పనిచేయటానికి వీలుంటుంది.

శ్రీ పి. రంగారెడ్డి . పాపులేషన్ బేసిస్‌మీద ఇస్తారు.

శ్రీ యమ్. సత్యనారాయణరాజు . 16,000 నుండి 17,000 వరకు పాపు లేషన్ వున్నప్పటికి రెండూ బై మూడు ఏరియా బ్లాకులో కవర్ అవుతుంది. ఒకటీ బై మూడోవంతు కవర్ కాదు. అంటే ఎలా పంచినా అదే ప్రపోర్షన్‌లో వుండవచ్చునను కొంటున్నాను.

టెంపొరరీ ఛైర్‌మన్ · సాధారణంగా వుండకపోవచ్చు.

శ్రీ యమ్. సత్యనారాయణరాజు : వుంటే లక్షో, రెండు లక్షలో తేడా వుంటుంది కాని కోట్ల తేడా వుండదని నా ఉద్దేశం.

సోషల్ వెల్ ఫేర్ గురించి హరిజన సోదరులు భయపడుతున్నారు. జిల్లా పరిషత్తులకు ఇస్తే ఏమి ప్రమాదము వస్తుందో ? ఇంకో డిపార్టుమెంటుకు ఇచ్చినట్లయితే బాగుంటుందని వారు కోరుతున్నారు. వారావిధంగా భయపడటానికి తగిన కారణమేమిటో నాకు అర్థంకావటంలేదు. ప్రక్కనే కలెక్టరు వుంటారు. వారు ఎక్స్ అఫిషియో మెంబరు. ప్రతి స్టాండింగ్ కమిటీకి చైర్ మన్. అన్యాయం, అక్రమం చేస్తుంటే వారికి రిపోర్టుచేయవచ్చు. వీరికొరకు ప్రత్యేకంగా ఆరవ స్టాండింగ్ కమిటీని ఏర్పాటుచేస్తామని చెప్పారు తమకేఅన్యాయం జరిగినా దగ్గరగావుండే కలెక్టరుకు చెప్పుకోవచ్చు కలెక్టరు నిర్లక్ష్యంచేసినప్పుడు ప్రభుత్వం జోక్యం కల్గించుకొనే అధికారం ఎలాగూ వుంది. అందువల్ల సోషల్ వెల్ ఫేర్ ను జిల్లాపరిషత్తులకు ఇవ్వకపోవటం వారికే నష్టమని నేను అనుకొంటున్నాను ప్రతిదీ కాపిటల్ నుండే డైరెక్షన్స్ వెళ్లాలంటే చాలా ఆలస్యం అవుతుంది కనుక వారు భయపడటానికి తగిన ఆస్కారంలేదని అనుకొంటున్నాను. హరిజనసభ్యులు పునరాలోచించి, తమ అభిప్రాయాన్ని మార్చుకొంటారని ఆశిస్తున్నాను. మైనర్ ఇర్రిగేషన్ జిల్లాపరిషత్తులకు అప్పగించటం చాలా సంతోషం రెవిన్యూ డిపార్టుమెంటు క్రింద వుండటంవల్ల జాప్యం కావటం కొన్ని కొన్ని పనులు చేయకపోవటం వల్ల జిల్లా పరిషత్తులకు ఇవ్వటం సంతోషం. స్టాఫ్ విషయంలో మంత్రిగారు ఒక ప్రశ్నకు సమాధానం చెబుతో ఇద్దరు ఎసిస్టెంటు ఇంజనీర్లను, ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును జిల్లా పరిషత్తుకు ఇచ్చామని అన్నారు. ఆ స్టాఫ్ చాలదు. లోకల్ డెవలప్ మెంటు వర్క్సుకు స్టాఫ్ లేనందువల్ల జాప్యం అవుతున్నది. 4, 5 మాసాల క్రింద ప్రారంభమైన పనులు ఇంతవరకూ పూర్తికాలేదు. మేజర్ వర్క్సును పి డబ్ల్యు డి కి ఇచ్చి, మైనర్ ఇర్రిగేషన్, కమ్యూనికేషన్సు, విలేజి రోడ్స్, పంచాయతీలకు ఇస్తే ఒక ప్లాన్ ప్రకారం సక్రమంగా పనులు జరగటానికి వీలుంటుంది. ప్రతి బ్లాకుకు ఒక అసిస్టెంట్ ఇంజనీరును వేయటం సాధ్యంకాదు. తాలూకాలో రెండు, మూడు బ్లాకులు వుంటాయి తాలూకాకొక అసిస్టెంట్ ఇంజనీరును వేసేయాలి బ్లాకుకొక సూపర్వైజర్, ఒక ఓవర్సీరు వుంటున్నారు తాలూకాకొక అసిస్టెంటు ఇంజనీరునువేసి అతని ద్వారా మైనర్ ఇర్రిగేషన్, కమ్యూనికేషన్సు, ఎలిమెంటరీ స్కూల్సు, మిడిల్ స్కూల్సు ఈ విషయాలన్నీ చేయించాలి. మునిసిపాలిటీలో శానిటేషన్ అధ్వాన్నంగా వుంది. మా కాన్ స్టిట్యుయన్సీ చీపురుపల్లికి మూడు సంవత్సరముల క్రిందట అప్పుడు లేబర్ మినిస్టరుగా ఉన్న ఇప్పటి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు వచ్చి విజయనగరం మునిసిపాలిటి డబ్బు అడిగిన వెంటనే ఇస్తామని చెప్పారు. ఇప్పటికి మూడు సంవత్సరములు దాటినా ఆ లోన్ ఇంతవరకూ ఇవ్వలేదు. మునిసిపాలిటీ యొక్క

పరిస్థితి దిగజారి పోతున్నది ఆ లోన్ గ్రాంటుచేస్తే తప్ప మునిసిపాలిటి బాగు పడదు కనుక దానిని వెంటనే గ్రాంటు చేయాలని కోరుతూ ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను

శ్రీమతి ఎ. కమలాదేవి(ఆలేరు) : అధ్యక్షా, వికేంద్రీకరణకు సంబంధించిన బిల్లు వచ్చినప్పుడు అది బాగానే వుంటుంది. దానిని అమలు పెట్టటానికి అన్ని పార్టీలు సహాకరించాలని అందరమూ అనుకొన్నాము. దానిని అమలు పెడు తున్నప్పుడు కల్గుతున్న కష్టనష్టాలు, మన గ్రామపరిస్థితులు ఎలా వున్నవి పరిశీ లించు కోవాలి. జిల్లాపరిషత్తులు, పంచాయితి సమితులు రాకముందు గ్రామా లలో ఏ గందరగోళములు లేకుండా పనులు సాఫీగా జరుగుతూ వుండేవి. జిల్లా పరిషత్తులు, పంచాయితీ సమితులు వచ్చిన తరువాత, ఎన్నికల పద్ధతి వచ్చిన తరువాత సమితి ప్రెసిడెంటును ఎన్నుకోవలసి వచ్చినప్పుడు గ్రామాలలో గ్రూపులు ఏర్పడి ఆ దృష్ట్యా కొన్నిగ్రామాలను ప్రెసిడెంట్సు చక్కగా చూడక పోవటం జరుగుతున్నది. ఎన్నికలనగానే ఏదోవిధంగా గూడుపురానిచేసి ఒక గ్రూపును కలుపుకొని ఎన్నికకావటం, ఎన్నికైన తరువాత తనకు వ్యతిరేక మైన గ్రూపుగల గ్రామాలపై శ్రద్ధ చూపకపోవటము జరుగుతున్నది. వికేంద్రీ కరణ ఎంతబాగా జరగాలని మనం అనుకొన్నా గ్రామాలలో లంచాలు ఇచ్చి సభ్యులను లోబరచుకొని, డబ్బుద్వారా ఓటు సంపాదించుకొని ప్రెసిడెంట్లుగా ఎన్నిక అవుతున్నారు. ఇప్పటికైనా మంత్రిగారు ఆలోచించి కనీసం సమితి లెవెల్ వరకైనా డైరెక్ట్ ఎన్నికలు పెట్టడం చాలా అవసరం. అలా చేసి నప్పుడే గ్రామాలలో వికేంద్రీకరణ అనేది గ్రామాలలో అమలు జరుగగలదు అలా చేయకపోతే గ్రామాలలో ఏ ఒక్క పని జరిపించలేకపోయిన వారము అవుతాము

ఒక ఉదాహరణ తరువాత ఇస్తాను. ఈ బ్లాకులు ఏర్పాటుచేసుకోవడ ములో ఇప్పటివరకు మనకు 282 బ్లాకులు ఏర్పాటు అయినవి. 17,887 గ్రామాలను అవి cover చేస్తున్నవి. వీటిపైన ఇంతవరకు 13 కోట్ల 80 లక్షలు ఖర్చుచేశాము. ఇందులో 3 కోట్ల 73 లక్షల దాకా ఈ ఏర్పాట్లపైననే ఖర్చు చేయడము జరిగింది. ఈ 13 కోట్ల చిల్లరకు గాను 4 కోట్ల 43 లక్షలు మాత్రమే గ్రామాలలో రైతులకు అప్పుల ద్వారా చెల్లిస్తున్నాము. మనది వ్యవసాయక దేశమని అందరికీ తెలుసు. రైతులు వ్యవసాయముద్వారా అభివృద్ధికి రావాలి అంటే, వారికోసము development కార్యక్రమాలను వికేంద్రీకరణ చేయ డము చాలా అవసరము. అందుకోసము 32% మాత్రమే అప్పుల రూపములో ఇచ్చాము. అది వ్యవసాయ అప్పే కాదు. ఇంకా ఎన్నో రకముల అప్పులు

ఇస్తున్నాము ఇంత స్వల్పముగ ఖర్చుచేస్తే మనము రైతులను పైస్థాయిల లోకి తీసుకొని పోలేము ఖర్చు చేసేటప్పుడు కూడ రైతులకు, వ్యవసాయ దార్లకు ఈ అప్పులుకూడ ఉపయోగించే విధముగ ఖర్చుచేయాలి ఈనాడు జిల్లాపరిషత్తులకు కొన్ని అధికారములు ఇచ్చారు, నిజమే. Teachers ను appoint చేయడానికి, transfers చేయడానికి వారికి అధికారము ఉన్నది జిల్లాపరిషత్తులకు funds అప్పజెప్పుతున్నాము. ఆ సొమ్ము ఫలానా ఫలానా ఖర్చు చేయడానికి ఇస్తున్నామని పైనుంచి ఆర్డరు ఇస్తున్నాము. ఇదిగాక వేరే equalization fund అని, ఇతర funds వారి చేతులలో ఉంటున్నవి. Itemwise గా వారు ఆయా ఖర్చులు చేయవలసినరీతిగా fix చేసి ఆ funds ను అప్పచెప్పు తున్నాము అదే items క్రింద ఖర్చుచేయవలసిందే కాని, వాటిని దాటి ఖర్చుచేసే అధికారము వారికి ఇవ్వలేదు. ఆ విధముగ కాకుండా మొత్తము సొమ్ము అక్కడ జిల్లాలో ఉన్న పరిస్థితులను బట్టి, స్థానిక పరిస్థితులనుబట్టి ఖర్చు చేయటానికి మనకి freedom ఉండాలి జిల్లాలలో బావులు అవసరము స్కూలు బిల్డింగులు అవసరము. రోడ్లు అవసరము ఇతర అభివృద్ధి కార్యక్రమములు చేయవలసిన అవసరము ఉంటున్నది ఫలానా ఫలానా కార్యక్రమాల క్రింద ఇంతేసొమ్ము ఖర్చుచేయమని చెప్పేబదులు వారికి ఇష్టమువచ్చిన రీతిగా ఆయా స్థానిక అవసరాల కనుగుణ్యముగ ఖర్చుచేయటానికి అధికారము ఇస్తే మంచిది. వారు ఏ ఏ item కు ఎక్కువగ ఖర్చుచేయాలనో ఏ ఏ items కు తక్కువ ఖర్చు చేయాలనో, అది వారే చూచుకోటానికి వీలుగా అధికారము ఇవ్వడము అవసరము ప్రస్తుత అధికారమును బట్టి జిల్లాపరిషత్తు ప్రెసిడెంటు కూడ వేరే items క్రింద ఖర్చుచేసే అవకాశము లేదు ఇది చాలా ముఖ్యమైన సూచన గనుక మంత్రిగారు దీనినిగురించి ఆలోచిస్తారని ఆశిస్తున్నాను. ఆవిధముగ ఏర్పాటుచేసిననాడే, జిల్లాలలో కార్యక్రమాలు సక్రమంగా నెరవేరగలవు. సంవత్సరాంతములోగా ఇంకా ఏవైనా కార్యక్రమాలు మిగిలిపోయేటట్ల యితే, అవి మరు సంవత్సరానికి చేసుకునేటట్లుగా వీలుకలుగజేయాలి మంత్రి గారు ఈ సూచన అంగీకరిస్తారను కుంటాను తరువాత Subsidy wells విష యము ఉన్నది. జిల్లాపరిషత్తులలోను, బ్లాకు సమితులలోను బావులకు subsidy ఇవ్వమని ఎన్నో దరఖాస్తులు వస్తున్నవి. సబ్సిడీక్రింద ఇచ్చే రు. 750 లు ప్రభు త్వము తిరిగి వాపసు కోరడములేదు. మరొక రు. 750 లు దరఖాస్తుదారు ఖర్చుచేసి బావి త్రవ్వించుకుని వ్యవసాయ పంటలు పండించాలని ఉత్తరువు వ్యవసాయము అభివృద్ధిచేయమనిగదా. ఈ subsidy ఇచ్చేది కొత్తభూము లను సాగులోనికికూడ తేవటానికి ఈ ఉద్దేశ్యమునకు భిన్నముగ జరుగుతున్నది ఈ దరఖాస్తులు ముఖ్యంగా పేదవారినుంచి వస్తేనే, అవి మంజూరు చేయడము

అవసరము. వంద ఎకరాలు, రెండువందలు, మూడువందలు ఎకరాలు గల వారు, బావులు తమ స్వంతముగ త్రవ్వించుకునే శక్తి కలవారుకూడ apply చేస్తున్నారు అసలు ఈ subsidy ఇచ్చేది ఎవరికోసము ? స్వంతము ఖర్చుచేసి బావులు త్రవ్వించుకోలేని వారికే ఈ subsidy ఇవ్వాలి అలాంటివారికి అంద డములేదు ధనవంతులు, ఎక్కువగ పొలమువున్నవారు భూములు భార్యపేరనో, తల్లిపేరనో, కూతురు పేరిటనో పెట్టుకుని, subsidy కి apply చేస్తున్నారు. అలాంటివారికి దక్కుతున్నది Subsidies తీసుకున్న తరువాత బావులు త్రవ్వ కుండావున్న కేసులు ఎన్నో ఉన్నవి ఎన్నో ఉదాహరణలు ఇవ్వగలను సంవత్స రము క్రిందటనే రావి నారాయణరెడ్డిగారు ఈవిషయాన్నిగురించి చెబుతూ, దీని కొరకు ఒక కమిటీని వేయండి, మా బ్లాకులలో నూటికి 90 బావులు నీరులేనివి ఉన్నవి చూపిస్తానని చెబితే, అందుకు ప్రభుత్వము ఒప్పుకోలేదు. ఇదే మాదిరి పరిస్థితులు ఎన్నో బ్లాకులలో జరుగుతున్నవి. వారియొక్క ఇతర అవసరాలకు ఈ డబ్బు తీసుకుని ఉపయోగించుకోవడము జరుగుతున్నది. Subsidy కోసము application forms fill up చేయగలవారే ఎక్కువగ తీసుకొంటున్నారు పేదవారికి ఈ Subsidies అందడమే లేదు. నేను చెప్పేది ఏమిటంటే, శక్తిగల వారికి ఇచ్చేబదులు, 10 ఎకరాలుగలవారనో, 20 ఎకరాలుగల వారనో, ఏదో కొంత limit పెట్టి వారికి, అంతకు తక్కువభూమి ఉన్నవారికి ఇస్తాము. అంత కంటె ఎక్కువ భూమి ఉన్నవారికి ఇవ్వము అని ప్రభుత్వము చెబితే, అనేక మంది పేదవారికి లభ్యమయ్యే అవకాశములు కలుగజేసినట్లు అవుతుంది. ముఖ్యంగా భూమిలేని వారికే, కేవలము వ్యవసాయముమీద ఆధారపడిఉన్న వారికే ఇవ్వడము మంచిది. భూమిలేని వారికి ఎట్లా ఇస్తాము, మరల recover security ఏమిటి అని ప్రభుత్వము చెబుతున్నది. అలాంటివారికి ఇస్తే, ఏదో నాలుగైదు ఎకరాలలో సేద్యము చేసుకోగలుగుతారు ఈ విషయమై మేము పదేపదే చెప్పడము జరిగింది. కాని ప్రభుత్వము దీనిని గురించి ఏమి ఆలో చించారు ? 15 ఎకరాలుగాని, 20 ఎకరాలుగాని limit పెట్టి, అంతవరకు భూమి కలవారికి ఇవ్వండి అని అంటున్నాను. ఆ విధముగ limit పెట్టితే మాకు అభ్యంతరము లేదు. అలాంటివారికే ఈ Subsidies ఇవ్వాలి. మిగిలిన వారికి ఇవ్వకూడదు అని ఆర్డరు పంపినట్లయితే, పేద రైతులకు, కొద్ది భూమి గలవారికి ఇవి అందే అవకాశము ఉన్నది. మంత్రిగారు దీనిని గురించి ఆలో చిస్తారని అనుకుంటున్నాను — ఈ కార్యక్రమము అమలుజరిపిన తరువాతనే గ్రామాలలోని రైతులందరికీ తెలిసింది. ఈ fund ను వ్యవసాయదార్లలో ఎవరికి ముందు ఇవ్వాలి అనేది ప్రభుత్వము ఆలోచించినట్లు లేదు. బాగా డబ్బు ఖర్చు చేయగలిగిన వారికే ఇది ఎక్కువగ ఉపయోగపడుతున్నది. ఈ

విధానములో మార్పు చేయాలని అర్థిస్తున్నాను మా జిల్లాకు సంబంధించి నంతవరకు C. D. Programmes క్రింద కొన్ని funds ను ఏర్పాటుచేశారు ఈ పనులలో కొన్ని సక్రమముగ జరగడము లేదు. నాకు తెలిసినంతవరకు దీనికి ఒకే కారణము కనబడుతున్నది డిపార్టుమెంట్ల మధ్య, డిపార్టుమెంట్లకు, జిల్లా పరిషత్తులకు మధ్య co-ordination అనేది బొత్తిగా లేకపోవడమువల్లనే నని గట్టిగా చెప్పగలను. ఈ కారణము చేతనే, కార్యక్రమాలు జరగడములో ఆలస్యం కావడం, కొన్ని పారంభించకుండానే మిగిలిపోవడము, అందువల్ల allot చేసిన డబ్బు lapse కావడము జరుగుతున్నది ఉదాహరణకు Agriculture విషయం తీసుకోండి ఒక quotation చదువుతాను "The target for distribution of fertilizers has been completed only in Nakrekal Panchayat Samithi" అని ఉన్నది ఈ distribution కార్యక్రమము ముఖ్యంగా అధికార్లు చేయవలసి యున్నది. 1960 December ఆఖరుకు రైతు లందరికీ పంపకము చేసివేయాలి ఒక్క నకరికల్ బ్లాకులో తప్ప తక్కిన అన్ని బ్లాకులలోను జరగలేదు. జనవరి, ఫిబ్రవరి, మార్చి మాసములలో రైతులకు ఇవి అవసరము లేదు ఇచ్చినను వారు తీసుకోరు. Distribution ఎందువల్ల జరగలేదో కారణములు విచారించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇదేవిధముగ ఈ C. D. Programmes క్రింద Health and Rural Sanitation విషయములో ఒక quotation ఇస్తాను "The achievements in Aleru Block under this item are Nil" అని ఉన్నది. ఇదే విధముగ "Only one well was dug in Devarakonda Block against a Target of 50" అని ఉన్నది. ఈ దేవరకొండ బ్లాకు యితర అన్ని బ్లాకుల కంటే ముందు start అయినటువంటి బ్లాకు target గా పెట్టుకున్న 50 బావులలోకి ఒక్క బావిని మాత్రమే పూర్తి చేయగలిగారు దీనికల్లా ముఖ్య కారణము అధికార్ల మధ్య, డిపార్టుమెంట్ల మధ్య, జిల్లాపరిషత్తుల మధ్య co-ordination లేకపోవడమేనని చెప్పకతప్పదు. ప్రభుత్వము విచారిస్తారని నమ్ముతున్నాను. మా జిల్లాలో యీ C. D. Programmes క్రింద చాలా మట్టుకు పనులు జరగలేదు నేను చెప్పగలిగింది ఏమిటంటే, ఒకవేళ డబ్బు మిగిలిపోతే, ఆ యా తాలూకాల పరిస్థితులను బట్టి, బ్లాకులలో ఉన్న పరిస్థితులను బట్టి జిల్లాపరిషత్తు ఛైర్మను మార్చుకోటానికి అవకాశము కలుగజేయాలి. ఇదేవిధముగ communications విషయము ఉన్నది. Quotation చదువుతాను. "the target fixed for the construction of Kacha Road has not been achieved in any of the Blocks except Chavutuppal Block" అని ఉన్నది. ఈ విధముగ చేస్తే, జిల్లామొత్తము

అంతా చూస్తే అన్ని బ్లాకులలో కూడ ఇదేవిధముగ జరిగినది. రోడ్ల కోసము 60 వేల రూపాయలు allot చేస్తే ఒక్కపైసా అయినా ఖర్చుకాలేదు. మా జిల్లా పరిషత్తు సందర్భములో ఈ works అనగా ఎరువుల పంపకములో గాని, school buildings కట్టడములో గాని, మరి ఇతరవాటి విషయములో గాని, వారు సకాలములో పూర్తిచేయలేకపోయినారు. Targets ను అందుకోవాలంటే, co-ordination ఉండేటట్లు చూడడము ముఖ్యావసరము తరువాత మా జిల్లాకు staff ను చాలా తక్కువగ ఇచ్చారు. ఇప్పుడు ఉన్న staff సరిపోవడములేదు Engineering staff సరిగా లేకపోవడము వల్ల రోడ్లు గాని, బావులు గాని, school buildings గాని సగానికి సగము మిగిలిపోయినవి. ఇలాంటివి జరగకుండా చూడాలి

తరువాత equalization fund అని ఉన్నది ప్రజలు ¼ contribution ఇస్తే, గ్రామాలకు సంబంధించిన రోడ్లు, స్కూలు భవనాలు, బావులు వగైరా కార్యక్రమాలు చేయిస్తామని అన్నారు ఇప్పుడు జిల్లాపరిషత్తులు వచ్చిన తరువాత ½ contribute చేయమంటున్నారు. ½ contribution ఇచ్చే పరిస్థితులలో ప్రజలు లేరు. కాబట్టి ½ contribution అనేది తీసివేయాలని అంటున్నాను. ఇదివరకు మాదిరి ¼ contribution అనేది పెట్టితే వాళ్లు ఏదో విధముగ ఇవ్వగలుగుతారు. ½ contribution అనేది చాలా భారముగ ఉన్నది, మేము ఇవ్వలేము అని చెబుతున్నారు. ప్రభుత్వము ఈ విషయమును గూడ పునరాలోచించాలని అంటున్నాను ¼ contribution తో పనులు పూర్తికాకపోతే equalization fund అంతా మిగిలిపోతుంది గనుక సగం డబ్బు contribute చేసే సమస్య తీసివేయటానికి ప్రభుత్వము పూనుకోవాలని అంటున్నాను. ఇదివరకు అంటున్న ¼ contribution పద్ధతినే ఉంచాలని నా అభిప్రాయము. ఆవిధముగ చేస్తే ప్రజలు ఏదోవిధముగ పంచాయితీబోర్డు funds లో నుంచి అయినా ఉపయోగించుకోగలుగుతారు. ఈ రోజులలో పంచాయితీబోర్డులకు కూడ డబ్బులేదు. అలాంటి రోజులలో ప్రజల వద్ద నుంచి ½ contribution కోరడము న్యాయముకాదు. కాబట్టి ఈ ½ contribution సమస్యను పూర్తిగా రద్దుచేయమని మంత్రిగారిని కోరుతూ ఇంతటితో ముగిస్తున్నాను.

*శ్రీ ఎమ్. బాగారెడ్డి (జహీరాబాద్). అధ్యక్షా, పంచాయతీ ప్రభుత్వము స్థాపించడములో మన భారతదేశమంతటిలో మన రాష్ట్రమే ముందడుగు వేసిందని అందరికీ తెలిసిన విషయమే. జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు ఏర్పడిన తరువాత వాటియొక్క పరిపాలనానుభవము ఎట్లా ఉన్నదో చూడా

అని ఇతర రాష్ట్రములనుంచి కొంతమంది కమిటీల రూపములో వచ్చి అన్ని సంగతులు తెలుసుకుని వెళ్ళారు అదే విధముగ మన రాష్ట్రమునుంచికూడ ఒక team రాజస్థాన్‌కు వెళ్ళడము తటస్థించింది. ఆ వెళ్ళినవారిలో నేను ఒకడిని. నేను రాజస్థాన్ వెళ్ళినప్పుడు అక్కడ Officials ను, Non-officials ను కలుసుకోవడము సంభవించింది మన రాష్ట్రమునకు వచ్చినవారు మన పంచాయతీ రాజ్యము బాగానే జరుగుతున్నదని సంతోషించి వెళ్ళారు. మనము ఇంకను ఇతర రాష్ట్రములవారియొక్క అనుభవములను గుర్తించి, యింకా పరిపాలనలో ఏమేమి inprovements చేయాలో నేర్చుకోవలసిన విషయములు చాలా ఉన్నవని నా అభిప్రాయము రాజస్థాన్ వెళ్ళినప్పుడు నేను రెండు విషయములు గుర్తించ గలిగాను. అవి మన రాష్ట్రములోకూడ ప్రవేశ పెట్టడము మంచిదని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను రాజస్థాన్‌లో పంచాయతీ సమితులకు, జిల్లా పరిషత్తులకు సంబంధించి ఉన్న Standing Committees కు (మన రాష్ట్రములో ఒకే ఛైర్మను అన్ని Standing Committees కు ఉంటున్నారు) ఆ విధముగ ఉండడమువల్ల పనులు మరింత సులభముగ జరుగుతున్నాయట అక్కడ వారు చెప్పింది. ఏమిటంటే, వేరే ఛైర్మను వేరేవేరే Standing Committees కు ఉండడమువల్ల ఆ విధముగ ఏ ఏ బ్లాకులకు ఉన్నారో, ఆ బ్లాకులు అన్నీ బాగా పని చేస్తున్నవని అక్కడ officials non-officials అందరు ఏకగ్రీవముగా అభిప్రాయము వెలిబుచ్చారు. అందువల్ల మనముకూడ మన రాష్ట్రములో అదేమాదిరి ఏర్పాటు చేయమని అంటున్నాను Responsibility ఒక్కరిమీద ఉంచేబదులు వివిధ చేర్మనుల మీద వేయడము మంచిది అని వారి అభిప్రాయము. Results కూడ బాగా ఉంటున్నవని చెప్పారు. తరువాత రెండవ విషయము ఏమిటంటే ఇక్కడ village officials కాస్రాపానీ ఫారములు వగైరా రికార్డును వ్రాస్తున్నారు అది అంతటితో ఆగిపోతున్నది. పట్టాలు మార్పు అందులోనే ఉంటుంది గ్రామోద్యోగస్తులు వ్రాసినది record గా ఉంటున్నది. కాని అక్కడ ఆ విధముగ జరగడములేదు. Village officials ఈ forms ను fill-up చేసి, పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు సంతకము ఆ forms మీద తీసుకొని, transfers confirm చేయించడము జరుగుతున్నది. ఇంతవరకు village officials ఏ మార్పు చేసినా చేయవచ్చు. పైన check అనేదిలేదు. ఆ విధముగా మార్పు చేయకుండా పంచాయతీబోర్డు ప్రెసిడెంటు సంతకము ఉండడము మంచిది గనుక మనముకూడ ఇక్కడ మన రాష్ట్రములో అలాంటి మార్పు ప్రవేశ పెట్టాలని కోరుతున్నాను. ఇదిగాక మరొక విషయముకూడ తెలుసుకొని వచ్చాను ఇక్కడ మన బ్లాకులకు B. D. O. Chief Executive officer గా ఉన్నారు.

ఇక్కడ మన రాష్ట్రానికి Chief Minister ఎట్లా ఉండి పని నిర్వహిస్తున్నారో, సమితి ప్రెసిడెంటు, బ్లాకుకు Chief Minister గా ఉండేమాదిరిగా ఉండడము మంచిదని అక్కడ వారు చెప్పారు. ఈ విధానము మంచిదే. సమితి సమావేశ మయ్యే టప్పుడు సమితి ప్రెసిడెంటు అధ్యక్ష స్థానములో కూర్చుంటున్నాడు. సమితిలో ఉన్న పార్టీలవల్ల, ఆయన అధ్యక్షత వహిస్తే కార్యక్రమములను ఆమోదించడానికి ఒకరు అవును అని, ఇంకొకరు కాదని వాదోపవాదాలకు దారి తీస్తున్నది అట్లా కాకుండా, అక్కడ ఆ రాష్ట్రములో ఉన్నట్లు, అధ్యక్షత స్థానములో third party మనిషి అంటే, ఏ పార్టీకి చెందని వారిని కూర్చోన పెట్టినట్లయితే, నిష్పక్షపాతముగ తీర్మానాలు చేయటానికి వీలుంటుంది. M L. A. ను అయినా అధ్యక్షత వహించేటట్లు చేయడము మంచిది. సమితి తీర్మానాలు శాంతియుతముగ జరగగలవు అని మనవి చేస్తున్నాను. మంత్రి గారు యీ సూచన విషయములో ఆలోచించి తగు యేర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను

ఇంకొక విషయం మంత్రిగారికి మనవి చేస్తున్నాను. Plan లో food Production ఎక్కువ చేయాలనేది ముఖ్యంగా మన ఉద్దేశం. ఇప్పుడు మనం Marketing Societies స్థాపించాము. కాని ఈ Marketing Societies ద్వారా ఇప్పుడు ఏదైతే Credit దొరుకుతున్నదో, అది రైతులకు సరిపోవడం లేదు. ఇప్పుడుFormulation Committee recommendation ప్రకారంగా చూచినా 85 percent credit వేరే షావుకార్ల దగ్గర, వేరే Private Concerns దగ్గరనుంచి వస్తున్నది. ఇప్పుడు బొంబాయి, మైసూరు, మదరాసు రాష్ట్రాలలో produce మీద loans ఇస్తున్నారు. భూములు mortgage చేయడం అనేది లేకుండా, పంటలమీద ఇస్తున్నారు. ఆ విధంగా మన రాష్ట్రంలో కూడా ఇక్కడ ఇచ్చినట్లయితే, production ఎక్కువ చేయడానికి చాలా అనుకూలముగా ఉంటుంది. అంతేకాకుండా, Marketing Societies ద్వారా control credit system కూడా వేరే States లో వాళ్ళు implement చేస్తున్నారు. Sugar cane లో crop loans ఎకరానికి 1200, 1800 రూపాయలు loan ఇస్తున్నారు. ఇప్పుడు మన State ప్రక్కన ఉన్న బీదర్ జిల్లాలో (మైసూరు రాష్ట్రంలో) ఆ ప్రభుత్వంవారు ఒకకోటి రూపాయలు Crop loans ఇస్తున్నారు. ఇక్కడ ఉన్న విధంగా short term loans అని, land mortgage చేయడం, ఆ procedure ఏమీలేదు. ఒక declaration form మీద సంతకం పెట్టి ఇచ్చేస్తున్నారు. ఇక నా Constituency, జహీరాబాద్ గురించి Planning విషయములో మాట్లాడాలంటే, ఈ జహీరాబాదులో కొద్దిభాగము

బీదరులో ఉండెను. ఇప్పుడు ఈ జహీరాబాద్ బ్లాక్ ఏదైతే కొత్తగా వచ్చిందో అది abnormal గా ఉన్నది. కొన్ని Villages బీదరులో ఉండెను. ఆ బీదర్ బ్లాకు reorganization చేసిన తరువాత అది divide చేయబడి జహీరాబాదు ఇక్కడికి వచ్చింది. మన ప్రభుత్వం ఏమో Central Government కు దీనిని first stage block గా చేయాలని వ్రాసి ఉండెను. కాని కారణ మేమిటో వారు ఒప్పుకోలేదు. First stage లో 12 లక్షల రూపాయలు ఈ block కు దొరుకుతూ ఉండెను కాని దొరకలేదు గనుక Equalisation fund లో గాని, ఇంక వేరే fund లో గాని మన ప్రభుత్వము preference ఇవ్వాలని నేను కోరుతున్నాను - రెండవది first stage లో Primary Health unit building కొరకు 20 వేలు రూపాయలు ఏమో Block లో ఉంటాయి జహీరాబాద్ బ్లాకులో Primary Health Unit ఒకటి మోడంపల్లి కొరకు sanction అయింది దానికి డాక్టరు, కాంపౌండర్లు వగైరా వచ్చి ఆ ఆస్పత్రి establish చేసిన తరువాత ఇప్పుడే దానికి building contribution కొరకు Block లో 20 వేల రూపాయలు ఆ Block నుంచి contribution కావాలన్నారు, కాని Block లో first stage రానేలేదు. అందువల్ల మేము జిల్లా పరిషత్తునుంచి ఒక resolution కూడా పంపించాము అది పంపించి ఒక సంవత్సరమైంది. దానిని గవర్నమెంటు 20 వేలు sanction చేస్తేనే ఆ బిల్డింగుపని తీసుకొంటారు లేకపోతేలేదని తెలుస్తున్నది. ఇప్పుడు Third Five Year Plan లో Sugar Factory ఏదో పెట్టబోతున్నారని తెలుస్తున్నది. మన రాష్ట్రం బాగా చెరుకు ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రం అయినా దాని రెండు Sugar Factories మాత్రం, ఒకటి తెలంగాణాలో, ఒకటి ఆంధ్రలో చేర్చబడినాయి ఇతర రాష్ట్రాల్లో ఎక్కువ పెట్టినారు. మైసూరువాళ్లు 8 పెట్టుకొన్నారు. బొంబాయిలో 18 Sugar Factories పెట్టుకొన్నారు. అటువంటప్పుడు, మన రాష్ట్రానికి రెండు factories ఏమి సరిపోతాయి? తెలంగాణాలో, జహీరాబాద్ లో ఇప్పుడు 5, 6 వేల ఎకరాలు చెరుకు ఉత్పత్తి అవుతుంది అది ఒక చెరుకు factoryకి సరిపోతుంది. కనుక జహీరాబాద్ లో ఒక Sugar Factory పెట్టడానికి ప్రయత్నించాలని నేను మనవి చేస్తున్నాను తరువాత schools విషయంలో, ఇదివరకు జిల్లాపరిషత్తు అధ్వర్యమున middle schools నడుస్తున్నాయి. కాని. ఆ schools ను inspect చేసేదానికి గాని, supervise చేసేదానికిగాని ఇదివరకు ఏ ఆఫీసరు లేడు. D. E. O. కూడా జిల్లాపరిషత్తు స్వాధీనంలో ఉన్న ఆఫీసరు కాదు కాని సమితిలో Deputy Inspector of schools ఉంటాడు. ఆయనకే కొంత grade ఎక్కువచేసో లేక senior officers నైనా appoint చేసో ఈ middle schools అన్నీ కూడా సమితి అధ్వర్యముననే నడిచేటట్లు చేస్తే adminstation బాగుంటుంది,

education కూడ అభివృద్ధి అవుతుంది కనుక జిల్లాపరిషత్తునుంచి సాధ్యమైనంత త్వరలో ఈ middle schools ను సమితులకు transfer చేయాలని మనవిచేస్తున్నాను. తరువాత ఈ జిల్లాపరిషత్తులలోను, సమితులలోను పనిచేస్తున్న staff విషయంలో dual policy ఉన్నట్లు కనిపిస్తున్నది. Supervisors మొదలైనవాళ్లు వాళ్ళ administrative department లోనె ఉండి, ఇక్కడ పని మాత్రం చేస్తున్నారు. సాధారణంగా మార్చి ఏప్రెల్ నెలలలో, కొన్ని పనులు మాత్రం చాలా తొందరగా నడుస్తూఉంటాయి. అటువంటప్పుడు ఈ supervisors ను మొదలగువాళ్లని ఆ Department వాళ్లు జిల్లాపరిషత్తులను, సమితులను consult చేయకుండానే వారిని transfer చేస్తున్నారు కనుక Planning Department వారికి వేరే department వారు co-operate చేస్తున్నారా లేదా అనేవిషయాన్ని చాలాబాగ ఆలోచించవలసిన అవసరంవున్నది. ఈ Planning Department కు పంపించబడే ఆఫీసర్లు third grade officers గా, ఎందుకు పనికిరానివారుగా ఉంటున్నారు వారు. Planning Department ముఖ్యమైనదికదా, దానిలో రాష్ట్ర ప్రభుత్వముగాని, కేంద్రప్రభుత్వముగాని దీనికి కావలసిన importance ఇస్తున్నప్పుడు యీ department కు పనికి రానటువంటి వారిని transfer చేయడంవల్ల, ఇక్కడ works suffer అవుతున్నాయని మనవి చేస్తున్నాను.

*శ్రీ బి. సత్యనారాయణరావు (మధిర) · అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైనటువంటి సమస్య. భారతదేశము ఏ ప్రణాళికలను అయితే రచించుకొన్నదో, ఆ పథకాన్నే మన ఆంధ్రరాష్ట్రములో ఏర్పాటుచేసుకొని నడిపించుకుంటున్నాము. దీనికి ముఖ్యమైన ప్రాతిపాదికగా blocks ను ఏర్పరచుకొని block level లో మనము చాలా కాలమునుంచి అభివృద్ధి పనులు చేసుకొంటున్నాము. తదుపరి వికేంద్రీకరణ పద్ధతిద్వారా జిల్లా పరిషత్తులుకూడా వచ్చినాయి — జిల్లా పరిషత్తు; Block పంచాయితీ సమితి, 5,34,19,000 రూ.లు గల ఈ పద్దును మనం పరిశీలించినట్లయితే, సుమారు 7 లక్షల రూపాయలు supervision కు ఉన్నది Block headqurters కు 142 లక్షలు ఉన్నది. అదేవిధంగా recuring personal on N. E. S. కు 73 లక్షలు, 58 వేలు ఉన్నది అంటే సుమారు 2 కోట్లు, 28 లక్షలు ఈ సిబ్బందిమీద ఖర్చు పెడుతున్నాము. మిగతా 3 కోట్లు, 10 లక్షలు ఎన్నో items క్రింద మనం ఖర్చు పెడుతున్నాము. జిల్లా పరిషత్తులకు కూడా అందులో 80 లక్షలు grant-in-aid పద్ధతిమీద ఇచ్చాము. ఈవిధంగా మన వ్యవస్థీకరణ మనం ఖర్చుపెడుతున్నటువంటి విధానము ఉన్నది. దీని సిబ్బందిమీద ఖర్చు నిరుద్యోగసమస్య పరిష్కారానికి కొంత ఉపయోగ

పడుతుంది. రు. 3 కోట్ల 10 లక్షలు అంటే మన పాత సెన్సస్ ప్రకారం చూచినా మనిషికి రు. 1 చొ॥ కమ్యూనిటీ డెవలప్ మెంటు కొరకు ఖర్చుపెడుతున్నాము. మిగతా ఐటెమ్స్ క్రింద కూడ రు. 316 లక్షలు equalisation fund యిస్తున్నాము మంత్రిగారు చెప్పారు, ప్రస్తుతం యీ పద్ధతిద్వారా 75% జనాభా కవర్ చేస్తే సగటున మనిషికి రు. 2 చొప్పున ఖర్చుచేస్తున్నాము. ఇది చాల గొప్ప ఎక్స్పరిమెంట్. సమాజవికాసం, నూతన చైతన్యం కలగాలి. మనవద్ద కొన్ని మంచి ఫలితాలు వచ్చినవి. నేనుకూడ కొద్దో గొప్పో గత 10, 20 సంవత్సరాలనుంచి ప్రజాసేవ చేస్తున్నాను. ఉద్యోగస్తులు ఆటంకపరిచినందువల్ల అది ఎక్కడా కుంటుపడలేదు, చాల గొప్పపనులే చేశాము. కాలేజీ కావాలంటే రెండుమూడు రోజులలో లక్షలరూపాయలు సేకరించాము. మారుమూలల రోడ్లులేని తెలంగాణా ప్రాంతములో, గోదావరి ప్రాంతంలో ట్రైబల్ ఏరియాస్‌లో వర్క్ చేశాము ఈ పనులు చేసేవ్యక్తి కొంత కష్టపడాలి; ఓర్పు, సహనం కావాలి. పార్టీలు మతా సిద్ధాంతాలు విస్మరించాలి. అది చేయకపోతే తర్జనభర్జన ఉంటుంది అధికారం వచ్చేచోట తగాదా ఉంటుంది. కొంత ఓర్పు వహించి యీ వికేంద్రీకరణ సిద్ధాంతాన్ని మనం విజయవంతం చేయాలి. లేకపోతే సెంట్రల్ గవర్నమెంటు దీనిని వదిలివేయవచ్చు. విజయవంతం చేయవలసిన బాధ్యత మనమీద ఉన్నది అక్టోబరు 1963 కు దాదాపు స్టేట్ అంతా విస్తరింప చేయబడుతుంది అయితే జిల్లాపరిషత్తు లనేవి miniature Government గా ఏమి చేస్తున్నవి ? వీటికి స్పెషల్ పవర్సు లేవు. లెజిస్లేషన్‌చేసి వారందరిని కూర్చోపెట్టారు బ్లాక్సు అవసరం, ఈ వికేంద్రీకరణములో కొంత కేంద్రీకృతం జరుగుతోంది. Blocks inevitable అవుతున్నవి గాని జిల్లాపరిషత్తుల necessity కనబడుటలేదు. సూపర్‌వైజింగ్ అథారిటీ కొరకు యీ విధమైన బాడీ అవసరము అనేది experts ఆలోచించాలి. రాజస్థాన్‌లో యీ stage పెట్టలేదని అనుకొంటాను అక్కడ గ్రామపంచాయితీ పద్ధతిని ప్రోత్సాహపరుస్తూ, వికేంద్రీకరణము చాల సక్రమమైన పద్ధతిలో అమలుజరుపుతూ Ministry control చేస్తోంది. ఆ పద్ధతిని మనంకూడి అనుసరించుట బాగుంటుందేమో నిపుణులనుపంపి ఆలోచించండి. దీనిని విజయవంతం చేయవలసిన బాధ్యత మనమీద ఉన్నది.

మనం భూసంస్కరణలోకూడ ముందంజ వేశాము. ఖమ్మం జిల్లాలో ప్రవేశపెట్టాము, తరువాత తిరగతోడాము. సక్రమంగా అమలుచేయలేదు. శాసనం సక్రమంగా అమలుజరుగపోతే పరిపరివిధాల fail అవుతుంది. మనవద్ద ఎనర్జీ ఉన్నది; ఈ కార్యక్రమాలను విజయవంతంచేయగల శక్తిసామర్థ్యాలు

ఉన్నవి. నా అనుభవంలో తెలుసు, ఎంతోమంది కలెక్టర్సు మారారు. అందరి తోను సహకారం తీసుకొని పనిచేశాము. వారు కూడ దేశాభివృద్ధి యందు శ్రద్ధచూపి పనిచేసెడివారు. ఎవరైనా ఆఫీసర్స్ తప్పుచేస్తే శిక్ష విధించటానికి, tansfer చేయటానికి, suspend చేయటానికి, dismiss చేయటానికి అవకాశాలు ఉన్నవి కాని non-officials మీద మాత్రం కంట్రోలు లేదు. సహజంగా మానవులలో తప్పులు ఉంటాయి. Human tinge ఉన్నచోట దోషాలుండుట సహజం పార్టీస్‌ను విస్మరించి, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ వర్క్ చేసుకుపోతే జయప్రదం అవుతుంది.

టీచర్సును ట్రాన్స్‌ఫర్ చేయుట గురించి ఉన్నది ఏ టీచరునైనా ట్రాన్స్‌ఫర్ చేయమని అడిగితే, కొత్తగా అధికారంలోకి వచ్చినవారైతే న్యాయం విచారించకుండా ట్రాన్స్‌ఫర్సుచేస్తున్నారు. కొందరు conservative గా ఉండి, వెంటనే చర్యతీసుకోకుండా ఓర్పుతోటి వ్యవహరించమని చెబుతారు ఈ transfers సక్రమంగా జరుగుతున్నవో లేదో చూడాలి. Works విషయంలో కూడ Elected Panchayats ఉన్నచోట, వాటిని విస్మరించి, మిగతావారికి యిచ్చినట్లు complaints ఉన్నవి. ఒక Elected Body ని respect చేయదలచుకుంటే, అక్కడ ఎవరు వచ్చినా ఆ సంస్థల ద్వారా పనులు సంపూర్ణంగా చేయించటం అవసరం. ఆ Law ను మనం respect చేయకపోతే యితరులు చేయరు. ఈ వికేంద్రీకరణపద్ధతి గతమునుంచి జరుగుతోంది. ఉద్యమకాలములో ప్రతి గ్రామములో ఉన్న పెద్దలు, పిన్నలు, అందరి సహకారం పొంది మనం ఎన్నో పనులు చేశాము. ఈ C. D. Blocks, N. E S. Blocks 1959 లో వచ్చినవి. అంతకుముందు గొప్పగా పనులు చేశాము. ఇప్పుడు యిదిఅంతా— race for power ; సహజంగా ఉంటుంది , అయితే responsibility ని feel చేసి మన విధులను నిర్వర్తించ గలిగిననాడు దోషాలు తగ్గిపోతాయి. మంత్రిగారు కూడ కొనకు ఒకమాట అన్నారు. ఓపిక పట్టాలని, ఓపిక పట్టితే యివన్నీ సర్దుకు పోతాయని చెప్పినారు. ప్రతి పథకములోను ఓర్పు అవసరం కాని వికేంద్రీకరణంలో మధ్య కేంద్రీకృతం, జిల్లా పరిషత్తుల లెవెల్‌లో పోవాలి. ఈ పరిషత్తులు redundant గా ఉన్నవేమోనని నాకు అనిపిస్తోంది. ఇది పరిశీలించాలి. ప్లానింగ్ కమిషన్‌వారు యిచ్చిన పథకమే కరెక్ట్. బలవంతరాయ్ మెహతా కమిటీ వికేంద్రీకరణం చేయనున్నది గాని మధ్యన Satillites ను సృష్టించమని చెప్పలేదు. రాజస్థాన్‌కు ఒక Experts Team ను పంపి పరిశీలించాలి

మైనర్ ఇరిగేషన్ కూడ యీ సంస్థలకు యిస్తామని అంటున్నారు. ఇప్పుడు యిచ్చిన limited కార్యక్రమాలకే సిబ్బంది తక్కువగా ఉన్నది. పనులు

జరుగుటలేదు. ఇంకా కొంతకాలం యీ పరిషత్తుల, సమితుల Working అనుభవంలో చూచిన తరువాత యిస్తే మంచిదని అనుకొంటున్నాను. Technical opinion కావాలి, personnel కావాలి. లేక ఎవరికి యిష్టమైన కట్టడాలు వారు కట్టి, ఎవరికి యిష్టమైన చెరువులు, కాలవలు వారు త్రవ్వుకుంటే నష్టం కలుగుతుంది. ఇప్పుడు మన రాజకీయవేత్తల అధీనంలో గాలి, నీరు లేదు. ఈ రెండు కూడ యిస్తే ప్రజలు కష్టపడాలి. బాగా ఆలోచించి చేయాలని కోరుతున్నాను.

ప్రైమరీ ఎడ్యుకేషన్, సెకండరీ ఎడ్యుకేషన్ కంట్రోలు బ్లాక్సుకుగాని, జిల్లాపరిషత్తులకు గాని యిస్తున్నారు. Over all control ప్రభుత్వము చేతుల్లో ఉంచుకోవాలి. ఎప్పుడు, ఎవరిని, ఎక్కడికి, ఏవిధంగా transfer చేయాలో సక్రమంగా ఆలోచించి చేయాలి ఏ స్కూలు టీచరును గురించి అయినా D. E. O యొక్క opinion ఏవిధంగా ఉన్నది తెలుసుకొని చేయాలి ఇది ఒక team of army. వీరందరినీ జిల్లాపరిషత్తులకు యిచ్చామని, వారు ఏమి చేసుకొంటున్నారో మాకు తెలియదు అంటే వికేంద్రీకరణ వికృతరూపం దాలుస్తుంది ముఖ్యంగా గ్రామ పంచాయితీ విధానాన్ని సుస్థిరంచేయాలి. వికేంద్రీకరణ అంటే గ్రామ పంచాయితీల స్థాయిలో సుస్థిరమైన పరిపాలన గాని Blocks, జిల్లాపరిషత్తులు కాదు అనే ప్రాథమిక సూత్రం సక్రమంగా అమలు జరుపుటకు complete control ఉంచుకొని, యీ విధానాన్ని విజయవంతం చేయాలని, అందుకు మా సంపూర్ణ సహకారం పొందుతారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ జి. గోపాలరెడ్డి (జనగాం - జనరల్): అధ్యక్షా, ఇవాళ జిల్లా పరిషత్‌లు, పంచాయితీసమితుల యొక్క డిమాండ్ పైన చర్చ జరుగుచున్నది. నేను కొన్ని సూచనలు ప్రభుత్వానికి ఇవ్వదలచుకొన్నాను. పంచాయితీసమితులు ఏర్పడి దాదాపు ఒకటిన్నర సంవత్సరములు అవుతున్నది. పంచాయితీసమితులు ఏర్పడకపూర్వము తెలంగాణాలో ఉన్న పంచాయితీబోర్డులు ఎక్కువ కలుషితం కాలేదు; అప్పుడు ఉన్న పంచాయితీబోర్డుల ఎన్నికలు ఎక్కువ కలుషితం కాలేదు. తెలంగాణాలో పంచాయితీసమితులు చాలా ప్రాంతాల్లో వచ్చిన తర్వాత జరిగిన పంచాయితీబోర్డుల ఎన్నికలలో కలుషితమైన వాతావరణం వచ్చింది. అందులో ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమైన పనులు చాలా జరిగినవి. లంచాలు విరివిగా ఇవ్వటం జరిగింది. త్రాగించటం జరిగింది. కాంగ్రెస్ పార్టీలోని అధికారంలో ఉన్న గ్రూపు అధికారాన్ని దుర్వినియోగం చేయటం జరిగింది. నా నియోజకవర్గంలో పాత గ్రామపంచాయితీబోర్డులకు ఎన్నికలు

జరిగినవి. అక్కడ అనేక రకాల వత్తిడి తీసుకురావటం జరిగింది. ఇప్పగూడెం గ్రామంలో మేము బహిరంగసభ జరుపుకొంటే, దానికి చాలామంది జనం రావటం జరిగింది. ఆ సభ పోలీసువారి అనుమతితో జరుపుకోవటం జరిగింది. అక్కడ కాంగ్రెస్‌వారు కాంగ్రెస్‌పార్టీ పేరుతో గాక ఇండిపెండెంట్స్‌గా పోటీ చేశారు. వారు ఏర్పాటుచేసిన బహిరంగసభలకు జనం రాలేదు అందు చేత మా బహిరంగసభను విచ్ఛిన్నం చేయటానికి పోలీసులను తీసుకువచ్చి దాడి చేయించటం జరిగింది. ఆనాడు మా బహిరంగసభను ఆపివేయించటం జరిగింది. ఈ విధంగా ప్రభుత్వ అధికారుల ద్వారా వత్తిడి తీసుకువచ్చారు. లంచాలు ఇవ్వటం, త్రాగించటం జరిగింది

ఈ ప్లానింగ్ కాలంలో అధికారవికేంద్రీకరణ చాలా అవసరము అది ఉంటేనే ప్లాను సక్రమంగా అమలుజరుగుతుంది. కాని ఆచరణలో అధికార వికేంద్రీకరణ ఏ రూపంలో ఉన్నది? నిజంగా ప్రజలకు అధికారం ఇస్తున్నారా అంటే లేదు. అధికారం దుర్వినియోగం చేయబడుతున్నది. అధికారవికేంద్రీ కరణ వికృతరూపం దాలుస్తోంది. దుష్ఫలితాలు వస్తున్నవి జనగాం తాలూ కాలో కొడగళ్ళ బ్లాకు ఉన్నది అక్కడ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు ఉన్నవి. కాని అక్కడ ఆ రెండు పార్టీలలో తగాదా లేదు. కాని అక్కడ కాంగ్రెస్‌లోనే రెండు గ్రూపులు ఉన్నవి ఆ రెండు గ్రూపుల తగాదావల్ల ఆ బ్లాక్ ఏర్పడి సంవత్సరం అయినా, ఇంతవరకు ఒకసారికూడ అది సమావేశం కాలేదు. ఇంతవరకు ఆ బ్లాక్‌లో ఏ పనికూడ జరగలేదు. "కొన్ని లోపాలు జరుగుతున్నవి; ఒక బ్లాక్‌ను సూపర్‌సీడ్ చేయటం జరిగింది, ఒక బ్లాక్‌లో అవిశ్వాసతీర్మానం వచ్చింది" అని మంత్రిగారు తమ నోట్‌లో చెప్పారు గాని, ఈ కొడగళ్ళ బ్లాకు గురించి చెప్పలేదు. కొడగళ్ళ బ్లాకు ఏర్పడి సంవత్సరం న్నర అయినా, స్టాండింగ్ కమిటీ మీటింగ్ కాని, సమితి మీటింగ్ కాని ఇంతవరకు జరగలేదు. ఈ విషయము మంత్రిగారి దృష్టికి రానట్లు ఉన్నది. కొడగళ్ళ బ్లాక్ ఏర్పడిన తర్వాత ఒకసారికూడ సమితి సమావేశము జరగ లేదు. సంవత్సరన్నర అయినా ఈరోజువరకు స్టాండింగ్‌కమిటీ ఎన్నికలు జరగ లేదు. ఆ విధంగా కేవలం కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల మధ్య తగాదాలవల్ల జరిగిందికాదు. కాంగ్రెసులోని రెండు గ్రూపుల మధ్య ఉన్న తగాదాలవల్ల ఇది జరిగింది. ఈ రోజున ప్రతి జిల్లాపరిషత్‌లో, పంచాయతీ సమితిలో యీవిధంగా పరిస్థితులు ఉన్నవి. జనగాంలో మా పార్టీకి ఎక్కువ మెజారిటీ లేకున్నా, మా పార్టీవారు అధ్యక్షులుగా ఉన్నారు. బహుశా, మొత్తం ఆంధ్రప్రదేశ్‌లోనే యీవిధంగా మెజారిటీ లేకున్నా మా పార్టీవారు అధ్యక్షులుగా ఉండటం

ఇదే మొదటి ఉదాహరణ కావచ్చు. అక్కడ ప్రెసిడెంట్ మా పార్టీవారు ఉన్నప్పటికీ—సమితిలో, స్టాండింగ్ కమిటీలలో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ ఉన్నది కాబట్టి, ఎరువుల పంపకం విషయంలో వారి ఇష్టం వచ్చిన వారికి ఇవ్వటం జరిగింది. ఆ ఎరువులు బ్లాక్ మార్కెట్‌లోకి పోవటం జరిగింది ఆ విషయం అధికారుల దృష్టికి తెస్తే వారు పైకి రానివ్వకుండా, చప్పుడు కాకుండా అట్టేపెట్టారు. అది బయటకు పొక్కనివ్వకుండా చేయటం జరిగింది. వారు ఆ విషయం గవర్నమెంటుకు వ్రాశారని అనుకొంటున్నాను. దానిపైన గవర్నమెంటు ఏమి చర్యలు తీసుకొన్నారో, లేక తీసుకోబోతున్నారో మంత్రి గారు చెప్పవలసి ఉన్నది. రేపు ఏప్రియల్ ఒకటినుండి మైనర్ ఇరిగేషన్ వర్క్సు నిర్మించే అధికారం పంచాయతీ సమితులకు ఇవ్వబోతున్నట్లు తెలుస్తున్నది. ఆ అధికారం తప్పనిసరిగా ఇవ్వవలసి ఉన్నది కాని యీనాడు ఉన్నటువంటి పరిస్థితులలో ఆ అధికారాలు ఎంతవరకు సక్రమంగా ఉపయోగించబడతాయి అన్నది మనం చూడవలసి ఉన్నది ఈనాడు గ్రామాలలో వాతావరణం చాలా చెడిపోయింది. కాంగ్రెస్ పార్టీలో చీలికలు, గ్రూపులు ఏర్పడి వారిలో వారు తగాదాలు పడటంవల్ల గ్రామాలలో అనేక పనులు కుంటుపడుతున్నవి. రేపు పంచాయతీ సమితులకు యీ మైనర్ ఇరిగేషన్ వర్క్సు నిర్మించే అధికారం ఇవ్వబడినపుడు ఆ అధికారం సక్రమంగా వినియోగించబడుతుందా అనే అనుమానం నాకు ఉన్నది అక్కడ అధికార పార్టీలోని ఏగ్రూపు అయితే అధికారంలో ఉంటుందో ఆ గ్రూపు తన బలాన్ని పెంచుకోటానికి యీ అధికారాన్ని ఉపయోగించుకోవటం జరుగుతుంది. మంత్రిగారు ఒక విషయం చెప్పారు. "కొన్ని లోపాలు జరుగుతూనే ఉంటాయి వాటిని గోరంతలు కొండంతలుచేసి విమర్శించటం సరైందికాదు." అని మంత్రిగారు తమ ఉపన్యాసంలో చెప్పారు. అధికార వికేంద్రీకరణ కావాలని కోరేవారిలో మేము ముఖ్యులము. కేవలం విమర్శించాలనే ఉద్దేశంతో మేము చెప్పటం లేదు. గ్రామాలలో కలుషిత వాతావరణం ఏర్పడకుండా ప్రభుత్వ చూడాలని మాత్రమే (మేము అనుభవంలో చూస్తున్నాము కాబట్టి) ప్రభుత్వాన్ని కోరుతున్నాము. పరిపాలనా వికేంద్రీకరణ కావాలని కోరేవారిలో మేము ముఖ్యులము.

ఈరోజు ఉన్నటువంటి అధికారపార్టీ క్రిందనుంచి పైవరకుకూడ ఈవిధముగా తమ గ్రూపులద్వారా యేపని జరగకుండా స్థంబింపచేయడం జరుగుతున్నది. ఆ విషయంకూడ వారు దృష్టిలో పెట్టుకోవాలి. **Teachers transfers** విషయంలోకూడ యిట్లాంటి తగాదాలు జరుగుతున్నాయి. మా అను

భవంలో చూస్తున్నాము. అనేక ఒత్తిడులు జరుగుతూ ఉన్నాయి. ఆ ఒత్తిడులు కూడ కాంగ్రెసులో ఉండే గ్రూపుల తగాదాలవల్లనే వస్తున్నాయి. ఈ teacher మా గ్రూపుకు అనుకూలంగాలేడు కాబట్టి యితనిని ఇక్కడనుంచి మార్చాలి అనే పద్ధతిలో జరుగుతున్నది. ఈ పరిస్థితులలో వికేంద్రీకరణను సరైన పద్ధతిలో తీసుకురావాలి. ప్రజలకు అది నిజంగా ఉపయోగ పడేటట్లు చేయాలంటే యిట్లాంటి విషయాలను ప్రభుత్వం తగుశ్రద్ధతో ఆలోచించాలి. సరైన పద్ధతులలో ప్రజాస్వామ్యం నడిచే విధానం చూడాలి పార్టీ రాజకీయాలు ఉన్నప్పటికినీ ప్రజలను దృష్టిలో ఉంచుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం బాధ్యతవహించి పనిచేసినప్పుడే యిది సక్రమంగా నెరవేరడానికి అవకాశం ఉంటుందని చెపుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

**Sri K. Koti Reddy* (*Lakkireddipalli*) *:* In support of the Demands moved by the Planning Minister' I would offer a few suggestions. I must first congratulate the Government for having won good appreciation from the Central Community Development and Co-operation Departments. We have won, I am told, good points; first rank in nine items and second rank in some other items, and only in seven items we are below average. So far, undoubtedly so good, and I hope we can in future years considerably progress in those items also.

We are really dealing with very critical problems. It has been often said that Andhra Pradesh and Rajasthan are the first two states to introduce Panchayat Raj. As between these two states, which comes first, there is some controversy about it, I believe; but to me, this question of Community Development or Panchayat Raj is not new. Having had something to do with administration for the last thirty or forty years, I am reminded of one great man, Lord Rippon. Lord Rippon who was the Viceroy of India about 80 or 90 years back, was the first man to say that it would be good in the interests of people and in the interests of better administration to entrust some power to the local people. No doubt, elections were not introduced then for some time; only through nominated persons some sort of a local self Government Department was run in those days, and very few functions, undoubtedly, have been entrusted to them. But gradually during the

last forty years, functions that were entrusted to the local Departments have considerably been increased. When I look at the various functions that were entrusted to the Panchayat Raj, I find really very few functions which were not at one time or other touched in the previous Panchyat Board legislation. No doubt, recently, minor irrigation has been entrusted It was not there before, and that is a new addition. Also some industries-cottage industries, which were not probably entrusted at that time to the Panchayat administration.

But, Sir, I find one thing: when we go out to villages and ask people to what extent they have been able to take part in the new Panchayat Raj administration and to what extent they have been benefitted, in a number of villages they may say and they are in fact saying that they do not know anything about these matters. After all, we have celebrated the first anniversary of the Panchayat Raj only recently and as the Minister has said it will certainly take sometime more before the population in the State come to know about the new functions that have been entrusted to them. I may mention, Sir, that to what extent the various functions that have hitherto been performed by the State or Central Governments could be entrusted to the local units is not an easy thing; it is also equally not an easy matter to define to what extent they have to be controlled in the exercise of their functions Mere entrusting of powers is of course not a very difficult thing. I may bring to the notice of the House two sorry features that have recently developed in the administration of the local bodies. These were there for a very long time and we, for the last one or two years during the new administration of Panchayat Raj, cannot be said to be far away from those sorry features.

One feature which is really the bone of our society and bone of our administration and organisation is the factitious spirit that has grown, is growing and will probably grow unless proper steps have been taken in time. Whenever there are panchayat elections, this factitious spirit among the villagers comes into full operation, and I believe exceptions may be very few. Ninety percent of the Panchayat Boards are factitious in that sense.

As a natural result of the factions in village, the administration also will be tainted with a factitious spirit. So sometimes we hear this factitious spirit pervading not only the local administration, but at higher levels of administration also. I even find some ryots in villages saying that in the British days they were much better off than in the Swaraj Administration. There are complaints of partiality in the distribution of nominations; partiality in the appointments made, and partiality in several other spheres of administration. These things, here and there, we find; and I do not mean to complain against them. I for one would not for a moment say that such things or acts are necessary; but some how or other they appear to have crept in. But our attempts ought to be really for the progress and prosperity of our country, if the sacrifices that our leaders made for attaining freedom mean anything for us; and every one of us right from the Ministers down to the ordinary people must try to improve the administration of our country so much so one day or the other we will be in a position to say that we are a civilized country and that we are as good as, if not much better than, any other civilized country of the world.

I have been feeling for sometime, and I have also given expression to the idea, whether we cannot devise a system of panchayat elections by which better state of things can be brought into existence. I am not speaking here as a mere theorist. I have consulted many of my friends, particularly ryots, whether the suggestion that I make even today will not improve matters. Most of them have told me that if such factitious spirit dominates the panchayat administration would be at jeopardy. We know that the whole basis for the entire administration in the State depends on the panchayat as a unit that we have established, and if that unit does not function properly everything goes wrong So I would make this suggestion: each village should be considered as one unit for purposes of panchayat elections. Let there be no constituencies at all. Let anybody—man and woman—whoever is prepared to contest for the elections—take his chance. Whoever gets the largest number of votes will be the President;

whoever gets the next largest number of votes will be the Vice-President. Then we have to select one or two among women candidates—among women who get the highest number of votes. So also with regard to other communities—whether scheduled tribes or castes or backward communities, and let them all join in that respect. With regard to single member constituencies, may I tell you, Sir, that in some single member constituencies, nobody would come forward to contest against anybody. I can give you some examples but there is no time. There is another thing which is really more important than this, namely, secrecy of voting. Ever since I entered the Assembly, I have been asking for secrecy of voting, but till today, we have not devised any perfect system by which that could be ensured. I have many a time suggested the marking system for illiterate people, and I am very glad to find that the Election Commission has taken it up. I can confidently say that if this system is adopted instead of the colour system that we are now having there is a guarantee for anybody that the other man could not know to whom he has voted. A number of troubles have arisen in our State due to the open system that is in vogue. The strangest thing that I could ever conceive of about this open system is that this open system is introduced in small villages of 300 or 400 population and the system of secret ballot in big cities and towns. Can there be a worse thing than this? After all, it is the village that requires a system which ensures secrecy of voting and big cities do not require that system. The smaller the village, the more is the need for secrecy. I hope Government will take steps in this direction. When the Madras Act was on the anvil, I made a suggestion to make it a statutory obligation for the Government to have the secret system, but my friend Mr Chandramowli in those days assured me that in the rules to be framed necessary steps would be taken to ensure secrecy of voting But what happened was secrecy of voting was introduced in towns and the villagers were asked to vote openly. If my suggestions are adopted, I am sure our panchayats will elect good people, and it will not result in any harm to the voters also.

One more thing I would say, Sir. You would excuse me if I make reference to a personal matter that took place some years ago. For the Swarajya Party, I and some other gentlemen contested. I was returned, as a congress candidate. In a particular village close to Cuddapah they did not vote for me, and I know they did not vote for me. They voted for the other candidate, who was defeated. Later, when I had something to do with that area in my capacity as Minister, I came to know that those villagers were hesitating to come to me, because they did not vote for me. This is the spirit even today on account of factions that have grown in villages. I sent for those villagers and told them: "My friends, whether you have voted for me or not, I was elected from this constituency and I am your representative. I am the representative of the Cuddapah District. Whatever you want, if it is a thing in public interest, I will certainly do it." They thought that I was the representative of those people only who voted for me, and that is the spirit that has been going on, and we know the results. I am very glad to notice from the speech of the hon. Minister appealing to the villagers to work in a team spirit. That is a very excellent sentiment and if every one of us could act up to that sentiment, the administration will be different and the country will altogether be different. He says: "Government hope that the few who have given room for complaint will benefit by the way in which by far the largest majority have been working and shown the way. Unless people's representatives develop a team spirit and are prepared to subordinate every thing else to the needs of the community, there would always be instances of faction gaining the upper hand here and there and prestige and personal interest over-riding the cause of the many." I cannot find a much better sentiment than that, much better advice than that to one and all. I hope that in the higher ranks also, in the Cabinet, and not only here but everywhereelese, the same spirit of service, the same spirit of sacrifice, if necessary, will permeate, and I hope there will be no factions and a team spirit will be fostered and we will set an example to the people. Wherever I go, people say: "Are your people doing better things at Hyderabad?" and I could not give them any

reply. So let us all earnestly hope that this factitious spirit stops, and that we will all work in a team spirit.

Thank you.

*శ్రీ పేట బాపయ్య (తిరువూరు) అధ్యక్షా, ప్రణాళిక అభివృద్ధుల శాఖామాత్యులు ప్రవేశపెట్టిన యీ డిమాండును నేను బలపరుస్తున్నాను. ఈ మంత్రిగారికి యీమధ్య ఎవరో ఆంధ్ర కామరాజు అని పేరుపెట్టినట్లు పత్రికలో వచ్చింది దాని అర్థం ఏమీలేదు, తక్కువమాటలు చెబుతూ ఎక్కువ పనులు చేస్తారని. అది వారికి సార్థకంగానే ఉన్నది మనం అన్నిరాష్ట్రాలకంటె ముందుగా మనరాష్ట్రంలో పంచాయితీ రాజ్యాన్ని ఏర్పాటుచేసుకున్నాము. మన రాష్ట్రంలో ఈ పంచాయితీరాజ్యం ఏవిధంగా జరుగుతున్నదోనని ఇతర రాష్ట్రాలనుంచి చాలమందివచ్చి చూస్తున్నారు. మన రాష్ట్రంలో యీ పంచాయితీ రాజ్యం successful గా జరగాలని మన మంత్రిగారుకూడ చాల పట్టుదలగా ఉన్నారు చాలపని చేస్తున్నారు కొన్నిలోపాలున్నా party factions కూడ వస్తున్నా ఇవన్నీ సామాన్యమైన విషయాలే పంచాయితీరాజ్యంవల్ల లాభం ఏమయినా కలుగుతుందా లేదా అనేది ఆలోచించాలి. పంచాయితీ రాజ్యం ఏర్పడకముందు కూడ మన రాష్ట్రంలో కొన్నిగ్రామాలకు పంచాయితీలున్నవి. అప్పటికంటె యిప్పుడు గ్రామపంచాయితీలు ఎక్కువ ఉత్సాహంగా పనిచేస్తున్నవని మనవిచేస్తున్నాను గ్రామపంచాయతీ అధ్యక్షులు పంచాయితీ సమితి సభ్యులు కావడం, ప్రతినెలా ప్రతిపంచాయితీ అధ్యక్షులు సమితి ఆఫీసులో సమావేశం కావడం, ఏ పంచాయతీలో ఏయే పనులు జరుగుతున్నవి తెలుసుకొని వారి పంచాయతీలో ఎక్కువపనులు జరుగుతున్నాయి. నా పంచాయతీలో కూడ ఎక్కువపనులు కావాలి అని పట్టుదలతో పనులు చేసుకోవడం జరుగుతోంది. ఇందులో ఏమీ సందేహంలేదు, నా నియోజకవర్గంలోని గ్రామపంచాయతీ ఏరియాలు చూస్తున్నాను. పంచాయతీరాజ్యం ఏర్పడిన తరువాత అనేకగ్రామాలలో చిన్నచిన్న రోడ్డులు వేసుకోవడం, ప్రాథమిక పాఠశాలలకు భవనాలు కట్టించుకోవడం మున్నగు పనులు జరుగుతున్నవి. ఒక పంచాయితీ యింకొక పంచాయితీ పోటీపడి equalization funds ఎక్కువ రావాలనీ, మేము ఎక్కువ పనులు చేసుకోవాలంటే, మేము ఎక్కువ పనులు చేసుకోవాలనీ అనుకుంటూ గ్రామస్థులను కూడ ప్రోత్సాహపరచి పనులు జరిపించడం జరుగుతోంది పంచాయతీ అధ్యక్షులు, సభ్యులు చాల ఉత్సాహంతో పనిచేస్తున్నారు. ఆ విషయం ఎవ్వరూ కూడా కాదనలేరనుకొంటాను. మైనరు ఇరిగేషను కూడ ఏప్రిలు ఒకటవ తేదీ నుంచి పంచాయితీ సమితులకు వప్పచెప్పుతున్నారు దీనివలన ఎక్కువ లాభం ఉంటుంది సందేహం

లేదు. మా పంచాయితీ సమితిలో సమితి ఫండు క్రిందనే రెండు లిఫ్టుఇరిగేషను ప్రాజెక్టులు ఏర్పాటుచేశాము ఆ రెండింటి క్రింద దాదాపు 500 ఎకరాలకు నీటిపారుదల అవుతోంది. దానివల్ల రైతులు లాభం పొందుతున్నారు. ఎకరం 50, 100 రూ. లు ఖరీదుచేసే భూములు యీ లిఫ్టు ఇరిగేషను వల్ల 500, 1000 రూ. ల వరకు పెరిగినవి. గ్రామాలలో భూముల ధరలు పెరుగుతున్నవి పంటలు పండుతున్నవి. ఈవిధంగా కొంతకాలం జరిగితే మహాత్మా గాంధీగారు కోరుకున్న గ్రామస్వరాజ్యం తప్పకుండా ఏర్పడుతుంది. ఆ స్కీములో ఇప్పుడు కొద్దికొద్దిగా లోపాలు కనబడుతున్నా, అవి సరిదిద్దబడతాయని ఆశిస్తున్నాను. ఈమధ్య పంచాయితీ మేనేజర్ల పోస్టులు create చేసినట్లు, అందుకు కొంతమంది డిప్యూటీ తహశీల్దారు కేడర్ నుంచి వస్తున్నట్లు ఒక G O వచ్చిందని తెలిసింది పంచాయతీల మీద ఆధారపడివున్న U.D C ఎక్స్టెన్షన్ ఆఫీసరులు ఉన్నారు. వారికి ప్రమోషనులిస్తే వారికి ఉత్సాహంగా ఉంటుంది. వారికి promotion రావడానికి యింకొక మార్గం లేదు రెవిన్యూ డిపార్టుమెంటు నుంచి యీ విధంగా తేవడం కంటె వున్నవారినే promote చేస్తే బాగుంటుందని మంత్రి గారికి suggestion చేస్తున్నాను. పంచాయతీ సమితులలో కొంత మందిని temporary గా నియమించారు పర్మనెంటు వారు వస్తే వీరిని oust చేయ వలసినదని G O. వచ్చినదట మళ్లా temporary గా posts వచ్చినప్పుడు కూడ ఒకసారి oust చేసినవారిని చేయకుండా క్రొత్తవారిని వేయాలనిG.O. లో యున్నదని మా పంచాయతీవారు చెప్పారు. ఇది అన్యాయం. ఒకసారి చేసిన వారిని మళ్ళా అవకాశం వచ్చినపుడు వేసుకోవడం న్యాయమని మనవిచేస్తున్నాను. 1958 వ సం.లో ఎన్నికలు జరిగిన పంచాయతీలకు తిరిగి ఎన్నికలు వస్తాయా, లేదా అనే విషయములో గ్రామాలలో చాల ఆందోళనగా ఉన్నది తెలంగాణాలో ఎన్నికలు జరిగాయి కాబట్టి ఆంధ్రలో కూడ జరుగుతాయని కొందరంటున్నారు. జరుగవని కొందరంటున్నారు. ఇదమిద్ధంగా తేలలేదు. ఎన్నికలు వస్తాయని తయారయ్యే గ్రామాలు కూడ యిప్పుడు కొన్ని ఉన్నవి Definite గా తెలిపేటట్లు చేయవలెనని కోరుతున్నాను

మా పంచాయితీ సమితిలో Primary Health Centre ఉన్నది అది తాలూకా హెడ్క్వార్టర్సు కావడంవల్ల యిది తాలూకా హెడ్క్వార్టర్సు ఆస్పత్రి అయినది. ఈ Primary Health Centre ను యింకొక గ్రామానికి ప్రభుత్వంవారు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. బ్లాకులు, ఏర్పాటు చేయడంలో కొంత అన్యాయం జరిగింది. తక్కువ ఏరియా, తక్కువ జనాభా వున్న బ్లాకులు కొన్ని ఎక్కువ ఏరియా, ఎక్కువ జనాభా వున్నవి కొన్ని

బ్లాకులు వున్నాయి. తిరువూరు బ్లాకులో 386 చ. మైళ్ళు ఎరియా వున్నది. 190 గ్రామాలు, 1,22,000 జన సంఖ్యగలది ఒక బ్లాకు అయినది ఆ బ్లాకుకు అలాటు చేయబడిన రు 12 లక్షలు ఖర్చు అయిన తరువాత దానినే రెండు బ్లాకులుగా చేశారు ఒకటి తిరువూరు, రెండవది విస్సన్నపేట రెండు బ్లాకుల లోను 90 గ్రామాలకు పైరు 12 లక్షలు ఖర్చుచేశారు రెండు బ్లాకులు అయిన తరువాత రెండవ బ్లాకుకు మొట్టమొదట ఇచ్చిన మొత్తం యివ్వడంలేదు. ఇది చాలా అన్యాయం, దీనినిగురించి మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను

మంత్రిగారు ఈమధ్య మా సమితి ఏరియాలో tour చేసినపుడు వారు కూడా చూశారు ఎట్లా జరుగుతోందనే విషయం ఏదైనా క్రొత్తగా పైలట్ స్కీములు వచ్చినపుడు ఏ బ్లాకులలో పని బాగా జరుగుతోంది ఏ సమితి అధ్య క్షులు, సభ్యులు, గ్రామపంచాయితీల అధ్యక్షులు ఉత్సాహంగా పనిచేస్తున్నారు అనేది ఆలోచించి అటువంటి బ్లాకులకు పైలట్ స్కీములను ఇవ్వాలి కాని దారిమధ్య ఉన్నదని, రోడ్లుప్రక్క ఉన్నదని, ఇతర రాష్ట్రాల వారు చూడడానికి అవకాశం ఉన్నదని వగైరా కారణాలను పురస్కరించుకొని బ్లాకులను ఇస్తే ఇతర బ్లాకులకు అన్యాయం జరుగుతుంది. ఎక్కడ ఉత్సాహంగా పనిచేస్తున్నారో వారికే అవకాశం ఇవ్వాలని, అటువంటి బ్లాకులనే మంత్రిగారు ఎక్కువగా ప్రోత్సహించవలెనని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ ఎన్. రాములు (బ్రాహ్మణతర్ల) · అధ్యక్షా, నా మిత్రుడు జిల్లా పరిషత్తు చేర్మెన్ శ్రీ సాగి సూర్యనారాయణ రాజుగారు ఎంతో ఆందోళ నతో ఆవేదనతో దొంగలు ఎవరు అంటే భుజాలు తడుముకున్నట్లు మాట్లా డారు. మిత్రుడు అప్పారావుగారు విశాఖపట్టణం జిల్లాలో fertilisers subsidies విషయంలో కొన్ని ఆరోపణలు చేశారు. ఆరోపణలు బహిరంగంగా చేస్తే విచారణకుకూడా నిలబడతాయి అని సమాధానం చెప్పారు ఆ ఆరోప ణలు నిజం అవునో, కాదో విచారణ జరిపించడానికి బదులు విచిత్రమైన సవాలు చేశారు. తనుమాత్రం రాజీనామా ఇచ్చి ఆ పదవికి ఎవరినైనా నిలబెట్టి గెలి పించగలనని కాదు ఆ సవాలు. మేము అభ్యర్థిని నిలబెట్టి గెలిపించాలట ఓడి పోతే అతడే ఓడిపోతాడు, ఇతని కేమి బాధ! వారికి ధైర్యం ఉంటే 1962 ఎన్నికలు వస్తున్నాయి. కాబట్టి ఎట్లాగూ పోటీ చేయవచ్చును. ఈ మధ్యలో తాము జిల్లా పరిషత్తు చేర్మనుగా ఉన్నారు కాబట్టి ఆ పదవికి రాజీనామా ఇచ్చి మా అభ్యర్థిని పెట్టి గెలిపిస్తాము, సత్తువ చూడాలంటే, అని చెబితే బాగుండేది ఎవరినో నిలబెట్టి నన్ను ఓడించండి అంటే ఆయన ఓడిపోతే నష్టం ఏమీలేదు. యిటువంటి విచిత్రమైన సవాలు కని విని ఎరుగనిది, వారి

నుంచి ఇటువంటి సవాలు నేర్చుకోవలసి ఉంటుంది. ప్రణాళికలకు స్వతంత్ర పార్టీ వ్యతిరేకమని పదేపదే చెబుతూంటారు. ప్రణాళిక దేశాభ్యుదయానికి ఉపయోగపడాలి. ఈ ప్రణాళిక దేశాభ్యుదయానికి ఉపయోగపడుతుందా, లేదా అంటే ఈ విషయమై స్వతంత్రపార్టీకి విభిన్నమైన దృక్పథం ఉంది. మధ్యపాన నిషేధం అమలు జరపడంవల్ల ఎంతో లాభం చేకూరుతుందని అనుకున్నాం. కాని ప్రొహిబిషన్ failure అయిపోయింది. కాబట్టి మంచిదికాదని అంటే స్వతంత్రపార్టీ అభివృద్ధి నిరోధకపార్టీ అని చెబుతారా ? ఈనాడు ప్రభుత్వం అమలుజరిపే ప్రణాళిక—it is not an economic plan, ప్రతి సంవత్సరం బడ్జెటు పాసుచేసుకుంటున్నాము , పంచవర్ష ప్రణాళికలు అంటున్నాము. కాని అభివృద్ధి మాత్రం ఏమీ సాధించలేదని చెప్పాలి. మొదటి రెండు ప్రణాళికలు అయిపోయి, మూడవ ప్రణాళికలో ప్రవేశిస్తున్నాము. రోడ్లు వేశారు; కాదనము. స్కూల్సు పెట్టారు, కాదనము కాని మానవునికి కావలసిన కనీస అవసరాలైన తిండి, గుడ్డ, ఉండడానికి వసతి చేకూర్చారా అంటే అటువంటిదేమీ జరుగలేదని ప్రభుత్వ పక్షము వారే చెబుతున్నారు. రోగాలు వస్తే మందులు యిచ్చే ఆసుపత్రులు, నిరుద్యోగులుగా తయారుచేసే చదువులు ఏర్పాటు చేస్తున్నారు ఒప్పుకోవలసిందే కాంగ్రెసువారి ప్రణాళిక అదే అయితే కాదనడానికి లేదు. కాని ఇటువంటి ప్రణాళికను మాత్రం స్వతంత్ర పార్టీ ఎన్నడూ వాంఛించదు ఇటువంటి ప్రణాళికలను అమలు జరపడం మంచిది కాదనే భావిస్తున్నాము. వికేంద్రీకరణ పద్ధతిని గురించి చెబుతున్నారు. రామరాజ్యం ఏర్పాటు చేయడానికి పంచాయితీ రాజ్యాన్ని ఏర్పాటు చేసామని అన్నారు. పంచాయితీరాజ్యం ఏర్పాటులో వికేంద్రీకరణకు బదులు కేంద్రీకరణ జరిగింది. పరిషత్తు లున్నాయంటే అక్కడ చాలామంది శాసన సభ్యులే ఉన్నారు. రూలింగ్ పార్టీకి మెజార్టీ ఉంది కాబట్టి, ఆ పార్టీకి చెందిన వాడే పరిషత్తు చేర్మెన్‌గా రావాలని ప్రయత్నం జరుగుతుంది పంచాయితీ అధ్యక్షు లందరు పంచాయితీసమితి సభ్యులుగా ఉంటారు. పంచాయితీ అధ్యక్షులలో ఎక్కువమంది రూలింగ్ పార్టీకి చెందినవారు ఉంటేనే పంచాయితీసమితి అధ్యక్షులుగా ఆ పార్టీ వారు రావడానికి అవకాశం ఉంటుంది. వీటి అన్నింటి వల్ల అధికారం కేంద్రీకృతం అవుతున్నదే కాని వికేంద్రీకరణ జరగడంలేదు. వికేంద్రీకరణ ఖచ్చితంగా జరగాలంటే శాసనసభ్యులు పరిషత్తులో సభ్యులుగా ఉండకూడదు. ఇదివరలో జిల్లాబోర్డులు డైరక్టు ఎలక్షన్‌లో వస్తూండేవి. దానిని మార్చి indirect elections లో జిల్లాపరిషత్తులను ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఏమి వచ్చింది ? వికేంద్రీకరణ పద్ధతిలో నిజమైన విశ్వాసం లేదు. ఆ పేరుతో కేంద్రీకరణనే అమలుజరిపి తమ గుప్పిటలోనే అధికారం పెట్టుకో

డానికి ప్రయత్నాలు జరుపుతున్నారు కాని మరేమీ కాదు అనేకంగా స్టాన్డింగ్ కమిటీ లున్నాయి. అందువల్ల పని సక్రమంగా జరిగే అవకాశం లేదు ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్ ద్వారా ఒకే స్టాన్డింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లయితే పని సక్రమంగా జరికే అవకాశం ఉంటుంది. క్లాస్ II పంచాయితీల ఎన్నికల సందర్భంలో నోటిఫై చేసిన తరువాత interfere అయి postpone చేయకూడదని ఉంది. ఎలక్షన్లు జరుగబోయే సమయంలో అక్కడ ఉండే ఉద్యోగులు కాని I G. L. A. కాని ఆపివేయాలని రికమెండు చేయకపోయినా ప్రభుత్వం తనంత తానే కలుగచేసుకుని ఎలక్షన్లు ఆపుతూ stay orders ఇచ్చిన ఉదంతాలు గుంటూరులో ఉన్నాయి డైరక్టు ఎలక్షన్ల ద్వారా సమితులు, పరిషత్తులు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

*శ్రీ కె. జనార్దనరెడ్డి (నాగర్ కర్నూల్-జనరల్) అధ్యక్షా, ప్రణాళికా మంత్రిగారి డిమాండును బలపరుస్తూ కొన్ని విషయాలు మనవిచేస్తున్నాను ఇది ముఖ్యమైన డిమాండు. మన జనాభాలోని 80% కు చెందిన డిమాండు పంచాయితీ రాజ్య మనేది చాలా ముఖ్యమైన విషయం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిజంగా పెద్ద bold step నే తీసుకున్నదని చెప్పవలసివుంది ఈ సందర్భంలో కొందరు జిల్లాపరిషత్తులు, పంచాయితీసమితులపై కొన్ని విమర్శలు చేసి సందేహాలు వెలిబుచ్చారు. నూతనంగా తీసుకువచ్చినందువల్ల కొన్ని పొరపాట్లు జరుగుతుండవచ్చు మొత్తంమీద పంచాయితీరాజ్యం జయప్రదంగానే జరుగుతున్నది. మంత్రిగారి కృషికి నా దన్యవాదాలు, లోపాలు లేవనికాదు, ఉన్నా వాటిని సర్దుకోవచ్చును. ఈ సంవత్సరం అనుభవం దృష్ట్యా వాటిని సరిచేసుకోవచ్చును.

ప్రజాస్వామ్యం నిలబెట్టుకోవాలంటే పంచాయతీరాజ్యం ద్వారానే మనం నిలబెట్టుకోగలం. ప్రజాస్వామ్యపునాదులు గట్టిగా ఉండాలంటే పంచాయతీలు గట్టిగా ఉండాలి. గ్రామగ్రామానికి పంచాయతీరాజ్యం యేర్పడాలి. అరవై సంవత్సరాలు కృషిచేసి తెచ్చుకున్న ప్రజాస్వామ్యాన్ని అప్పుడే నిలబెట్టుకో గలుగుతాం కనుక స్నేహితులు యిది మరువకూడదు. జిల్లాపరిషత్తులు ఏర్పడ్డాయి. అభివృద్ధి కార్యక్రమాలు జిల్లాపరిషత్తులు మరియు సమితుల ద్వారా మనం నడుపుకొంటున్నాము. అవి ఏర్పడిన తరువాత ప్రజలలో ఎంతో ఉత్సాహం వచ్చిందని సొంత అనుభవంతో చెబుతున్నాను. పంచవర్ష ప్రణాళికలు అమలుజరిగిన అన్నిసంవత్సరాలలోను ఈ సంవత్సరం జరిగినంత పని కాలేదు. దీనిని మనం ఏమని అర్థం చేసుకోగలం ? నిజముగా పంచాయతీరాజ్యం మనదేశంలో జయప్రదంగా నడుస్తోంది. ఈ సందర్భంలో మంత్రిగారికి ఒక

సూచనను చేయదలచుకున్నాను. ప్లానులో 805 కోట్ల రూపాయలు మూడవ ప్లానుకు కేటాయించాము. దానిలో 21 కోట్ల రూపాయలు ప్రతిజిల్లాకు ఒక కోటిరూపాయలు చొప్పున పంచాయతీ కమిటీలకు యిచ్చేందుకు కేటాయింపు చేయాలి. ఆ డబ్బు ఎక్కువకాదు. రేషియో ప్రకారం ప్రతి పంచాయతీ కమిటీకి స్వాధీనంచేసి రెండింటిలో ఖర్చుపెట్టాలి. రూరల్ అనెంప్లాయిమెంటుక్రింద గ్రామంలో వ్యవసాయం అభివృద్ధిచేయటానికి ఖర్చుపెట్టాలి ఈ రెండింటికొరకు ప్రతిజిల్లాలో కోటిరూపాయలు కేటాయించి ఖర్చుపెట్టవలసినదిగా సూచించు చున్నాను. ఇక కంట్రిబ్యూషను విషయం, డెవలప్ మెంటు బోర్డులో 50% కంట్రిబ్యూషన్ అంటున్నారు తెలంగాణాప్రాంతంలో డెవలప్ మెంటు బోర్డులు ఉత్సాహకరంగా పనులు జరగడంలేదు. ఎందుకంటే తెలంగాణా ఆర్థికంగా వెనుకబడి ఉంది. కనుక 50% కంట్రిబ్యూషను యిచ్చేపరిస్థితిలో ప్రజలు లేరు, కాబట్టి 50% ను కొంత తగ్గింపుచేయాలి. తెలంగాణాలో చాలా కమిటీ మ్యునిసిపాలిటీలున్నాయి. అక్కడ త్రాగునీటి సౌకర్యం లేదు, రెండు సంవత్సరాల క్రితం ఏ విధంగానైతే ప్రతితాలూకా హెడ్ క్వార్టర్సుకి ఎలక్ట్రిసిటీ రావాలని ప్రభుత్వం ప్రణాళికవేసి పనిచేసినదో ఆ విధముగా ప్రతి మ్యునిసిపాలిటీలోను త్రాగు నీటిసౌకర్యం కలిగించడానికి తప్పనిసరిగా ప్రభుత్వం బాధ్యత వహించాలని మనవిచేస్తున్నాను.

*శ్రీ జి. రామిరెడ్డి : అధ్యక్షా, ప్లానింగు మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ, మీ ద్వారా కొన్ని సూచనలు చేయదలచుకున్నాను వికేంద్రీకరణ ప్రవేశపెట్టినతరువాత ప్రభుత్వ పరిపాలన ప్రజల చేతిలోకి వచ్చింది అంటున్నారు. ప్రతి గ్రామంలోను పంచాయతీ బోర్డు లున్నాయి ఈనాడు పంచాయతీలు అభివృద్ధి కావాలంటే ఆదాయం వచ్చే మార్గాలు చూడాలి. దానికి శాసనం చేసినాము. ఏదో జి.వో ఉందని చెబుతున్నారు. పంచాయతీలకు స్మశానాలు తప్ప ఏ పోరంబోకు భూములూ ఇచ్చినట్లు లేదు. చెరువుగట్టు పోరంబోకు లున్నాయి. ఆయకట్టు బంజర్లున్నాయి. రస్తా పోరంబోకులు ఉన్నాయి. ఏవి కావాలన్నప్పటికీ కూడా పంచాయతీ ద్వారా పంపిస్తే యిది మా పర్మిషన్ లేకుండా చేయకూడదని రెవిన్యూవారు అడ్డంపడతారు. గ్రామాలు అభివృద్ధి కావాలంటే పంచాయతీ ఆదాయం రావాలంటే చెరువు గట్టు, పోరంబోకులు ఆయకట్టు బంజర్లు పంచాయతీలకు యివ్వాలి. మార్కాపురం తాలూకాలో ఎగువ చెర్లపల్లి అనే గ్రామంలో బంజరు భూములలో పెరిగే కరివేపాకు, కుంకుడు చెట్లను ఫారెస్టు డిపార్టుమెంటువారు వేలం వేస్తున్నారు దాదాపు రెండువేల రూపాయలు ప్రతి సంవత్సరం పంచాయతీ సమి

తికి నష్టం వస్తోంది. పంచాయతీసమితి ఆదాయం 500 రూపాయలు. వేలంవల్ల వచ్చే ఆదాయం 2 వేల రూపాయలు. అదేమాదిరిగా సుంకేసల గ్రామం చెరువు గట్టు బంజర్లవల్ల 1800 రూపాయలు రెవిన్యూశాఖకు పోతోంది. గ్రామానికి వచ్చే ఆదాయం రు. 500; వేలంవల్ల వచ్చే ఆదాయం రు. 1800 రూ. లు రెవిన్యూకి పోతోంది. పంచాయతీలకు ట్రాన్స్‌ఫరుచేయాలని అడిగితే జి ఓ. లేదని చెబుతున్నారు. పంచాయతీబోర్డులకు ఆదాయంరావాలి, గ్రామాలు అభివృద్ధి కావాలంటే అన్ని పోరంబోకులు పంచాయతీబోర్డుకి hand over చేసినప్పుడు రెవిన్యూవారి పెత్తనంలేకుండా గ్రామాలు అభివృద్ధిచెందడానికి అవకాశం ఉంది పంచాయతీ బోర్డు ఆదాయం రావడానికి అవకాశముంది. మైనర్ ఇరిగేషన్ 1-4-61 నుండి పంచాయతీ సమితులకు జిల్లా పరిషత్తులకు యిస్తాం అంటున్నారు. రెవిన్యూ డిపార్టుమెంటులో కంట్రిబ్యూషను లేదు రేపు పంచాయతీలకు hand over చేసినట్లయితే కంట్రిబ్యూషను ఉంటుందని వాడుక బయలుదేరినది. కంట్రిబ్యూషను యివ్వడానికి ఎవరూ ముందుకురారు మార్కాపురం చాలా వెనుకబడిన ప్రాంతం. సమితులకు కంట్రిబ్యూషన్ యివ్వడం చాలాకష్టం వెనుకబడినప్రాంతాలలో కంట్రిబ్యూషను తగ్గించాలని మనవి చేస్తున్నాను. పంచాయతీ సమితుల ప్రెసిడెంట్లకు పవర్సు యిచ్చాము అంటున్నారు. ఆఖరుకు టీచర్సు ట్రాన్స్‌ఫరుకావాలంటే ప్రెసిడెంటుకు ఏలాంటిసంబంధంలేదు. అది D.E.O. గారు చేస్తారు. ఈ విషయాన్ని సరియైనపద్ధతిలో పెట్టాలని మనవిచేస్తున్నాను. జిల్లాకేంద్రంనుంచి ప్రెసిడెంటుగ్రామం రెండు లేక నాల్గు మైళ్ళదూరంలో ఉంటుంది. ప్రెసిడెంటు జిల్లా కేంద్రంనుంచి ఆఫీసుపనులు చూసుకొని జీపులు ఇంటికిపోవాలంటే పెట్రోలు ఖరీదు రికవర్ చేయాలని సర్క్యులర్ వచ్చింది. ఇది ఎంత అన్యాయమో ఆలోచించండి. ప్రెసిడెంటుక్రింద ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ B. D. O అంటున్నారు. ఈవాడు B.D.O ఏ విధంగా నైనా తిరుగవచ్చుగాని ప్రెసిడెంటు ఆఫీసునుంచి ఇంటికి జీపులోపోతే పెట్రోలు ఖరీదు T. A. లో రికవర్ చేయాలని సర్క్యులరు వచ్చింది. అది అన్యాయం ఆ విధంగా ఉండకూడదు. మార్పు చేయవలసిందిగా మనవిచేస్తున్నాను. జిల్లా పరిషత్తులలో సెలక్షన్ కమిటీలున్నాయి. మొట్టమొదట సమితి ప్రారంభము చేసినప్పుడు L D.C. పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మీరు టెంపొరెరీగా appoint చేసుకోమన్నారు. ఎఫ్. ఎ లేక బి. ఏ. చదివిన కొంతమందిని ప్రెసిడెంట్లు అప్పాయింట్ చేసినారు. వారు సంవత్సరం నాలుగు మాసాలనుంచి ఉద్యోగాలు చేస్తున్నారు. ఈమధ్య జిల్లా పరిషత్తు కొంతమందిని సెలెక్ట్ చేసినది. మొట్టమొదట జిల్లాపరిషత్తులో మాటలాడినాం. మొట్టమొదటి సంవత్సరం మంచి వారికి సర్వీసు ఉంది, వారికి first preference యివ్వండి అని చెప్పినాం.

వారుకూడా అప్లికేషన్ పెట్టారు ఈనాడు వారందరినీ తీసివేసి కొత్తవారిని వేసినారు. వారు పని నేర్చుకొనేసరికి సంవత్సరమో రెండేళ్లో పడుతుంది ఈ లోపల పనులు యేమి జరుగుతాయి. దీనిలో మార్పు చేయవలసినదని మనవి చేస్తున్నాను. సమితులలో టీచర్సుకి రివైజ్డుస్కేల్సు యివ్వాలంటే అలాట్‌మెంట్ లేదు. విద్యాపద్దుమీద మాటలాడడానికి అవకాశము యిచ్చినప్పుడు చెబుదామనుకున్నాను. ఇంతవరకు రివైజ్డు స్కేలు యివ్వడానికి గ్రాంటు అలాట్‌మెంట్ పంచాయతీ సమితులకు ట్రాన్స్‌ఫర్ చేయలేదు. పంచాయతీ సమితులు వచ్చిన తరువాత సరిగా జీతాలు రావడంలేదనే ఆందోళన ఉంది. అలాట్‌మెంట్‌కు వెంటనే పంచాయతీ సమితులకు ట్రాన్స్‌ఫర్ చేస్తే త్వరలో వారికి రివైజ్డు స్కేల్సు యివ్వడానికి అవకాశము ఉంటుందని మనవిచేస్తూ ముగిస్తున్నాను.

*శ్రీ జె. ఆనందరావు (మెట్‌పల్లి). అధ్యక్షా, వికేంద్రీకరణవల్ల మన దేశములోని అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలనే లక్ష్యముతో ముందుకు పోతున్నాము. మనము అవలంబించిన పద్ధతి చాల ఉత్తమమైన పద్ధతి దానిలో వున్న లోటుపాట్లను సరిదిద్దుకొని సక్రమముగా నడిపించేదానికి ప్రయత్నము చేయవలసివుంటుంది. గ్రామాలలో వున్న పంచాయతీబోర్డు అధ్యక్షులు ప్రజల సహాకారముతో పనిచేయవలసివుంటుంది. బ్లాక్ లెవెల్‌లో కూడ సర్‌పంచ్‌లు ఒకరికొకరు సహాకరించుకొంటూ గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి దీనిలో కొన్ని ఇబ్బందులు వస్తున్నవి. ప్రజలకుచేసే సహాయము ఎరువులు కానివ్వండి, subsidies for wells విషయములో కానివ్వండి, పైర్లకు వచ్చే క్రిమి కీటకాదులను నాశనంచేసే విషయములో కానివ్వండి, ప్రజలందరకు సమానముగా అందుబాటులో వుండే విధముగా చేయాలని మనవిచేస్తున్నాను. ఒక బావి త్రవ్వాలన్నా, ఒక రోడ్డు వేయాలన్నా, ఒక బడి కట్టాలన్నా ప్రజల సహాకారము కావాలి. ప్రజలు contribution ఇవ్వాలని చెబుతున్నాము. ప్రజలలో ఉత్సాహము రావాలంటే అనేక సంస్కరణలు భూసంస్కరణలు కూడా చేయాలి కనీసము బ్లాకునుంచి కలిగే సౌకర్యాలయినా అందరికి అందుబాటులో వుండేటట్లు చూస్తే ప్రజలకు సౌకర్యము కలుగుతుంది. వతన్‌దారులు వంశ పారంపర్యముగా వుంటూవుంటారు. వారు అనేక objections కలుగ చేయడమువల్ల పంచాయితీ సమితి ప్రెసిడెంటు సక్రమముగా పనిచేయాలన్నా చేయలేడు. వారి influence లోకి వచ్చి సతమతమవుతాడు. ఈ పద్ధతిని నిర్మూలించినట్లయితే వికేంద్రీకరణ సరిగా అమలు కాగలదు. ఒక వైపున వతన్ దారుల వత్తిడి, మరొకవైపున భూస్వాముల వత్తిడి. వీరందరి వత్తిడివల్ల

సక్రమముగా న్యాయముగా పని చేయలేదు Block level లో వున్న మురారాజకీయాలకు లోనై ఏ group కు సహాయముచేయాలి. ఏ group తో అనుకూలముగా వుండాలని సతమతమవుతూవుంటాడు సమితి అధ్యక్షులు direct election లో వచ్చినట్లయితే సర్పంచ్‌లకు లొంగివుండవలసిన అవసరము వుండదు. ప్రతి చిన్న విషయానికి ఒక group కు అనుకూలంగా వుండవలసిన అవసరం వుండదు

శ్రీ పి. తమ్మరాజు : అధ్యక్షా, గ్రామాలలోవున్న పరిస్థితులను చర్చించాలంటే చాల టైము పడుతుంది సమితులు రాకముందు గ్రామపంచాయతీలకు ఆ గ్రామములో ఒక పెద్దను ప్రెసిడెంటుగా ఎంచుకొని పరిపాలన కొనసాగించుకొనడం ఆ గ్రామములో కావలసిన పనులు చేయించుకొనడం పరిపాటయిపోయేది పంచాయతీ సమితులు వచ్చిన తరువాత గ్రామాలలో రెండు గ్రూపులు తయారయినవి. ఏ group అయితే పంచాయతీ సమితి ప్రెసిడెంటు గారికి అనుకూలముగా వుంటుందో ఆ group చెప్పిన పనులు చేయడము జరుగుతోంది. ఇలాంటి సమితులకు ప్రభుత్వము తగుసలహాలు ఇస్తుందని భావిస్తున్నాను మా సమితిలో ఎరువుల పంపకంలో జరిగిన అన్యాయముగురించి ఆ సమితిసభ్యులు కొంతమంది నేను కలిసి ఒక మెమోరాండమును సమర్పించుకొనడం జరిగింది. తూర్పుగోదావరి జిల్లాలో సమితి ప్రెసిడెంట్లు అందరుకూడ పంచాయతీ బోర్డు ప్రెసిడెంట్లే ఎరువులు పంపకం చేయమనిఅధికారమిచ్చారు. కాని పిఠాపురం సమితిమాత్రం పంచాయితీ ప్రెసిడెంట్లకు ఈ ఎరువులపంపకం ఇవ్వకుండా ఆ గ్రామాలలోవున్న పెద్దరైతులను ఒక కమిటీగా నిర్ణయించి వారికి అప్పగించినది. ఇది పంచాయితీ రాజ్యమని అనేకసార్లు చెపుతూవుంటారు. పంచాయితీల ప్రెసిడెంట్లు అందరు ప్రజలచేత ఎన్నుకోబడినవారు. వారు ప్రజాప్రతినిధులు. వీరికి ఎరువులు పంచిపెట్టడానికి అధికారము లేకపోయిందే అని ప్లానింగు మినిష్టరుగారికి, జిల్లా పరిషత్తు అధ్యక్షులవారికి కలెక్టరుగారికి తెలియపరిచారు. తెలియపరచినప్పటికి ఇంతవరకు దానిని సవరణచేయలేదు. ఈ సమితికి ప్లానింగు మినిష్టరుగారు instructions ఇచ్చి, ఎరువుల పంపకము పంచాయితీల ప్రెసిడెంట్లకు ఇచ్చే ఏర్పాటు చేయించవలెనని మనవిచేస్తున్నాను.

శ్రీ షేక్ మౌలాసాహెబు (ఉదయగిరి) : అసెంబ్లీ close చేసేటప్పుడు 5 నిమిషాలు మాట్లాడమన్నారు.

టెంపొరరి చైర్మన్ : మీతో పాటు చాలమందికి 5 నిమిషాలే టైము ఇచ్చాను.

శ్రీ షేక్ మౌలా సాహెబు : 5 నిమిషాలలో నేను మాట్లాడే దేమీ వుండదు. ఈ రకముగానే అధికారవికేంద్రీకరణ వుంటుంది. నా పేరులో వున్న లోపమో లేక నా జాతకఫలములో ఏదైన లోపమువుందో కాని ఈ ప్రభుత్వ పద్ధతి ఇలా వ్యక్తమౌతోంది. కాబట్టి నేను విరమించుకొంటున్నాను.

టెంపొరరి చైర్మన్ : స్పీకరుగారు నాకు ఇచ్చిన జాబితాలో మీ పేరు లేదు. చాలమందికి 5 నిమిషాలే ఇచ్చాను. మీరు ఆగ్రహిస్తే ఎట్లా ? సభను సోమవారం ఉదయం 8½ గంటలకు వాయిదా వేస్తున్నాను.

(The House then adjourned till Half Past Eight of the Clock on Monday, the 13th March, 1961.)

★